
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:236 హైదరాబాద్, శనివారం, 19 ఏప్రిల్ 2025 పేజీలు: 12 వెల: 1.00



## హైదరాబాద్ అభివృద్ధికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా: సీఎం రేవంత్‌రెడ్డి

టోక్యో: జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టోక్యోలో నిర్వహించిన ఇండియా-జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో పాల్గొన్నారు. జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో రాష్ట్ర బృందం సమావేశమైంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈవీ, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం ప్రచార వీడియోలను రేవంత్ బృందం ప్రదర్శించింది. హైదరాబాద్ అభివృద్ధికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నానని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. భారత్, జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్ నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లో భారీ స్థాయిలో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం

జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ. 562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు.

"రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టుబడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటీ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## హైదరాబాద్ అతలాకుతలం.. అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం సూచన



హైదరాబాద్: అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరం అతలాకుతలమైంది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. వివిధ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సహాయకచర్యల్లో తీవ్ర జాప్యం నెలకొనడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సహాయక చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. కూలిన చెట్లను వెంటనే తొలగించాలని డీఆర్‌ఎఫ్ సిబ్బందిని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి భారీ వర్షం పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రోడ్లపై నీరు నిలిస్తే వెంటనే తొలగించాలని పొన్నం సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు. బండ్లగూడలో 8 సెం.మీ వర్షపాతం నమోదైంది. బహదూర్‌పురలో 7.8 సెం.మీ , చార్మినార్‌లో 7.6 సెం.మీ, నాంపల్లిలో 6.9 సెం.మీ, అంబర్‌పేటలో 5 సెం.మీ, ఖైరతాబాద్‌లో 4.4 సెం.మీ, కుత్బుల్లాపూర్‌లో 4.3 సెం.మీ ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## రజాకార్ల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడతారు?: మహేశ్‌కుమార్ గౌడ్



%హైదరాబాద్: భాజపా నేతలు ఇంకెన్నాళ్లు రజాకార్ల గురించి మాట్లాడతారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ( మండిపడ్డారు. వాళ్లు మతం గురించి తప్ప.. అభివృద్ధి గురించి ఎప్పుడైనా మాట్లాడారా? అని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ భాజపా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

"భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఇస్తున్నారా? కులం, మతం పేరుతో రాజకీయాలు తప్ప.. భాజపాకి అభివృద్ధి పట్టదు. మతం పేరుతో చేసే రాజకీయాలకు కాలం చెల్లింది. మూసీ పునరుజ్జీవం విషయంలో భాజపాకి స్పష్టత లేదు. భాజపా నేతలకు రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలనే సోయి లేదు. మెట్రో విస్తీర్ణంలో హైదరాబాద్ రెండో స్థానం నుంచి తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రో రెండో దశకు కేంద్రం అనుమతి, నిధులు తీసుకురావాలనే ఆలోచన లేదు"అని మహేశ్‌గౌడ్ విమర్శించారు.

## కర్ణాటకలో రోహిత్ వేముల చట్టం చేయాలి: రాహుల్ గాంధీ



దిల్లీ: విద్యావ్యవస్థలో నేటికీ బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ (అన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని (రూపొందించి.. అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు (లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటని రాహుల్ పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేడ్కర్ (జీవితంలో ఎదుర్కొన్న కుల వివక్ష గురించి ఈ లేఖలో రాసుకొచ్చారు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేడ్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వీ, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు. 2016 జనవరి 17న హెచ్‌సీయూ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడు. యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాల వేధింపుల కారణంగానే రోహిత్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని దళిత సంఘాలు దేశవ్యాప్తంగా ఉద్యమించాయి. విద్యాసంస్థల్లో దళిత విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం రోహిత్ చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు.

## భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు

దిల్లీ: భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. భగవద్గీత భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో (మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన విషయమని అన్నారు."భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించుకున్నాయి" అని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు.దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. "ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి" అని మోదీ సంతోషం వ్యక్తం చేశారు.యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే తెన్నూ రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు.



## ఎలాన్ మస్క్‌తో ప్రధాని మోదీ ఫోన్ కాల్

దిల్లీ: టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని డోజ్ విభాగ అధిపతి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ )తో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో చర్చలు జరిపారు. ఈ విషయాన్ని మోదీ ( 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

"టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడా. ఈ ఏడాది ఆరంభంలో వాషింగ్టన్‌లో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలనూ మేం ప్రస్తావించాం. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించాం. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉంది" అని మోదీ రాసుకొచ్చారు.ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్‌లింక్ ఇంటర్నెట్ సంస్థలు భారత మార్కెట్లోకి అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపుతున్న వేళ వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధానితో మస్క్ భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ వంటి రంగాలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఈ భేటీ జరిగిన కొన్ని రోజులకే.. భారత్‌లో టెస్లా నియామక ప్రక్రియ ప్రారంభించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇక, షోరూం ఏర్పాటు కోసం స్థలం ఎంపికపైనా మస్క్ సంస్థ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# ఒక్కక్కరుగా భారత్ కు బడా చీటర్స్

బ్యాంకులను మోసం చేసి దేశం నుంచి పరారైన కేసులో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ బెల్జియంలో అరెస్టయ్యారు. సీబీఐ వినతి మేరకు అతడిని అరెస్ట్ చేశారు బెల్జియం పోలీసులు. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను ముంచిన స్కామ్ 2018లో వెలుగులోకి రాగానే.. మెహుల్ చోక్సీ, నీరవ్‌మోదీలు దేశం విడిచి పారిపోయారు. ఆంటిగ్వా–బార్బుడాకు చోక్సీ పారిపోగా.. నీరవ్ మోదీ బ్రిటన్ జైలులో ఉన్నాడు.కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విజ్ఞప్తి మేరకు వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని బెల్జియంలో అరెస్టు చేశారు. ఆలిండియా రేడియో ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసింది.వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ, ఆయన బంధువు నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకుని ఎగ్గొట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.ఈ జాబితాలో మరికొందరు వ్యాపారవేత్తల పేర్లు కూడా ఉన్నాయి. వారు వివిధ కేసుల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారిని తిరిగి భారత్ రప్పించడం కోసం దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి..2018 ప్రారంభంలో, పంజాబ్ నేషనల్ బ్యాంకులో వేల కోట్ల రూపాయల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత మెహుల్ చోక్సీ, నీరవ్ మోదీ సహా అనేక మందిపై బ్యాంకు ఫిర్యాదు చేసింది. నిందితుల బ్యాంకు అధికారులతో కుమ్మక్కై, కుట్రపన్ని బ్యాంకుకు నష్టం కలిగించారని బ్యాంకు ఆరోపించింది.బ్యాంకు అంతర్గత విచారణ పూర్తయిన తర్వాత, 2018 ఫిబ్రవరిలో ఈ మోసం గురించి పంజాబ్ నేషనల్ బ్యాంక్ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమాచారం అందించింది.మెహుల్ చోక్సీ ఒకప్పుడు భారత వజ్రాల వ్యాపారానికి పోస్టర్ బాయ్.పంజాబ్ నేషనల్ బ్యాంకులో జరిగిన వేల కోట్ల రూపాయల స్కామ్‌లో నీరవ్ మోదీ కూడా నిందితుడిగా ఉన్నారు. 2018 జనవరిలో నీరవ్ భారత్ నుంచి పరారయ్యారు.లండన్‌లోని హోబర్న్‌లో ఉన్న మెట్రో బ్యాంక్ బ్రాంచ్‌లో అకౌంట్ ఓపెన్ చేసేందుకు వెళ్లినప్పుడు, 2019 మార్చి 19న నీరవ్ మోదీ అరెస్టయ్యారు. నీరవ్ మోదీ అప్పగింత కేసు లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్ కోర్టులో 2020 మే నుంచి నడుస్తోంది.నీరవ్ మోదీ కుటుంబం తరాలుగా వజ్రాల వ్యాపారంలో ఉంది. భారత్‌లో రిటైల్ జ్యువెల్లరీ కంపెనీ అయిన గీతాంజలి గ్రూప్ అధిపతి మెహుల్ చోక్సీతో నీరవ్ మోదీ దాదాపు 10 ఏళ్లు కలిసి పనిచేశారు.ఆ తర్వాత, భారత్‌లో ఫైర్‌స్టార్ డైమండ్ అనే కంపెనీని స్థాపించారు.కింగ్‌ఫిషర్ కంపెనీ యజమాని విజయ్ మాల్యా భారతీయ బ్యాంకులకు 9 వేల కోట్ల రూపాయలకు పైగా అప్పు ఉన్నట్లు భారత ప్రభుత్వం చెబుతోంది.కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కంపెనీ కోసం బ్యాంకుల నుంచి వేల కోట్ల రూపాయలు రుణాలుగా తీసుకుని, వాటిని తిరిగి చెల్లించకుండా విదేశాలకు వెళ్లిపోయినట్లు మాల్యాపై ఆరోపణలు ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూతపడింది.విజయ్ మాల్యా 2016 మార్చిలో బ్రిటన్‌కు వెళ్లారు. అప్పటి నుంచి ఆయన లండన్‌లోనే నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు తిరిగి తీసుకొచ్చేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు బ్రిటన్ కోర్టులో న్యాయపోరాటం చేస్తున్నాయి.నిజానికి, భారత్ – బ్రిటన్ 1992లో అప్పగింత ఒప్పందంపై సంతకాలు చేశాయి. కానీ, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరిని మాత్రమే అలా రప్పించారు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మాజీ చీఫ్ లలిత్ మోదీ 2010 నుంచి బ్రిటన్‌లో నివాసముంటున్నారు.ఐపీఎల్ చీఫ్‌గా ఉన్న సమయంలో, ఐపీఎల్ వేలంలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని లలిత్ మోదీపై ఆరోపణలు ఉన్నాయి.అయితే, ఈ ఆరోపణలను ఆయన ఖండిస్తూ వస్తున్నారు. మరోవైపు, ఆయన్ను తిరిగి రప్పించడానికి భారత్ ఎన్నో విఫల యత్నాలు చేసింది. 2008లో, ఐపీఎల్ ఏర్పాటులో లలిత్ మోదీ కీలకపాత్ర పోషించారు. అది ఇప్పుడు వేల కోట్ల రూపాయల ఇండస్ట్రీగా మారింది. 2010లో, రెండు జట్ల ఫ్రాంచైజీల వేలంలో అవకతవకలకు పాల్పడ్డారనేది లలిత్ మోదీపై ఉన్న ప్రధాన ఆరోపణ. అనుమతులు లేకుండా ప్రసార, ఇంటర్నెట్ హక్కులను విక్రయించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.లలిత్ మోదీ క్రికెట్ వ్యవహారాల్లో పాల్గొనకుండా 2013లో, భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) శాశ్వత నిషేధం విధించింది.బ్యాంకులను రూ. 5,700 కోట్లకు మోసం చేయడం, మనీలాండరింగ్ వంటి కేసుల్లో ప్రధాని నిందితుడిగా ఉన్నారు గుజరాత్‌కు చెందిన బడా వ్యాపారవేత్త నితిన్ సందేసరా. స్టెర్లింగ్ బయోటెక్ కంపెనీ యజమాని అయిన నితిన్ జె.సందేసరాను పరారీలో ఉన్న ఆర్థిక నేరస్తుడిగా ప్రకటించారు. ఈయనతో పాటు హితేశ్ నరేంద్రభాయ్ పటేల్, దీప్తి సందేసరా, చేతన్ సందేసరా కూడా ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. 2017లో, కేంద్ర దర్యాప్తు సంస్థలు దర్యాప్తు ప్రారంభించడానికి కొద్దిరోజుల ముందు ఈ కుటుంబం భారత్ నుంచి పారిపోయింది. దుబయ్ మీదుగా నైజీరియాకు వెళ్లిపోయింది. సందేసరా కుటుంబం నైజీరియా, అల్బేనియా దేశాల పౌరసత్వం పొందింది.

# లిక్కర్ స్కామ్... అందరూ డూమ్మాలే

విజయవాడ, ఏప్రిల్ 18, (

ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కాం నిందితులు సిఐడీని అసుల లెక్క చేయడం లేదు. స్కాంలో కీలక నిందితులుగా చెబుతున్న ఒక్కరంటే ఒక్కరు కూడా ఇప్పటి వరకూ పోలీసుల ఎదుట విచారణకు హాజరు కాలేదు. చాలా మమందిని విచారణకు పిలుస్తూ నోటీసులు జారీ చేస్తున్నారు. కానీ పోలీసుల నోటీసుల్ని అందుకని వాటిని గౌరవించిన వారు ఒక్కరూ లేరు. తమకు ముందుగా నిర్ణయించిన పనులు ఉన్నాయని తాము .. మీరు చెప్పిన తేదీల్లో రాలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. విజయసాయిరెడ్డికి సీఐడీ సాక్షిగా నోటీసులు జారీ చేసింది. ఆయన పద్దెనిమిదో తేదీన హాజరు కావాల్సి ఉంది. అయితే తాను పదిహేడునే వస్తానని సీఐడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. హఠాత్తుగా గురువారం ఉదయం అనివార్య కారణాలతో తాను రావడం లేదని సమాచారం ఇచ్చారు. సీఐడీ అధికారులు ఈ సమాచారాన్ని సీరియస్ గా తీసుకుంటారో లేదో కానీ.. ఆయన కోసం శుక్రవారం ఎదురు చూసే అవకాశాలు ఉన్నాయి.లిక్కర్ స్కాంలో మరో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డికి కూడా సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శనివారం విచారణకు రావాలని మిథున్ రెడ్డికి సీఐడీ సిట్ నోటీసులు పంపింది. ఆయనకు రిలీఫ్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరిస్తే సుప్రీంకోర్టుకెళ్లారు. అక్కడ ముందస్తు బెయిల్ లభించింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ మిథున్ రెడ్డి మాత్రం శనివారం తనకు చాలా పనులు ఉన్నాయని.. ఆ పనుల్లో సీఐడీ విచారణ లేదని అంంటున్నారు. రాజ్ కసిరెడ్డి కోసం సీఐడీ సిట్ అధికారులు హైదరాబాద్‌లో వెదుకుతు న్నారు. ఆయన ఇళ్లు, కార్యాలయాలతో సహా బంధువుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. అయితే ఆయన దొరకలేదు. ఆయనకు నాలుగోసారి నోటీసులు జారీచేశారు. హైకోర్టులో అరెస్టు నుంచి రక్షణ లభించనప్పటి నుండి రాజ్ కసిరెడ్డి పరారీలో ఉన్నారు. రాజ్ కసిరెడ్డికి ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం దాటిపోయే అవకాశాలు దాదాపుగా ఉండవు. అంతకు ముందే ఆయన విదేశాలకు వెళ్తే ఏమీ చేయలేరు..కానీ ఆయన ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు.లిక్కర్ స్కాం చాలా సీరియస్ ఇష్యూ అని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దర్యాప్తు సంస్థల్లో మాత్రం అంత దూకుడు కనిపించడం లేదు. నోటీసులు జారీ చేస్తున్నారు కానీ.. ఒక్కరంటే ఒక్కరూ హాజరు కాకపోవడం.. దర్యాప్తు సంస్థలు కూడా అతం సీరియస్ గా తీసుకోకపోవడం చర్చనీయాంశమవుతోంది.

సీబీఐకి కేసు

ఆంధ్రప్రదేశ్‌లో మద్యం విధానం పేరుతో జరిగింది ఘోరమైన దోపిడీ అని టీడీపీ మొదటి నుంచి ఆరోపిస్తోంది. మద్యం విధానం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని చీప్ లిక్కర్ ను అత్యంత ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల్ని నిలువు దోపిడీ చేశారని అనేక సార్లు మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ఒక్క పాత బ్రాండ్ అమ్మకానికి లేదు. అన్నీ వైసీపీ నేతల డిస్టిలరీల్లో తయారయ్యే ఊరూపేరూ లేని మద్యాన్ని అమ్మారు. టార్గెట్లు పెట్టి మరీ అమ్మించారు. వాటిలో విష రసాయనాలు ఉన్నాయని నివేదికలు వచ్చినా పట్టించుకోలేదు. నగదు లావాదేవీలు మాత్రమే జరిపారు. మద్యం దుకాణాల్లో వైసీపీ నేతలు మాత్రమే ఉన్నారు. మద్యం తయారీ , రవాణా, అమ్మకాలు మొత్తం వైసీపీ గుప్పిట్లో ఉన్నాయి. మద్యం ఎవరు తయారు చేశారు..ఎవరి గుప్పిట్లో తయారీ ఉంది.. వంటి వివరాలన్నీ బయటకు వచ్చాయి. స్వయంగా ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా గతంలో బయట పెట్టారు. ఇప్పటికే కేంద్రానికి లెక్క లేనన్ని ఫిర్యాదులు అందాయి. ఆధారాలతో సహా టీడీపీ ఫిర్యాదు చేసింది. రఘురామ స్వయంగా ల్యాబుల్లో మద్యాన్ని టెస్టులు చేయించి రిపోర్టులు కేంద్రానికి సమర్పించారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రముఖ మద్యం కంపెనీలు కూడా .. కేంద్రానికి ఫిర్యాదు చేశాయి. గడిచిన ఐదేళ్లలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు. దీంతోపాటు విద్యుత్ సెక్టార్‌లో స్మార్ట్ మీటర్లు, ఖనిజంల్లో భారీ కుంభకోణాలు జరిగినట్లు బీజేపీ నేతలు చంద్రబాబుకు సూచించినట్లు చెప్పారు. సాంఘీక సంక్షేమ శాఖలోనూ అవినీతి జరిగిందని, వైసీపీ అవినీతిపై సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ నేతలు వెల్లడించారు. లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆమె లేఖ రాశారు. ఈ మేరకు.. లిక్కర్ పేరుతో వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని, ఏపీలో నాణ్యమైన లిక్కర్ అందించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. పురందేశ్వరి ప్రధానంగా లిక్కర్ కేసుపైనే దృష్టి పెట్టారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోగానే బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న వాసుదేవరెడ్డి పారిపోయే ప్రయత్నం చేశారు. తనతో పాటు చాలా రికార్డుల్ని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆయన దొరికిపోయారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ కేసు నమోదయింది. రైల్వే సర్వీస్‌కు చెందిన ఆయనను వైసీపీ నేతలు ఏపీకి పిలిపించి.. ఆయన కేంద్రంగానే మద్యం దందా చేశారు. వేల కోట్ల ఈ మద్యం స్కాంలో మొత్తం వాసుదేవరెడ్డినే ప్రధాన పాత్రధారి అనే అనుమానాలు . అయితే ఆయన కేవలం సంతకాలకే పరిమితమని.. కొంత కమిషన్ ఇచ్చి మిగతా అంతా నాటి ప్రభుత్వ పెద్దలే తీసుకునేవారని ఆయన సీఐడీ అధికారులకు వాంగ్మూలం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. తన జీవితం కూడా పూర్తిగా జైలుకు పరిమితమవుతుందన్న అంచనాతో ఆయన మొత్తం వివరాలు బయట పెట్టేందుకు సిద్ధమయ్యారని అయన అప్రూవర్ గా మారుతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఐదేళ్ల పాటు సాగిన దోపిడీ వ్యవహారం అంతా పూసగుచ్చినట్లుగా వివరించి... అసలు నిందితుల్ని జైలుకు పంపి.. తాను బయటపడేందుకు ఏపీబీసీఎల్ మాజీ ఎడీ వాసుదేవరెడ్డి సిద్ధమయ్యారని అంటున్నారు. ఏపీలో దర్యాప్తు సంస్థలు లిక్కర్ కేసుపై దర్యాప్తు చేస్తే.. అది కక్షసాధింపుగా ప్రచారం చేస్తారు. కానీ సీఐడీ విచారణలో వాసుదేవరెడ్డి వద్ద దొరికిన సాక్ష్యాలకు.. తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో సీబీఐ విచారణచేయిస్తే.. అసలు కింగ్ పిన్ దొరికిపోతారని టీడీపీ నేతలు భావిస్తున్నారు. తాము కక్షసాధింపులకు పాల్పడ్డారనే అపవాదు రాకుండానేరుగా సీబీఐ విచారణకు సిఫారసు చేసే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ నేతలు కూడా ఇదే స్కాంలో విచారణ కోసం పట్టుబడుతూండటంతో.. చంద్రబాబు కూడా సీబీఐకి అప్పగిస్తేనే మంచిదన్న ఆలోచనకు వచ్చినట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ తోసంబంధం ఉన్న అరబిందో శరత్ చంద్రారెడ్డి కంపెనీ కూడా ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించినట్లుగా ఇప్పటికే పత్రాలు బయటకు వచ్చాయి. అనుకున్నట్లుగా జరిగితే జగన్మోహన్ రెడ్డి పై సీబీఐ ఫ్రెష్ కేసులు రెడీ చేయడం ఖాయమేనని అనుకోవచ్చు.

# టెట్‌తో కలిసి డీఎస్సీ

విజయవాడ, ఏప్రిల్ 18,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈసారి డీఎస్సీని పక్కా ప్రణాళికతో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అందుకు తగ్గట్టుగానే ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి దరఖాస్తులను రెండు విభాగాలుగా స్వీకరించబోతున్నారని తెలుస్తోంది. డీఎస్సీకి అప్లై చేయాలనుకునే వాళ్లు కచ్చితంగా కొన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలి. లేకుంటే తప్పులో కాలు వేస్తారు. అంతే కాకుండా అన్ని సర్టిఫికెట్లు కూడా స్కాన్ చేసి పెట్టుకోవాలి. దరఖాస్తు టైంలోనే వాటిని అప్‌లోడ్ చేయాలి. సాధారణంగా డీఎస్సీలో విజయం సాధించిన తర్వాత పోస్టింగ్ తీసుకునే టైంలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్, పాఠశాల ఎంపికను పూర్తి చేస్తారు. కానీ ఈసారి ముందుగానే పాఠశాల ఎంపికను ఇస్తున్నారు. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే టైంలోనే మీరు ప్రభుత్వం, పురపాలక, పంచాయతీరాజ్, ఆదర్శపాఠశాలలు, ఏపీఆర్జేసీ, సంక్షేమ శాఖ నిర్వహించే పాఠశాల్లో దేనిలో ఆసక్తి చూపిస్తారో చెప్పాల్సి ఉంటుంది. దీనికి ప్రయార్టీ ఇస్తారు. దీని ఆధారంగా మీరు డీఎస్సీలో ఎంపికైన తర్వాత పోస్టింగ్ ఇస్తారు. తర్వాత మార్చుకోవడానికి వీలు ఉండదు. దీన్ని డీఎస్సీ అప్లికేషన్ పార్ట్ ఏలో పెడుతున్నారు. ఇక పార్ట్ బీలో మీ వివరాలు నమోదు చేసి సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఏడో తరగతి నుంచి బీఈడీ వరకు అన్ని సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలి. దీంతోపాటు కుల, పీహెచ్, ధ్రువీకరించే సర్టిఫికెట్లను కూడా సిద్ధం చేసుకోవాలి. అందుకే ముందుగానే వీటిని సిద్ధం చేసుకోవడం ఉత్తమం అని అధికారులు చెబుతున్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత రెవెన్యూ ఆఫీసులు కిక్కిరిసిపోతాయని అంటున్నారు. ముందుగానే అప్లై చేసుకొని సద్ధంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. మొదటి నుంచి చెబుతున్నట్టుగానే 16,347 ఉద్యోగాలతో నార్మల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఈ మధ్య ప్రకటించిన 2,260 ప్రత్యేక విద్య టీచర్ పోస్టులను తర్వాత భర్తీ చేస్తారు. ఈ రెండింటిని కలపడం లేదని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ప్రిపేర్ అయ్యేందుకు స్పెషల్ బీఈడీ విద్యార్థులకు సమయం ఇచ్చేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వారం రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్న ప్రభుత్వం 45 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయనుంది. టెట్ పెట్టి చాలా కాలం అవుతున్నందున రెండూ కలిపి నిర్వహించాలని డిమాండ్ అభ్యర్థుల నుంచి వస్తోంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం డీఎస్సీ మాత్రమే నిర్వహించాలని చూస్తోంది. ఇప్పటికే ఆలస్యమైనందున రెండింటినీ కలిపే ఆలోచన లేనట్టుగానే చెబుతోంది.

# మరో వివాదంలో దువ్వాడ

శ్రీకాకుళం, ఏప్రిల్ 18,

సిక్కోలు రాజకీయాల్లో దువ్వాడ శ్రీనివాస్ రూటే సెపరేటు. వైసీపీ నేతగా ఉన్న ఆయన రోజుకో వివాదంలో చిక్కుకుంటూ పాలిటిక్స్ లో హాట్ టాపిగ్గా మారుతున్నారు. ఇప్పటికే కుటుంబ వివాదంలో చిక్కుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారమే రేపారు. అది కాస్త సర్దుమనిగిందకునేలోపే?తాజాగా ఆయన తీసుకున్న డాక్టరేట్ పెద్ద దుమారమే రేపింది.ఊరు పేరు లేని యూనివర్శిటి, యుజీసీ అనుమతి లేని యూనివర్శిటి నుండి డాక్టరేట్ తీసుకున్నారంటూ ఆయన ప్రత్యర్థులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ చేశారట. ఆ వివాదం ముగిసేలోపే ఆయన ఇంటికి పవర్ కట్ మరో వివాదంగా మారింది. దువ్వాడ శ్రీనివాస్ ఇంటి కరెంట్ బిల్లులు కట్టలేదని పవర్ కట్ చేశారట విద్యుత్ శాఖ అధికారులు. దీంతో ఆ అధికారికి ఫోన్ చేసిన దువ్వాడ..నోటికి ఎంత వస్తే అంతలా మాట్లాడారంటా. దళిత అధికారిపై ఇలా దుర్భాషలేంటంటూ లీకైన ఆడియో ఇప్పుడు వైరల్ గా మారింది.ఇలా దువ్వాడ ఏం చేసినా అది వివాదాలకు, కాంట్రవర్సీలకు దారి తీస్తుండటం ఇటు వైసిపి అధిష్టానానికే కాదు అటు ఆయన అనుచరులకు సైతం మింగుడు పడటంలేదట. దువ్వాడను నిత్యం వివాదాలు వెంటాడుతుండడంతో పార్టీ అధిష్టానం కూడా ఆయనపై చర్యలకు దిగుతోంది.కుటుంబ వివాదంతో పార్టీకి భారీగా డ్యామేజి అవుతుందని భావించిన వైసిపి ఆయన్ని టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించింది. ఆ బాధ్యతలను?ఇటీవల ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన పేరాడ తిలక్ కి అప్పగించారు. దీంతో అప్పటి నుండి దువ్వాడ శ్రీనివాస్ పార్టీకి అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారట. పార్టీ కార్యక్రమాలకు పిలుపునిచ్చినా కూడా వాటికి దూరంగా ఉంటూ సొంత వ్యవహారాలనే చక్కబెట్టుకుంటున్నారంట.అంతేకాదు దువ్వాడ భార్య వాణి సైతం దువ్వాడకు చెక్ పెట్టేందుకు టెక్కలి వైసీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ తో కలిసి పనిచేస్తున్నారంట. ఓ వైపు కుటుంబ వివాదాలు..మరో వైపు వరుసగా చుట్టుముడుతున్న కాంట్రవర్శిలు..ఇలా దువ్వాడకు ముందు నుయ్యి..వెనక గొయ్యిలా మారిందంటున్నారు ఆయన కేడర్. వరుస వివాదాలు వెంటాడుతున్న దువ్వాడ ప్రస్తుతం తన సహచరి దివ్వల మాదురితో కలిసి వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించారంట. అక్కడ బిజిగా ఉంటూనే కాంట్రవర్శిలకు మాత్రం కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తూనే ఉన్నారు దువ్వాడ శ్రీనివాస్.

# గోశాలలో ఏం జరుగుతోంది...

తిరుమల, ఏప్రిల్ 18,

తిరుమల గోశాలలో భారీ సంఖ్యలో ఆవులు చనిపోయాయని వైసీపీ ఆరోపణలు చేస్తుంటే అలాంటివి జరగలేదని టీటీడీతోపాటు , కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. తిరుమలలో ఉన్న శ్రీవెంకటేశ్వర గోసంరక్షణ శాలను 1956లో ఏర్పాటు చేశారు. గోవులను రక్షించేందుకు, తిరుమలలో వినియోగించే పాలు ఇతర ఉత్పత్తుల కోసం ఇక్కడ ఈ గోశాలను ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ కోసం 2004లో శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టును ఏర్పాటు చేశారు. దీన్ని మొదట డైరీ ఫామ్‌గా స్టార్ట్ చేశారు. తిరుపతికి సమీపంలో 400 ఎకరాల్లో ఉందీ గోశాల. ఈ గోవులకు సంబంధించిన పూర్తి బాధ్యతలు టీటీడీ చూసుకుంటుంది. ఇప్పుడు 200లకుపైగా ఆవులు ఉన్నాయనే మరో మూడు వందలు రాబోతున్నట్టు టీటీడీ అధికారులు చెబుతున్నారు. వాటి సంరక్షణకు మాత్రం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు టీటీడీ చెబుతోంది. ఇక్కడి ఆవుల పరిరక్షణకు ప్రత్యేకంగా లేటెస్ట్ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బందిని నియమించారు. ఈ గోశాలలో రోజుకు నాలుగు వేల లీటర్ల వరకు పాలు ఉత్పత్తి అవుతున్నట్టు తెలుస్తోంది. టీటీడీకి చాలా మంది భక్తులు భారీగా విరాళాలు ఇస్తుంటారు. కొందరు నగదు రూపంలో మరికొందరు ఆభరణాల రూపంలో ఇంకొందరు భూముల రూపంలో విరాళాలు ఇస్తుంటారు. మరికొందరు భక్తులు గోవులను కూడా స్వామికి సమర్పిస్తుంటారు. టీటీడీకి ఆవులను దానం చేయడానికి ఓ ప్రక్రియ ఉంటుంది. హుండీలో డబ్బులు వేసినంత ఈజీగా ఇది ఉండదు. మీరు అవును దానం చేయాలంటే ముందుగా టీటీడీ కాల్ సెంటర్ 0877-22777777 నెంబర్‌కు ఫోన్ చేయాల్సి ఉంటుంది. వారికి పూర్తి వివరాలు చెప్పి అపాయింట్మెంట్ తీసుకోవాలి. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ లేదా టీటీడీ అధికారులను సంప్రదించవచ్చు. లేకుంటే శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్ట్ ను కూడా సంప్రదించి ఆవులు దానం చేయవచ్చు. టీటీడీ తీసుకొచ్చిన గోవింద తిరుపతి తిరుమల యాప్ ద్వారా కూడా వివరాలు పొందుపరిచి గోవులను దానం చేయవచ్చు. ఇలా అపాయింట్మెంట్ తీసుకున్న తర్వాత మీరు దానం చేయాలనుకునే ఆవును గోశాలకు తరలించాలి. ఇలా తరలించిన ఆవులకు అక్కడి అధికారులు రకరకాల పరీక్షలు చేస్తారు. బ్రూసెల్లోసిస్ పరీక్షల్లో నెగటివ్ వచ్చే ఆవు ఆరోగ్యంగా ఉంటేనే స్వీకరిస్తారు. అందులోనీ దేశీయ జాతి అవులను మాత్రమే దానంగా స్వీకరిస్తారు. గోవులతోపాటు నగదు విరాళం ఇచ్చే వాళ్లకు గోకులాష్టమిరోజున గోపూజలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ప్రత్యేక దర్శనం కూడా ఉంటుంది. తిరుమల స్వామి వారికి రెగ్యులర్‌గా జరిగే పూజల్లో ఈ గోశాల నుంచి ఉత్పత్తి అయ్యే పదార్థాలనే ఎక్కువగా వాడుతుంటారు. తిరుమల గోశాల నుంచి వచ్చే పంచగవ్య ఉత్పత్తులను నమామి గోవింద పేరుతో విక్రయిస్తున్నారు.

# భర్త లేని నిరుపేద మహిళ బాత్రూం నిర్మాణనికి సహృదయ ఫౌండేషన్ యూ స్ ఏ., నీడ చేయుత.

రామగుండం

స్థానిక విటల్ నగర్ కి చెందిన బ.రమా భర్త 6 సంవత్సరాల క్రితం చనిపోయారు. ఇద్దరు పిల్లలతో ఒక రూమ్ లో నివసిస్తుంది.పాత గోడలు కావడంతో ఇంటి ముందరి గోడ, బాత్రూం కూడా కూలిపోయినది. దీంతో ఆర్థిక పరిస్థితి బాగలేని వీరు నిర్మాణం చేపట్టలేని పరిస్థితిలో ఉన్నారు. వీరి పరిస్థితి కీ తెలిసినవాళ్లు ఇటుకలు అందించిన సిమెంటు బస్తాలకీ, లేబర్ చార్జీలకు డబ్బులు లేవు. విషయం తెలుసుకున్న నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, సహృదయ ఫౌండేషన్ అమెరికాకు చెందిన ఫౌండర్ బిందు తడివాక గారికి తెలపగా. ఒంటరి మహిళలు పడుతున్న బాధ తనకు తెలుసునని ఇలాంటి వారికి తప్పక సాయం చేస్తానని వారి బాత్రూం నిర్మాణానికి అవసరమైన సిమెంటు, పైపులు, లేబర్ చార్జీలు ఇస్తానని తెలిపారు.

దీంతో ఈరోజు విటల్ నగర్ లోని రమ ఇంటికి వెళ్లి నీడ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ సహకారం తో సిమెంటు బస్తాలు, లేబర్ లకు చార్జీలు అందించడం జరిగింది.. తొందరలో బాత్రూం నిర్మాణం, ఇంటి ముందర గోడ పూర్తి చేయాలని మేస్త్రీలను కోరడం జరిగింది. ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎక్కడో ఉండి కూడా నిరుపేదలకు సాయం చేయడం అనేది బిందు తాడివాక గారికి చెల్లినదని ఇలాంటి మంచి మనసుకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సూర్యదేవర జ్యోతి, నసీమా భరోసా, తదితరులు పాల్గొన్నారు.

భారత శక్తి

శనివారం, 19 ఏప్రిల్ 2025

# భారతదేశ తొలి అంతరిక్ష ఉపగ్రహం ఆర్యభట్ట -సోవియట్ భూభాగం నుంచి ప్రయోగించింది ఈరోజే

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఆర్యభట్ట భారతదేశం తయారుచేసిన మొట్టమొదటి కృత్రిమ ఉపగ్రహం. ప్రాచీన భారత ఖగోళశాస్త్రవేత్త, గణితశాస్త్రజ్ఞుడు, జ్యోతిష్కుడూ అయిన ఆర్యభట్ట జ్ఞాపకార్థం ఈ ఉపగ్రహానికి ఆర్యభట్ట అని నామకరణం చేసారు.

1975 సంవత్సరం నాటికి భారతదేశానికి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే సాంకేతిక విజ్ఞానం అందుబాటులో లేదు. అందువలన అప్పటికి భారతదేశానికి మిత్రదేశమైన సోవియట్ యూనియన్ సహకారంతో వారి దేశంలోని అతరిక్ష ప్రయోగ కేంద్రం నుండి ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రయోగించారు. అంతరిక్ష విజ్ఞానంలో పరిణతి, అభివృద్ధి సాంధించటం కోసం, ఆర్యభట్ట ఉపగ్రహాన్ని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తయారు చేసింది. ఆర్యభట్ట ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ లోని కాపుస్తిన్ యార్ లోని అంతరిక్ష వాహన ప్రయోగ కేంద్రం నుండి కాస్మోస్-3యం అనే ఉపగ్రహ వాహక రాకెట్ సహాయంతో 1975 ఏప్రిల్ 19 న విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టారు.

ఈ ఉపగ్రహ ప్రయోగం నిమిత్తమై ఇండియా, సోవియట్ యూనియన్ మధ్య యు ఆర్ రావు సారథ్యంలో 1972 లో అంగీకారం కుదిరింది. ఉపగ్రహం ప్రయోగించినందుకు ప్రతి ఫలంగా సోవియట్ యూనియన్ భారత రేవుల నుండి, ఓడల నుండి లాచింగ్ వాహనాల జాడలు పట్టుటకు (ట్రాకింగు) వారికి భారతదేశం అనుమతి ఇచ్చింది.

96.46 నిమిషాల ప్రదక్షిణ కాలం పట్టు కక్ష్యలో, 611 కిలోమీటర్ల అపోజీ (భూమినుండి ఎక్కువదూరం), 568 కిలోమీటర్ల పెరిజీ (భూమినుండి దగ్గరిదూరం) ఎత్తులో, 50.6 డిగ్రీల ఏటవాలులో ఉండే కక్ష్యలో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టారు. ఈ ఉపగ్రహ ప్రయోగ ఉద్దేశం ఎక్సు కిరణాల అధ్యయనం , భౌతిక, రసాయనిక విధానాధ్యయనం, సూర్య సంబంధిత విజ్ఞాన అధ్యాయనం. ఈ ఉపగ్రహం 1.5 మీటర్ల వ్యాసంతో, 26 పార్శ్వాలు కలిగి ఉంటుంది. ఉపగ్రహపు పైని, క్రింది భాగాలు మినహాయించి అన్ని పార్శ్వాల మీద సౌర ఫలకాలు అమర్చారు. ప్రయోగించిన నాలుగు రోజుల తరువాత, 60 ప్రదక్షణలు పూర్తయిన తరువాత, ఉపగ్రహంలో విద్యుదుత్పత్తిలో లోపం వలన, ఇది పనిచెయ్యడం మానివేసింది. సోవియట్ యూనియన్ మీడియా వార్తల ప్రకారం ఈ ఉపగ్రహం అటు తరువాత కూడా కొంతకాలం వరకు పనిచేసి సమాచారాన్ని పంపినట్లు తెలుస్తున్నది. ఈ ఉపగ్రహం తిరిగి 1992 ఫిబ్రవరి 11 న భూవాతావరణంలో ప్రవేశించింది.

# ఇద్దరు చిన్నారులను కాపాడిన తిరుమల పోలీసులు

తిరుమల

వరాహస్వామి అతిథి గృహం పార్కింగ్ వద్ద ఊపిరి ఆడకకుండా కారులో ఉన్న చిన్నారులను పోలీసులు కాపాడారు. టాక్సీ డ్రైవర్లు కారులో ఉన్న చిన్నారులను గుర్తించారు. వెంటనే తిరుమల ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కారు అద్దాలను పగలకొట్టి చిన్నారులను రక్షించారు. వెంటనే తిరుమల అశ్విని ఆస్పత్రికి తరలించారు. చిన్నారుల తల్లిదండ్రులు నడకమార్గంలో రావడంతో పెద్దనాన్న గంగయ్య పిల్లలను నిర్లక్ష్యంగా కారులో వదిలివెళ్లినట్లు గుర్తించారు. చిన్నారులను నిర్లక్ష్యంగా వదిలివెళ్లిన చిన్నారుల పెద్దనాన్నపై ట్రాఫిక్ సిబ్బంది పోలీసులకు పిర్యాదు చేసారు.

# ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించండి....

## యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ పిలుపు..

బద్వేలు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల్ని ప్రభుత్వ బడులలో చేర్పించడం కోసం జరుగుతున్న ప్రచారంలో భాగంగా బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మి రాజా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ట్రెజరర్ నరసింహారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి అలాగే మంచి మధ్యాహ్న భోజన పథకం అమలు చేయటం ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థిని మార్కుల యంత్రాలుగా కాకుండా ఆల్ రౌండ్ డెవలప్మెంట్ సాధించటం కోసం ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు బ్యాగు బెల్టు టై ఏకరూప దుస్తులు గుడ్లు రుచికరమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ఎలాంటి రుసుము చెల్లింపు లేకుండా ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు.

అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి పిల్లవానికి అమ్మకు వందనం రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటిలో చదువుతున్న పిల్లలందరికీ అందించటం మరో మంచి అవకాశం కల్పించింది అన్నారు. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా బడి ఈడు పిల్లలను అందరినీ వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ గా విజ్ఞప్తి చేయుచున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పలువుల పలువురు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను తారకరామ నగర్ ఎంపీపీ స్కూల్ నందు 13 మందిని చేర్పించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి వారి తల్లిదండ్రులు ఎంతో ఉచ్చుకత కనబరిచారు అన్నారు.

# యాక్టివ్ పాలిటిక్స్ లోకి విజయసాయి



నెల్లూరు ఏప్రిల్ 18,

రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్వయంగా ప్రకటించి వైసీపీకి రాజీనామా చేసిన ఆపార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయ పునరాగమనంపై ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయసాయిరెడ్డి ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నారు. అయితే విజయసాయిరెడ్డి ఇన్నాళ్లు పొలిటికల్ కెరియర్ పై ఆడిన దోబూచులాటకు అతి త్వరలోనే ఎండ్ కార్డ్ పడే అవకాశం ఉంది. సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 22వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తారు. వచ్చే మే నెల 9న ఎన్నిక నిర్వహిస్తారు. విజయసాయిరెడ్డి..రాజ్యసభ సస్పెన్స్ ఎపిసోడ్ విషయంలో ఓ స్పష్టత రానుంది. ఎందుకంటే వైసీపీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చేసుకుంటానని సాయిరెడ్డి చెప్పినా బీజేపీ నుంచి ఆయన కచ్చితంగా రాజ్యసభకు వెళ్తారనే టాక్ రాజకీయవర్గాల్లో తెగ జరుగుతోంది. ఇటీవల కొద్ది రోజుల క్రితం మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా ఇదే తరహాలో కామెంట్ చేయడంతో మరింత ఆసక్తికరంగా మారింది. ఈ విషయమై ఇప్పటి వరకు బీజేపీ మాత్రం ఎలాంటి ప్రకటనగానీ..మాటగానీ మాట్లాడలేదు. కానీ కమలం పార్టీలో కూడా ఇవే తరహా గుసగుసలు, చర్చలు తెగ వినిపిస్తున్నాయంట. దీంతో సాయిరెడ్డి రాజ్యసభకు వెళ్లడం ఖాయమనే టాకే చాలా మందిలో వ్యక్తమవుతోందట. వాస్తవానికి వైసీపీకి రాజీనామా చేసిన సమయంలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన అప్పట్లో ఆ ప్రచారాన్ని ఖండించారు. దక్షిణ భారతదేశంలో బలపడాలని చూస్తున్న బీజేపీ.. ఏపీలో వీలైనంత ఎక్కువ మందిని సమీకరించుకోవాలని ప్లాన్ చేస్తోందన్న టాక్ నడుస్తోంది. దీంతో విజయసాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుని ఆయన రాజీనామా చేసిన స్థానం నుంచే మళ్లీ రాజ్యసభకు పంపాలని కమలం పార్టీ ప్లాన్ చేస్తోందన్న టాక్ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఆయనను బీజేపీలో చేర్చుకుని ఏపీలో వైసీపీ అసమ్మతి నేతలను పార్టీలోకి లాగాలని బీజేపీ ప్లాన్ చేస్తోందట. అంతేకాదు.. ఈ ప్రాంతంలో పలుకుబడి ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుని వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన పోటీదారుగా అవతరించాలని కమలం పార్టీ ప్రణాళికలు రచిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే టీడీపీని, జనసేనను విపరీతంగా విమర్శించిన సాయిరెడ్డికి రాజ్యసభ టిక్కెట్ ఇస్తామని బీజేపీ చెబితే దానికి కూటమి అధినేత అయిన చంద్రబాబు ఒప్పుకుంటారా లేదా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ ఓకే చెప్తే బీజేపీ తరపున విజయసాయిరెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వైసీపీలో ఉండగా, విజయసాయిరెడ్డిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వాటిపై ఓ పక్క సిట్..మరో పక్క సీఐడి విచారణ కొనసాగుతోంది. లిక్కర్ స్కాంలో తనకు సంబంధం లేదని, ఆ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ అప్పట్లోనే పెద్ద బాంబు పేల్చారు విజయసాయిరెడ్డి. ఇలా వైసీపీ నేతలను ఇరికించేలా ప్రకటనలు చేయడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న కుంభకోణాలపై తాను సహకరిస్తానని కూటమి ప్రభుత్వానికి సంకేతాలివ్వడం..ఇవన్నీ తాను బీజేపీలో చేరేందుకు చేస్తున్న వ్యూహాల్లో భాగమే అన్న చర్చ నడుస్తోంది. అయితే ఈనెల 17న మరోసారి సిట్ ముందు విచారణకు హాజరుకాబోతున్న విజయసాయిరెడ్డి విచారణ తర్వాత ఆరోజు ఏ బాంబు పేల్చుతారో అన్న ఉత్కంఠ కూడా ఉంది. మొత్తానికి విజయసాయిరెడ్డి యూటర్న్ తీసుకొని యాక్టీవ్ పాలిటిక్స్ లోకి వస్తారా లేదా అన్నది కొద్దిరోజుల్లోనే తేలిపోనుందనే టాక్ ఏపీ రాజకీయాల్లో నడుస్తోంది.

# తంబళ్లపల్లిలో తమ్ముళ్ల డిష్యూం.. డిష్యూం

తిరుపతి, ఏప్రిల్ 18,

అన్నమయ్య జిల్లా టీడీపీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. కొంతకాలంగా రెండువర్గాల మధ్య నివురుకప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేదాలు ఇప్పుడు రచ్చకెక్కడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి. జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఎదుటే ఢీ అంటే ఢీ అంటూ రెండువర్గాలకు చెందిన తెలుగు తమ్ముళు ఘర్షణకు దిగారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ శ్రేణుల సమావేశానికి మంత్రి జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఓవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు, మరోవైపు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్ర రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నినాదాలు చేశారట. అయితే రెండు వర్గాలకు ఎంతగా నచ్చజెప్పినప్పటికీ వారు వినకపోవడంతో మంత్రి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారంట. ఈ వివాదాన్ని టీడీపీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. తంబళ్లపల్లి టీడీపీలో వర్గ విభేదాలు ఎందుకొచ్చాయి? సొంతపార్టీలోనే ఒకరంటే మరొకరికి పడని పరిస్థితి ఎందుకు వచ్చిందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిగ్గా మారింది. ఈ వివాదం ఎందుకు మొదలైంది..? ఎక్కడ మొదలైందనేది ఓసారి చూస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో కొనసాగుతున్న అసెంబ్లీ నియోజకవర్గం తంబళ్లపల్లి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 చోట్ల టిడిపి విజయం సాధించగా..పుంగనూరు, తంబళ్లపల్లి ఈ రెండు స్థానాలను మాత్రం కోల్పోయింది. పుంగనూరులో వైసీపీ నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజయం సాధించగా? తంబళ్లపల్లిలో పెద్దిరెడ్డి స్వయాన సోదరుడు ద్వారకనాథ రెడ్డి విజయం సాధించారు. 2014లో టీడీపీ తరపున శంకర్ యాదవ్ ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందగా..2019, 2024 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు వైసిపి ఈ స్థానాన్ని దక్కించుకుంది. అప్పటి వరకు నియోజకవర్గ టిడిపి ఇంన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ టికెట్ ఆశించినా జయచంద్ర రెడ్డి అనే కొత్త నేతకు టికెట్ ఇవ్వడంతో ఆయన 10వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత జయ చంద్రా రెడ్డి, శంకర్ యాదవ్ మధ్య విభేదాలు మొదలయ్యాయట. ఎన్నికల తర్వాత తంబళ్లపల్లి వ్యవహారం టీడీపీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారిందట. శంకర్ యాదవ్, జయ చంద్రారెడ్డిలు ఇద్దరు ఒకే పార్టీలోనే ఉన్నా రెండు వర్గాలుగా విడిపోవడంతో కొంత సమస్యగా మారింది. ఇద్దరూ తమ వర్గాలను అదుపులో పెట్టే ప్రయత్నం చేసినప్పటికీ అప్పుడప్పుడూ వారు బలప్రదర్శనకు ప్రయత్నిస్తూనే ఉన్నారంట. దీంతో ఇద్దరు నేతల మధ్య రాజీ కుదిరించేందుకు పార్టీ అధిష్టానం ప్రయత్నిస్తోంది. అన్నమయ్య జిల్లా మంత్రిగా ఉన్న రాంప్రసాద్ రెడ్డి తంబళ్లపల్లి వ్యవహారాన్ని చెక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ కోసం ఇద్దరూ కలిసి పనిచేయకపోతే అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని పార్టీ పెద్దలు సర్ధిచెప్పే ప్రయత్నం చేస్తున్నారంట. ఈ వ్యవహారాన్ని చిలికి చిలికి గాలివానలాగా మార్చొద్దని పార్టీ కోసం ఇద్దరూ సర్దుకుపోవాలని సూచిస్తున్నారంట. తంబళ్లపల్లిలో పార్టీని గాటిన పెట్టేందుకు టిడిపి అధిష్టానం సీరియస్ గా ప్రయత్నిస్తోంది. అయితే ఈ ఇద్దరిలో ఎవరో ఒకరిని జిల్లా పార్టీ ఇన్చార్జిగా ప్రకటించడమా లేక ఇద్దరినీ కాదని మరొక నేతను తెరపైకి తేవడమా లాంటి ప్రత్యామ్నాయాలపై పార్టీ హైకమాండ్ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

-నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

గౌతు లచ్చన్న భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి . లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గొపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు. చిన్న రాష్ట్రాలు కావాలన్నాడు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపాడు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు.



ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడాడు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో పనిచేశాడు. సర్దార్ గౌతు లచ్చన్న ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్ధానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8 వ సంతానంగా పుట్టాడు. లచ్చన్న తాత, తండ్రులు గౌడ కులవృత్తే వారికి కూడుబెట్టేది. ఈతచెట్లను కోత వేసి కల్లు నుత్పత్తి చేయడం, అమ్మడం చుట్టు ప్రక్క గ్రామాల్లో గల కల్లు దుకాణాలకు కల్లు సరఫరా చేయడం వారి వృత్తి. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చాడు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపాడు. విదేశీ వస్త్ర బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశాడు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. వివిధ పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు. మన దేశంలో సర్దార్లంటే ఇద్దరే. ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయి, మరొకరిది రాష్ట్ర స్థాయి. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా మంచి మనిషీ ప్రజాహృదయాలలో ఆయన స్థానం చెక్కు చెదరనిది. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశాడు.

# ఏపీ బీజేపీ కొత్త ఛీఫ్...

ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పార్టీలో పోటా పోటీ వాతావరణం నెలకొంది. రాష్ట్ర బిజెపి నేతలు ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండడం.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుస్తుండడంతో ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి విపరీతమైన పోటీ నెలకొంది. దీంతో హై కమాండ్ అన్ని సమీకరణలను పరిగణలోకి తీసుకొని ఒక నిర్ణయానికి రానుంది. అయితే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన నేతలు ఆశావహులుగా ఉన్నారు. ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈసారి రాయలసీమకు అధ్యక్ష పదవి దక్కే అవకాశం ఉంది. అది కూడా ఎవరూ ఊహించని నేతకు అధ్యక్ష పదవి వరించనున్నట్లు సమాచారం. ఏపీ బీజేపీ చీఫ్ గా పురందేశ్వరిఎంపికై రెండు సంవత్సరాలు పూర్తవుతోంది. ఆమె స్థానంలో కొత్త అధ్యక్షుడు ఎంపిక అనివార్యంగా మారింది. దీంతో రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఎవరి ప్రయత్నాలు వారు ఉన్నారు. అదే సమయంలో ఒక ఏడాది పాటు పురందేశ్వరి పదవి కొనసాగింపు పైన చర్చ జరుగుతోంది. మొన్న మధ్యన అమిత్ షా ఏపీకి వచ్చారు. ఆ సమయంలో పురందేశ్వరి ప్రత్యేక విన్నపం చేసినట్లు తెలుస్తోంది. ఏడాది పాటు తన పదవిని కొనసాగించాలని ఆమె కోరినట్లు అప్పట్లో ప్రచారం నడిచింది. అయితే ఇప్పుడు మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆమెకు కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆమె స్థానంలో కొత్త అధ్యక్షుడు రావడం ఖాయమని తేలింది. అయితే ఎవరిని ఎంపిక చేయాలి అన్నదానిపై బిజెపి హై కమాండ్ వడబోత చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈసారి బీసీలకు కానీ.. రెడ్డి సామాజిక వర్గానికి కానీ బిజెపి అధ్యక్ష పదవి ఇవ్వాలన్నది హై కమాండ్ ఉద్దేశం. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్రకు చెందిన మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్పేరు ప్రముఖంగా వినిపించింది. మరోవైపు శ్రీకాకుళం జిల్లాకు చెందిన పూడి తిరుపతిరావు సైతం పదవిని ఆశిస్తున్నారు. సుదీర్ఘకాలం ఆయన బిజెపిలో కొనసాగుతూ వచ్చారు. మరోవైపు జివిఎల్ నరసింహం పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన సైతం సుదీర్ఘకాలం బిజెపిలో పని చేశారు. రాజ్యసభ సభ్యుడిగా కూడా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఎంపీ టికెట్ ఆశించారు. కానీ వివిధ సమీకరణల్లో ఆయనకు ఛాన్స్ దక్కలేదు. ఇప్పుడు అధ్యక్ష పదవి పై సైతం ఆశలు పెట్టుకున్నారు. రెడ్డి సామాజిక వర్గానికి అధ్యక్ష పదవి ఇవ్వడం ద్వారా రెండు రకాల ప్రయోజనాలు ఆశిస్తోంది బిజెపి హై కమాండ్. రాయలసీమలో పార్టీ బలోపేతంతో పాటు రెడ్డి సామాజిక వర్గం అభిమానాన్ని చూరగొనాలని చూస్తోంది. అయితే ఆ స్థాయిలో చూస్తే మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కనిపిస్తున్నారు. అయితే ఆయన ఇటీవలే బిజెపిలో చేరారు. కొత్తగా చేరిన కిరణ్ కుమార్ విషయంలో అభ్యంతరాలు వస్తున్నాయి. మరోవైపు విష్ణువర్ధన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బిజెపి అనుబంధ సంఘాలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. కానీ ఆయన టిడిపికి వ్యతిరేకం అన్న ముద్ర ఉంది. ప్రస్తుతం పొత్తు సజావుగా కొనసాగుతున్న వేళ విష్ణువర్ధన్ రెడ్డికి ఇస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని బిజెపి పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే అనూహ్యంగా పులివెందులకు చెందిన సింగారెడ్డి రామచంద్రారెడ్డి పేరు దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కడప జిల్లాకు చెందిన సీఎం రమేష్ రామచంద్ర రెడ్డి కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అనకాపల్లి ఎంపీగా ఉన్న ఆయనకు హై కమాండ్ వద్ద మంచి పలుకుబడి ఉంది. పైగా జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో హై కమాండ్ సైతం ఆమోదం ముద్ర వేసినట్లు తెలుస్తోంది. సింగారెడ్డి రామచంద్రారెడ్డి పేరును కొద్ది రోజుల్లో అనౌన్స్ చేస్తారని ప్రచారం జరుగుతోంది.

# ఇద్దరు చిన్నారులను నరికి చంపిన తల్లి

## అపార్ట్మెంటు 6వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య

## ఘటన స్థలంలో కొబ్బరిబొండాలు నరికే కత్తి లభ్యం

## రక్తపు మడుగులో చిన్నారులు

కుత్బుల్లాపూర్ :

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ లేఔట్ లో గల సహస్ర మహేష్ హైట్స్ అనే అపార్ట్మెంటులో అమానుషమైన ఘటన జరిగింది. గురువారం, తేజ (30) అనే మహిళ వాళ్ళ ఇద్దరు కుమారులైన హర్షిత్ రెడ్డి (11) ఆశిష్ రెడ్డి (8)లను కొబ్బరిబోండం నరికే కత్తితో నరికగా హర్షిత్ అక్కడికక్కడే చనిపోయాడు, రెండవ అబ్బాయి హాస్పిటల్లో చికిత్సపొందుతూ మరణించాడు. ఇద్దరు కుమారులను నరీకినన్తరం తల్లి తేజ సైతం అపార్ట్మెంట్ యొక్క 6వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్యకు పాలుపడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీని వెనుక కుటుంబ కలహాలు ఉన్నాయా లేదా మానసిక స్థితి బాగోలేకపోవడమా అనే విషయాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఐపీఎల్ లో ఫిక్సింగ్... అనుమానాలు

హైదరాబాద్, ఏప్రిల్ 18,

ఐపిఎల్ 2025లో మ్యాచ్ ఫిక్సింగ్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయా? తెర వెనక ఐపీఎల్ జట్లను నయానా భయానా లొంగదీసుకోవటానికి హైదరాబాద్ కేంద్రంగా లాబీయింగ్ నడుస్తోందా? హైదరాబాద్?లోనే ఓ బడా వ్యాపారవేత్త ఈ ఐపీఎల్ మ్యాచ్ ఫిక్సింగ్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశాడా? అంటే అవుననే సమాధానం వస్తుంది. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్ని ఐపీఎల్ జట్ల ఆటగాళ్లకు బీసీసీఐ వార్నింగ్ ఇచ్చింది. ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే చాలు.. ఏదో ఒక వివాదం లేకుండా సీజన్ పూర్తి కాదు. తాజాగా జరుగుతున్న సీజన్ అందుకు మినహాయింపు కాదు. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఐపీఎల్ సీజన్‌లో వెలుగు చూస్తున్న వివాదాలు కొంత తగ్గాయన్న మాట వినిపిస్తోంది. అందుకు చెక్ పడేలా.. తాజాగా బీసీసీఐ నేరుగా రంగంలోకి దిగటం.. స్పష్టమైన హెచ్చరికను జారీ చేయటం సంచలనంగా మారింది.ఐపీఎల్ ఎడిషన్ 18 రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే దాదాపు అన్ని జట్లు సగం మ్యాచులు ఆడేశాయి. మరో ఆఫ్ సీజన్ మిగిలి ఉంది. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఫస్ట్ హాఫ్ సక్సెస్?ఫుల్?గా కంప్లీట్ అయ్యింది. ఓ వైపు పరుగుల వరద పారుతుండగా.. కొన్ని మ్యాచుల్లో బౌలర్ల అద్భుత ప్రదర్శనతో ఓడిపోయే మ్యాచ్?లను కూడా టర్న్ చేశారు. ఇలా ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగుతోన్న ఐపీఎల్?లో మ్యాచ్ ఫిక్సింగ్ వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఐపీఎల్?లో మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యాపారి చట్టవ్యతిరేక పనులు చేసేలా వ్యక్తుల్ని ఒత్తిడికి గురి చేస్తున్నట్లుగా బీసీసీఐ వెల్లడించింది. ఈ సందర్భంగా ఐపీఎల్‌తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. ఆ వ్యాపారి విషయంలో జాగ్రత్తగా ఉండండి. క్రికెటర్లు.. కోచ్‌లు.. సహాయ సిబ్బంది.. వ్యాఖ్యాతలు.. ఐపీఎల్‌తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేసింది. అలాగే అతనికి దూరంగా ఉండాలని ఐపీఎల్ జట్లకు.. బీసీసీఐ హెచ్చరించడం సంచలనంగా మారింది.అయితే గతంలో క్రికెట్ బెట్టింగ్స్, మ్యాచ్ ఫిక్సింగ్?లు చేసిన అనుభవం ఆ వ్యాపారవేత్తకు ఉందని.. అతడికి పంటర్లు, బుకీలతో దగ్గరి సంబంధాలు ఉన్నాయని బీసీసీఐ పేర్కొంది. అతడు మళ్లీ యాక్టివ్ అయ్యాడని, మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు జట్టు యజమానులుఆటగాళ్లను కలిసేందుకు ట్రై చేస్తున్నాడని.. అతడితో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. డబ్బే కాకుండా విలువైన వస్తువులు, గిఫ్ట్?లు ఎరగా వేస్తాడనీ, కుటుంబ సభ్యులకు కూడా విలువైన గిఫ్టులు పంపి రొంపిలోకి లాగుతాడని హెచ్చరించింది. అతడితో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇప్పటికే అతడు ఎవరినైనా సంప్రదిస్తే తమకు సమాచారం అందించాలని సూచించింది. బుకీల వలలో చిక్కుకుని భవిష్యత్ పాడు చేసుకోవద్దని హెచ్చరించింది.ఎవరీ హైదరాబాదీ వ్యాపారి? అన్న చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. గతంలో ఎప్పుడూ ఈ విధంగా ఒక బిగ్ షాట్ ను ఉద్దేశించి ఈ తరహా వార్నింగ్ లు ఇచ్చింది లేదని చెబుతున్నారు. ఐపీఎల్ వ్యక్తులతో స్నేహం చేయటానికి.. సంబంధాలు పెంచుకోవటానికి సదరు వ్యాపారి ప్రయత్నిస్తున్నట్లుగా బీసీసీఐ పేర్కొంది. ఖరీదైన బహుమతులతో బుట్టలో వేసుకోవటం అనే వ్యూహాన్ని అమలు చేస్తున్న సదరు వ్యాపారి.. ఇప్పటికే పలువురికి ఖరీదైన బహుమతుల్ని ఇచ్చి కొందరితో పరిచయాలు పెంచుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

==============

## ఫెరగనున్న మద్యం ధరలు

హైదరాబాద్, ఏప్రిల్ 18

మందు బాబులకు తిప్పలు తప్పడం లేదు. ఇది వారికి షాకింగ్ న్యూస్ అనే చెప్పవచ్చు. త్వరలోనే మళ్లీ మద్యం ధరలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.ఒక చీప్ లిక్కర్ తప్ప.. రూ.500 కంటే ఎక్కువ ఉన్న మందు బాటిళ్లపై కనీసం 10 శాతం పెంచనున్నట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి ప్రతి లిక్కర్ బాటిల్‌పై కనీసం రూ. 50 పెరిగే అవకాశం ఉంది. ఎక్సైజ్ అధికారులతో, ఇతరు ముఖ్య అధికారులతో సమీక్షించిన అనంతరం ధరల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే.. మద్యం ధరలను పెంచి ఆ వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలుస్తోంది. మద్యం ధరలు పెంచడం ద్వారా ఏడాదికి తక్కువలో తక్కువ అనుకున్నా రూ. 2000 కోట్లు అదనపు ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నట్టు తెలుస్తోంది.రెండు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను పెంచిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను దాదాపు 15 శాతం వరకు పెంచింది. దీనివల్ల ఒక్కో బీరుపై సగటున రూ. 20 నుంచి రూ. 30 వరకు ధర పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరలకే మందు బాబులు తలలు బాదుకుంటున్నారు. తాజాగా లిక్కర్ బాటిళ్లపై కూడా మద్యం ధరలు సైతం పెరుగుతాయని వార్తలు వస్తుండటంతో మందుబాదులకు తిప్పడం తప్పడం లేదు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట

జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామంలో యాక్సిస్ ఏటీఎం వద్ద ఆటో లారీ ఢీకొన్న ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తులు రూపన పుల్లయ్య మరో వ్యక్తి శివరాత్రి వెంకటేశ్వరరావులు తీవ్ర గాయాల పాలైన వారిని అదే సమయంలో విజయవాడ నుండి జగ్గయ్యపేట వస్తున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విషయం తెలుసుకుని ఘటన స్థలానికి చేరుకొని వారి ఇరువురిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అదే సమయంలో లారీ డ్రైవర్ లారీలో ఇరుక్కొని మృతిచెందగా జెసిబి ద్వారా అతని ఎమ్మెల్యే దగ్గరుండి బయటకి తీయించి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీకి తరలించారు. తీవ్ర గాయాల పాలైన వారిని దగ్గరుండి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ముస్సిపల్ కమిషనర్లతో మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్

అమరావతి..

రేపు జరిగే స్వచ్ఛాంధ్ర - ప్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు...ప్రతి నెలా మూడో శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై మంత్రి నారాయణ మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు...ఈ టెలికాన్ఫరెన్స్ కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,స్వచ్ఛాంధ్ర ఎండీ అనిల్ కుమార్ రెడ్డి,చైర్మన్ పట్టాభిరామ్ తో పాటు అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు హాజరయ్యారు..కార్యక్రమం నిర్వహణ,చేయాల్సిన ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ దిశానిర్ధేశం చేసారు.

×ఈనెల థీమ్ - ఇ చెక్.

ఈ ఏడాది జనవరి నుంచి ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం జరుగుతుంది..ఒక్కో నెల ఒక్కో థీమ్ తో పన్నెండు నెలల పాటు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా రాష్ట్రఆన్ని వందశాతం స్వచ్ఛతగా మార్చాలనేది సీఎం లక్ష్యం అని మంత్రి నారాయణ చెప్పారు...ఇప్పటికే మూడు నెలలు పూర్తికాగా ఈనెల అంటే 19 వ తేదీ శనివారం ఇ-చెక్ అనే థీమ్ తో కార్యక్రమం నిర్వహించాలని మంత్రి సూచించారు...వరుసగా మూడు నెలల పాటు సీఎం చంద్రబాబు ఏదో ఒక జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో కేవలం మున్సిపల్ కమిషనర్లు మాత్రమే కాకుండా అన్ని శాఖల అధికారులను,ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు..స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి కార్యక్రమం విజయవంతం అయ్యేలా తీసుకోవల్సిన చర్యలపై మంత్రి నా

రాయణ అధికారులకు పలు సూచనలు చేసారు.

ఇ- చెక్ అంటే అన్ని మున్సిపాల్టీలు,గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లు,దుకాణాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిగా సేకరించి రీయూజ్ చేయడం.దీనికోసం మున్సిపాల్టీల్లో ప్రత్యేకంగా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు..ఇప్పటికే మున్సిపాల్టీల్లో ఉన్న ఆర్ ఆర్ ఆర్ సెంటర్లను ఇ-వేస్ట్ కలెక్షన్ సెంటర్లుగా మార్చనున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు....ఈ సెంటర్లలో ఇ-వేస్ట్ ను సేకరించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగిస్తామన్నారు...ఇళ్లు,దుకాణాల్లో ఉన్న పాడైపోయిన మొబైల్ ఫోన్లు,టీవీలు,ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఇ-వేస్ట్ కలెక్షన్ సెంటర్లలో ఇవ్వడం ద్వారా వారికి తగినంత నగదు కూడా చెల్లిస్తారు..ఇదే సమయంలో మహిళలకు కూడా ఉపాధి కలగనుంది...రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాల్టీల్లో మొత్తం 222 ఇ-వేస్ట్ కలెక్షన్ సెంటర్లు అందుబాటులోకి రానున్నట్లు మంత్రి చెప్పారు...స్థానికంగా ఉండే మహిళా సంఘాల్లోని సభ్యులు కూడా ఇ-వేస్ట్ సేకరించేలా అవకాశం ఉంటుంది...ఇలా సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీయూజ్ చేసేందుకు ఉపయోగించేలా పలు కంపెనీలు ముందుకొస్తున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.

ఈ కార్యక్రమం శనివారం ఒక్క రోజు మాత్రమే కాకుండా ఇ- వేస్ట్ తొలగింపునకు నిత్యం అందుబాటులో కలెక్షన్ సెంటర్లు ఉండేలా ఏర్పాట్లు చేసామన్నారు.

## రజతోత్సవ సభకు అడ్డంకులెన్నో

హైదరాబాద్, ఏప్రిల్ 18,

ఃఖీూ రజతోత్సవ సభ గులాబీ దళంలో గుబులు రేపుతోందట. 2001 ఏప్రిల్ 27న పురుడు పోసుకున్న నాటి తెలంగాణ రాష్ట్ర సమితే నేటి భారత రాష్ట్ర సమితి.. ఃఖీూగా అవతరించింది. తన 24 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తిచేసుకొని ఈ నెల 27న 25వ ఏట అడుగు పెడుతోంది. ఈ పాతికేళ్ల పండుగ ఉత్సవాలను 10 లక్షల మందితో బహిరంగ సభను ఘనంగా నిర్వహించి సక్సెస్ చేయాలని గులాబీ బాస్ కేసీఆర్ నిర్ణయించారు.వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బహిరంగ సభకు ప్లాన్ చేసి ఆ బాధ్యతలను హరీశ్ రావుకు అప్పగించారు కేసీఆర్. ఇంతవరకు బాగానే ఉన్నా ఇక్కడే అసలు సమస్య మొదలైందట. సభా నిర్వహణ కోసం అప్పటివరకు యాక్టివ్‌గా తిరిగిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సభ ఏర్పాట్ల విషయంలో చుట్టపు చూపుగా మారిపోయారట.ఇక సభ నిర్వహించే వరంగల్ లోనే మకాం వేస్తానని చెప్పిన హరీశ్ రావు ఇంత వరకు సభా నిర్వహణ ప్రాంతానికిగానీ, వరంగల్ నగరానికిగాని రానే రాలేదట. హరీశ్ దరావు ఒక్కసారిగా రజతోత్సవ సభా నిర్వహణ బాధ్యతల నుంచి తెరమరుగయ్యారనే చర్చ జిల్లా రాజకీయాల్లో హాట్ హాట్ గా సాగుతోంది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ కీలక నేత, ఎమ్మెల్సీ కవిత కూడా సభా నిర్వహణ విషయంలో కీలక పాత్ర పోషిస్తారని ఇంటర్నల్ సమావేశాల్లో కేసీఆర్ ఆదేశించారని గులాబీ శ్రేణుల్లో గుసగుసలు విన్పిస్తున్నా.. వాళ్లు కూడా ఇప్పటివరకు ఓరుగల్లు మొహం చూడలేదు. ఈ పరిణామం అటు గులాబీ శ్రేణుల్లోనూ, ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది.రజతోత్సవ సభా వేదిక ఎల్కతుర్తికి షిఫ్ట్ అయ్యాక ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహణ బాధ్యతల విషయంలో అనూహ్యంగా ఒక్కసారిగా తెరపైకి వచ్చారు. వీళ్లు వచ్చీ రాగానే అనుమతి విషయంలో ఆదిలోనే అడ్డంకి ఎదురైంది.దీంతో పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగి సభ అనుమతి కోసం హైకోర్టు మెట్లు ఎక్కగా? ఆ లోపే వరంగల్ కమిషనరేట్ సభకు అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయంలో కేసీఆర్ వరంగల్ నాయకులపై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారట. నాయకుల తీరు వల్ల అనుమతి కోసం హైకోర్టు మెట్లెక్కే పరిస్థితి వచ్చిందని వారిపై ఫైర్ అయ్యారట. ఇక లాభంలేదంటూ పార్టీ అధినేత కేసీఆరే ఇప్పుడు వరంగల్ సభ నిర్వహణ బాధ్యతలను స్వయంగా అంతా తానై పర్యవేక్షిస్తున్నారు.పార్టీ రజతోత్సవ సభలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటే ఆ స్థాయి ప్రాచుర్యం ఇంత వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాకపోవడంపై అధినేత కేసీఆర్ తీవ్ర అసహనంతో ఉన్నారంట. ఓరుగల్లు నేతలకు ఒకరంటే మరొకరికి పొసగక పోవడంతో తీవ్ర అసహనంతో ఉన్న కేసీఆర్.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ ముగ్గురికి తలా ఓ రెండు నియోజకవర్గాలను మాత్రమే అప్పగించారంట. మరో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు మహబూబాబాద్ బాధ్యతలిచ్చారు. మొత్తం 10 లక్షల జనసమీకరణ కోసం ఇప్పటికే నియోజకవర్గాల వారీగా నేతలకు టార్గెట్లు పెట్టారు.ఏది ఏమైనా పార్టీ శ్రేణులన్నీ కలిసికట్టుగా కదిలి ఎల్కతుర్తి సభను విజయవంతం చేస్తాయా? రాష్ట్రంలో పార్టీకి ఏ మాత్రం ఆదరణ తగ్గలేదని నిరూపించాలనుకున్న కేసీఆర్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా? వేచి చూడాలి..

## గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం..

గోదావరిఖని :

రైతు పండించిన గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు. శుక్రవారం నాడు

పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, పాలకుర్తి, గుంటూరు పల్లి, ఎల్కలపల్లి, కొత్తపల్లి, రామారావుపల్లి, తక్కలపల్లి, పుట్నూర్, గుడిపల్లి, జయారం, కుక్కలగూడూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఏం.ఎస్ రాజ్ ఠాకూర్ శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ? రైతులకు మద్దతు ధర కల్పిస్తూ, దళారులు లేకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర లభించడంతో పాటు సకాలంలో చెల్లింపులు చేయబడతాయని ఎమ్మెల్యే వివరించారు

రైతులు ఎటువంటి మధ్యవర్తులు, దళారులు లేకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని విక్రయించవచ్చని సూచించారు. ప్రతి రైతుకు పూర్తి సమాచారం అందించేందుకు స్థానిక అధికారులు, గ్రామ వాలంటీర్లు సమన్వయంగా పనిచేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే అయినా తరువాత మూడు సీజన్లు గింజ కటింగ్ లేకుండా రైతులు వారి ధాన్యం కొనడం జరిగింది ఈ నాలుగో పసలకు కూడా గింజ కటింగ్ ఉండదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు రైతులు వారి ధాన్యము నుంచి క్వింటాలను 10నుంచి 15 కిలోల వరకు కొత్తబెట్టి రైతన్నను ఇబ్బందికి గురి చేశారని అన్నారు

ఈ నియోజకవర్గం ఈ వేసంగి లో కూడా మన ప్రజా ప్రభుత్వం సహకారంతో ప్రతి పంటకు సాగు నీరు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుత్వ అధికారులు, రైతు సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వాటర్ స్కీం కి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి

అనకాపల్లి

అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ అజయ్ పురం గ్రామంలో 170 మంది జనాభా నివసిస్తున్నారు.2019-20 సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి 8 లక్షల 40 వేల రూపాయలు వాటర్ స్కీం ఏర్పాటు చేశారు. గత 15 రోజుల నుండి వాటర్ స్కీం కి విద్యుత్ సరఫరా లేకపోవడంతో. గ్రామంలో నీరు రావడం లేదు. దీనితో15 వ తేదీ ఆదివాసి గిరిజన మహిళలు వాటర్ ట్యాంక్ విక్కీ మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని. జల్జీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలని ఆందోళన చేయడంతో. 16వ తేదీన పంచాయతీ కార్యదర్శి. ఆర్ డబ్ల్యూ ఎస్ జేఈ స్వయానా అజయ్ పురం గ్రామాన్ని వెళ్లి పరిస్థితి చేశారు. పంచాయతీ కార్యదర్శి గారు ఎలక్ట్రికల్ అధికారులకు వాటర్ స్కీం కి విద్యుత్ కనెక్షన్ ఇప్పించండి అని దరఖాస్తు పెట్టారు. నేటికీ విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో. అజయ్ పురం గ్రామం నుండి ఎర్ర కొండ దగ్గర్లో ఉన్నటువంటి కావిల్లు కట్టుకొని 3 కిలోమీటర్లు నడుచుకుంటూ సెలవులో నీళ్లు తెచ్చుకుంటున్నారు. సెలవులో నీళ్లు తాగడం వల్ల జలుబు. జ్వరాలు వస్తున్నాయి. తక్షణమే విద్యుత్ అధికారులు వాటర్ స్కీం కి విద్యుత్ సరఫరా చేయాలని. కావిల్లు ఖాళీ బిందెలతో ఆందోళన నిర్వహించడం జరిగింది

# పాతబస్తీ లో మెట్రో సవాల్

హైదరాబాద్, ఏప్రిల్ 18,

హైదరాబాద్‌లో మెట్రో రైలు పట్టాలెక్కిన నాటి నుంచి నగరంలో ట్రాఫిక్ రూపురేఖలే మారిపోయాయి. మెట్రో నడిచే మార్గాల్లో అభివృద్ధి సైతం అంతే వేగంగా పెరిగిపోయింది. రియల్ ఎస్టేట్ ప్రభావం సైతం ఊహించని స్థాయికి చేరింది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పెరిగిన ఉపాధి అవకాశాలు.. ఇలా ఒక్కమాటలో చెప్పాలంటే మెట్రో ఏర్పాటుకు ముందు హైదరాబాద్, ఏర్పాటు తరువాత హైదరాబాద్ అనేంతలా నగరంలో ఊహించని మార్పులు చకచకా జరిగిపోయాయి. ఫేజ్ వన్‌లో నగరంలోని ప్రధాన మార్గాలను కలుపుతూ మెట్రో స్టేషన్ల నిర్మాణం జరిగింది. దాదాపు ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉండే ప్రాంతాల్లో మెట్రో ఏర్పాటుతో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు చాలావరకూ తగ్గాయి. అయితే నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ ఏరియా మీదుగా మాత్రం మెట్రో ఏర్పాటు జరగలేదు. రాజకీయ, ఆర్థిక కారణాలతో మెట్రోకు ఇన్నాళ్లు మోక్షం కలగలేదు. తాజాగా మెట్రో ఏర్పాటుకు మోక్షం లభించడంతో ఓల్డ్ సిటీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ మెట్రో నిర్మాణం మొదటి దశలోనే ఓల్డ్ సిటీ మీదుగా లేన్ వేసేందుకు సన్నాహాలు జరిగాయి. అప్పట్లో ఎంజీబిఎస్ నుంచి ఫలక్‌నూమా వరకూ 7.5 కిలోమీటర్ల మేర మెట్రోరైలు మార్గాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు జరిగాయి. కానీ కొన్ని రాజకీయ పరిణామాలు, ప్రభుత్వంపై ఒత్తిడితో ఓల్డ్ సిటీ మెట్రోకు మోక్షం లభించలేదు. రేవంత్ రెడ్డి సర్కారు అధికారం చేపట్టిన తరువాత తాజాగా ఒల్డ్‌సిటీలో మెట్రోనిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మెట్రో రూట్‌లో స్వల్ప మార్పులు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఫైనల్‌గా ఎంజీబిఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకూ 7.5 కిలోమీటర్ల మార్గంలో నయా మెట్రో నిర్మాణానికి చకచక చర్యలు తీసుకుంటోంది. ఈ మార్గంలో మెట్రో నిర్మాణం వల్ల ప్రభావితమయ్యే 1100పైగా ప్రైవేటు ఆస్తులను ఇప్పటికే అధికారులు గుర్తించారు. వీటిలో 205 ఆస్తులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. మెట్రో ఏర్పాటుతో భూములు, ఆస్తులు కోల్పోతున్న, నిర్మాణాలు పాక్షికంగా ధ్వంసమవుతున్న కుటుంబాలను గుర్తించి వారికి 212కోట్ల రూపాయలు చెల్లించారు. మెట్రో నిర్మాణానికి ముందు ఓల్డ్ సిటీలో రోడ్లు విస్తరించే పనిలో పడింది ప్రభుత్వం. ఇందులో భాగంగా విద్యుత్ లైన్లు, టెలిఫోన్ కేబుళ్లను తొలగించి లైన్ క్లియర్ చేస్తున్నారు. మెట్రో అధికారులతోపాటు పోలీస్, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో పనులు వేగంగా సాగుతున్నాయి. విస్తరణ పూర్తైన వెంటనే కేంద్రం అనుమతి తీసుకుని మెట్రో నిర్మాణ పనులు మరింత వేగవంతం చేస్తారు.ఓల్డ్‌సిటీలో మైనార్టీ, హిందూ మతాలు సెంటిమెంట్‌కు ముడిపడిన ప్రార్థనాస్థలాలు, ఆస్తులు కీలకంగా మారాయి. చారిత్రాత్మక కట్టడాలకు మతపరమైన స్థలాలకు ఇబ్బందిలేకుండా విస్తరణ పనులు చేయడమనేది మెట్రో? సిబ్బందికి పెను సవాలుగా మారింది. విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న నిర్మాణాలు తొలిగించడంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే మెట్రో సిబ్బందికి ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మెట్రో మార్గం విస్తరణలో భాగంగా 1100 ఆస్తులను తొలిగించాల్సి ఉంది. వీటిలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అధికారులకు సహకరించే వాళ్లు చాలా తక్కువ మంది ఉన్నారు. మిగతావారిని ఒప్పించి ,రోడ్ల విస్తరణ చేయడం ప్రభుత్వానికి ఎదురయ్యే మరో ఛాలెంజ్. ఇవన్నీ సమస్యాత్మక ప్రాంతాలు కావడం మరో సమస్య. అందుకే ఆచితూచి అడుగులు వేయాల్సి వస్తోంది.

స్వచ్ఛంధంగా ఆస్తులను మెట్రో నిర్మాణానికి ఇచ్చేందుకు ముందుకు రావాలంటూ ప్రభుత్వం స్థానికులను కోరుతోంది. అవగాహన కల్పిస్తోంది. ఇలా భూసేకరణ సవాళ్లు అధిగమించి, మెట్రో రైలును ఓల్డ్ సిటీలో పట్టాలెక్కించడమే ఇప్పుడు అధికారుల ముందు ఉన్న బిగ్ ఛాలెంజ్. మెట్రో నిర్మాణానికి భూసేకరణ అడ్డంకులు తొలగి, సాధ్యమైనంత వేగంగా మెట్రో నిర్మాణం పూర్తైతే ఓల్డ్ సిటీ రూపురేఖలు మారిపోతాయి. ఆర్థిక అభివృద్ధితోపాటు రియల్ ఎస్టేట్ పీక్స్‌కు చేరుకుంటుంది. కొత్తగా నిర్మించబోతున్న ఎంజీబిఎస్ టూ చంద్రయాణగుట్ట మెట్రో మార్గంలో మొత్తం నాలుగు మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నారు. ఎంజీబీఎస్ నుంచి మొదలైన మెట్రో రైలు సాలర్జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్ నూమా స్టేషన్ల మీదుగా చంద్రాయణగుట్ట చేరుకుంటుంది. మెట్రో అందుబాటులోకి వస్తే ఓల్డ్ సిటీవాసులకు చుక్కలు చూపిస్తున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టినట్లే. పర్యాటకుల తాకిడి పెరిగి టూరిజం మరింతగా అభివృద్ధి చెందుతుంది.

కోర్టును ఆశ్రయించిన . యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో కారిడార్ నిర్మాణంలో చారిత్రక కట్టడాలకు నష్టం కలిగించవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం పురవాస్తు శాఖ గుర్తించిన కట్టడాలను కూల్చొద్దని ఆదేశించింది.హైదరాబాద్ పాతబస్తీ మెట్రో కారిడార్ నిర్మాణంలో పురావస్తు కట్టడాలను కూల్చడంపై దాఖలైన పిల్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. పాతబస్తీలో మెట్రో కారిడార్ ఏర్పాటులో భాగంగా పురాతన కట్టడాలను కూల్చి వేస్తున్నారంటూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ హైకోర్టును ఆశ్రయించింది.పురాతన కట్టడాలను కూల్చడం లేదని అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. మెట్రో కారిడార్ నిర్మాణంలో ఆర్కియాలజీ గుర్తించిన కట్టడాల జోలికి పోవద్దని ధర్మాసనం ఆదేశించింది. మెట్రో అలైన్‌మెంట్‌లో తొలగించే కట్టడాల వివరాలతో పూర్తి అఫిడవిట్ సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంపై కేసు విచారణ ఏప్రిల్ 22కు వాయిదా పడింది.హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో లైన్ నిర్మాణం కోసం కొద్ది రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఇళ్లను తొలగించే ప్రాంతంలో బాధితులకు పరిహారం చెల్లించి కట్టడాలను తొలగిస్తున్నారు. ఈ క్రమంలో చారిత్రక కట్టడాలకు నష్టం కలుగుతోందని పిల్ దాఖలైంది

## పశ్చిమ బెంగాల్ లో హిదువుల పై దాడులు అమానుషం

హైదరాబాద్

పశ్చిమ బెంగాల్ లో హిందువుల పై దాడులు అమానుషమని, కావాలనే కొందరు ముష్కర మూకలు నిరసన పేరుతో హిదువుల పై దాడులు చేసి చంపడం సరైనది కాదని నిరంజన్ యాదవ్, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రెడ్డిలు అన్నారు. శుక్రవారం సైదాబాద్ ప్రధాన రహదారి పై బిజెపి ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేపట్టారు. వందలాది మంది కార్యకర్తలు వచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నీ మమత బెనర్జీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి వెంటనే రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేశారు. దాడుల వెనుక ఉన్న ఉగ్రవాదుల హస్తం బయట పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుభాష్ చందర్ జీ , సహదేవ్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,వీరెందర్ యాదవ్,కొత్త కాపు రవీందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, దశరథ లక్ష్మి, రమణ సింగ్,నవీన్, దినేష్ గోలికర్, ఆశిష్ గోలికర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు..

## రైతు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది...

నర్సంపేట

గిర్నిబావి మండలం, మందపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు ఏ గ్రేడ్కు రూ. 2320,కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని,లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు.రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.రవాణ,హమాలీ గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదిపరులు పాల్గొన్నారు.

## ప్రధాన కూడళ్లలో షీ టీం ప్రత్యేక నిఘ

కమాన్ పూర్

ప్రధాన కూడళ్లలో నిరంతరం షీ టీం ఆధ్వర్యంలో నిఘా ఉంటుందని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ లావణ్య అన్నారు. శుక్రవారం

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని వంద రోజుల పని చేసే మహిళలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, మరియు సీనియర్ మెట్ స్వప్న మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యాన వన శాఖాధికారీగా సునీల్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యాన వన శాఖాధి కారిగా పూర్తి అదనపు బాధ్యత అప్పగిస్తూ సంచాలకులు యాస్మిన్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు భాద్యతతో విధులు నిర్వహిస్తున్నవెంకటేశ్వర్లు 317 ఉత్తర్వులు మేరకు నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. వెంకటేశ్వర్లు బదిలీతో జిల్లా ఉద్యాన శాఖ అధికారి పోస్టు ఖాళీ అయిన సందర్భంగా హార్టీ కల్చర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎ సునీల్ కుమార్ కు జిల్లా ఉద్యాన వన శాఖాధి అధికారి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ సంచాలకుల ఉత్తర్వులు జారీ చేశారు.

# మామిడిని దెబ్బతీసిన అకాల వర్షాలు

వరంగల్ ఏప్రిల్ 18,

ఉమ్మడి వరంగల్ జిల్లా మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. వీచిన ఈదురుగాలులకు ఉమ్మడి జిల్లాలోని చాలా చోట్ల మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందల ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలగా.. అధికారులు పంట నష్టంపై వివరాలు సేకరించే పనిలో పడ్డారుమామిడి తోటలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 34 వేల ఎకరాల్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలోనే ఎక్కువ శాతం మామిడి తోటలు ఉన్నాయి. ఈ జిల్లాలో మొత్తంగా 14,560 ఎకరాల మేర మామిడి తోటలు ఉండగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో 9,600, జనగామ జిల్లాలో 6,700, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,500, ములుగు జిల్లాలో 750 ఎకరాల పైగా మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి.

ఏటా పూత పూసింది మొదలు.. కాయలు కోతకు వచ్చే వరకు మామిడి రైతులు పెట్టుబడి రూపంలో రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. అయినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక పూత రాలడం, అకాల వర్షాలు, వడగండ్ల వానలు దిగుబడిని చాలావరకు దెబ్బ తీస్తున్నాయి. ఫలితంగా ఏటా మామిడి రైతులకు నష్టాలే మిగులుతుండగా, ఈసారి కూడా పరిస్థితి అలాగే ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారుఇప్పటికే మామిడి పంట్ల సీజన్ నడుస్తుండటంతో చాలా చోట్లా కాయలు కోతకు వచ్చాయి. ఈ క్రమంలోనే నాలుగైదు రోజుల కిందట ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్, జనగామ, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ప్రధానంగా కోతకు వచ్చిన మామిడి కాయలు రాలాయి. ఇదిలాఉంటే మంగళవారం అర్ధరాత్రి కురిసిన ఈదురుగాలుల వానకు నష్టం మరింత ఎక్కువైంది. ప్రధానంగా



మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలతో పాటు హనుమకొండ జిల్లాలోని పరకాల, నడికూడ, శాయంపేట మండలాల్లో కురిసిన వర్షానికి చాలాచోట్ల మామిడి పంటలు దెబ్బతిన్నాయి. చెట్లకు ఉన్న కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి వీచిన ఈదురు గాలులు, భారీ వర్షాలకు చాలా చోట్లా పంటలు దెబ్బతిన్నాయి. పరకాల, శాయంపేట, ఆత్మకూరు, నడికూడ మండలాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. చాలా చోట్లా కోతకు వచ్చిన వరి నేలవాలగా, కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. ఇక మొక్కజొన్న కూడా నేలవాలగా, మామిడి తోటల్లో చాలావరకు కాత నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కాగా పంట నష్టంపై నివేదిక తయారు చేసేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు. ఎక్కడెక్కడ.. ఏఏ పంటలు.. ఎంత మేర దెబ్బతిన్నాయో రిపోర్ట్ తయారు చేస్తున్నారు. నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని ఆఫీసర్లు చెబుతుండగా, నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

================

# జలమండలి మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ మోటర్ పంపులు సీజ్

హైదరాబాద్, ఏప్రిల్ 18

నీటి పంపింగ్ కోసం మోటార్లను వాడుతున్న వారిపై జలమండలి అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. 'మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్' పేరుతో నగరంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్నారు. బుధవారం 32 మోటార్లను స్వాధీనం చేసుకోగా.. 38 మందికి జరిమానా విధించారు.జలమండలి సరఫరా చేసే నీటిని అక్రమంగా మోటార్లతో తోడుతున్న వారిపై జలమండలి అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. రెండు రోజులుగా మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ పేరుతో ఎక్కడికక్కడ తనిఖీలు చేపడుతున్నారు. నగరంలోని ఓ అండ్ ఎం డివిజన్ – 6, ఎస్ఆర్ నగర్ లోని మధురానగర్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతంలో లో–ప్రెషర్ తలెత్తుతున్న ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. కొంతమంది వినియోగదారుల ఇండ్లలో అక్రమంగా మోటార్లు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఎండీ అశోక్ రెడ్డి ఓ హాస్టల్ ప్రాంగణంలోకి వెళ్ళగా.. ఆ యజమాని తన నల్లాకు వ్యవసానికి వినియోగించే 2 హెచ్ పి మోటర్ తో నీటిని తోడడంతో యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పది ఇళ్లకు సరిపడా నీటిని ఒక్కడే వాడితే మిగతా వాళ్ళు ఏమైపోవాలని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి తప్పు చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఆ హాస్టల్ కు నెలవరకు నీటిని నిలిపివేసి?. ట్యాంకర్ సైతం బుక్ చెయ్యకుండా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులను ఆదేశించారుఇదే ప్రాంతంలో మరో భవనానికి సైతం వ్యవసాయ మోటార్ వాడుతూ పట్టుపడగా కనెక్షన్ తొలగించారు. నెల వరకు ట్యాంకర్ కూడా సరఫరా నిలిపివేయమని ఎండీ అధికారులకు సూచించారు. ఈ డ్రైవ్ ను ఎస్ ఆర్ నగర్ ప్రాంతంలో వారం పాటు కొనసాగించాలన్నారు.ప్రతిరోజూ వాటర్ సప్లై సమయంలో తనిఖీ చేసి మోటార్లు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ డ్రైవ్ మరో 60 రోజుల వరకు నగరం అంతా కొనసాగుతుందని?.. మోటార్లు బిగించి పట్టుబడితే మోటార్లు సీజ్ చేస్తారని స్పష్టం చేశారు. రెండోసారి కొనసాగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కాబట్టి వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని ఈ సందర్భంగా ఎండీ హెచ్చరించారు.ఈ మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ లో జలమండలి ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి సారించింది. హైదరాబాద్ నగరంలో లో ప్రెజర్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో నీటి వృథాను అరికట్టాలని నిర్ణయించింది. ఆయా ప్రాంతాలలో జలమండలి ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి ఉద్యోగి వరకు పర్యటిస్తున్నారు. జలమండలి చర్యలపై లో ప్రెజర్ ఏరియా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఉప ఎన్నికల బరిలో కవిత

కరీంనగర్, ఏప్రిల్ 18,

పార్టీ మారితే పవర్ వస్తుందనుకున్న ఎమ్మెల్యేలను అనర్హత వేటు టెన్షన్ వెంటాడుతోంది. వేటు పడితే మాత్రం ఉప ఎన్నిక జరగడం ఖాయం. అయితే ఓ నియెజకవర్గంలో బై ఎలక్షన్ వస్తే మాత్రం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రంగంలోకి దిగబోతున్నారనే చర్చ ఇప్పుడు జోరందుకుంది. పార్టీ క్యాడర్ సైతం కవిత పోటీ చేయాలని డిమాండ్ చేస్తోందట.అదే జరిగితే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కంటే..వారిద్దరి మధ్య జరిగే బై ఎలక్షన్ పోరు తెలంగాణ రాజకీయాలను మరింత హీటెక్కించడం ఖాయంగా కన్పిస్తోంది. ఇంతకీ అనర్హత వేటు లిస్టులో ఉన్న ఆ ఎమ్మెల్యే ఎవరు? ఎమ్మెల్సీ కవిత పోటీ చేస్తే సిట్టింగ్ సీటు దక్కుతుందా? ఇంతకీ కవిత పోటీకి దిగాలని కోరుతున్న ఆ నేత ఎవరు? వాచ్ దిస్ స్టోరీ.కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఇప్పుడు బై ఎలక్షన్ టెన్షన్ పట్టుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కండువాను మార్చేశారు. బీఆర్ఎస్ పార్టీకే కాదు..ఎమ్మెల్సీ కవితకు వీర విధేయుడిగా ఉన్న సంజయ్ కుమార్ పార్టీ మారుతాడని ఎవరూ ఊహించ లేదు. ఐతే ఎమ్మెల్యేల పార్టీ మార్పును సవాల్‌గా తీసుకున్న బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో కేసు వేసింది. దీనిపై ప్రస్తుతం సుప్రీం ధర్మాసనం విచారిస్తోంది.దీంతో సంజయ్‌కు బై ఎలక్షన్ టెన్షన్ పట్టుకుందట. ఎందుకంటే ఓ వైపు బీఆర్ఎస్ నుంచి విమర్శలు రోజురోజుకి తీవ్రతరం అవుతుంటే.. మరో వైపు కాంగ్రెస్ నాయకులు సంజయ్ రాకను ఇప్పటికీ బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు..అంతేకాదు జగిత్యాలలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సంజయ్‌కి అస్సలు పొసగడంలేదనేది బహిరంగరహస్యం. అధిష్టానం ఇద్దరి మధ్య రాజీకుదర్చాలని ప్రయత్నించినా జీవన్ రెడ్డి మాత్రం వెనక్కి తగ్గడంలేదటఇలాంటి పరిస్థితుల్లో జగిత్యాలలో ఉప ఎన్నిక వస్తే పరిస్థితి ఏంటనే టెన్షన్‌లో సంజయ్ ఉన్నారని లోకల్ టాక్. 2014 ఎన్నికల్లో జగిత్యాలలో బీఆర్ఎస్ తరపున పోటీచేసిన సంజయ్..కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో గెలిచారు. అయితే సంజయ్ గెలుపు



కోసం కవిత అంత కష్టపడినా చివరకు సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. దీంతో పార్టీ మారిన సంజయ్ ని ఓడించి రివేంజ్ తీసుకోవాలనుని కవిత భావిస్తున్నట్లు లోకల్ టాక్.సుప్రీంకోర్టు తీర్పుతో ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే..జగిత్యాల నియోజకవర్గంలో తాను పాదయాత్ర చేసి కవితను గెలిపించుకుంటామని ఎమ్మెల్సీ రమణ చేసిన వాఖ్యలు ఇప్పుడు చర్చనీయంశంగా మారాయి. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నిక వస్తే..జగిత్యాలలో కవిత, సంజయ్ ప్రత్యర్థులుగా నిలబడతారనే టాక్ విన్పిస్తోంది.అయితే సంజయ్ రాకను వ్యతిరేకించిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి?బై ఎలక్షన్లో సంజయ్ కి సపోర్ట్ చేస్తారా? లేదా అనేది ఆసక్తికరంగా మారనుంది. జీవన్ రెడ్డి గురించి తెలిసిన వారు మాత్రం ఖచ్చితంగా సపోర్ట్ చేయరంటూ ఓపెన్ గానే చెప్తేస్తున్నారంట. ఒకవేళ ఉప ఎన్నికల్లో జీవన్ రెడ్డి తనకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తే మాత్రం సంజయ్ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారినా.. కవిత అనుచరులు, పార్టీ క్యాడర్ మాత్రం అలానే ఉన్నారు. జగిత్యాల అభ్యర్థిగా కవిత రంగంలోకి దిగితే వార్ వన్ సైడే అంటోంది గులాబీ దళం. నాడు సంజయ్ గెలుపు కోసముమ్మర ప్రచారం చేసిన కవిత? ఇప్పుడు తన గెలుపు కోసం ఏ రేంజ్ లో ప్రచారం చేస్తారో ఊహించుకోండి అంటున్నాయట పార్టీ శ్రేణులు. ఒకవేళ బై ఎలక్షన్స్ వస్తే జగిత్యాల జగడం రసవత్తరంగా మారనుంది

==============================

## కలలో దొంగలు కనిపించారు నిజంగానే ఇంటికి కన్నం వేసారు

మేడ్చల్

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ వివిఎన్ఎస్ హోమ్స్ లో విచిత్రమైన చోరీ జరిగింది. ఇంటి యజమానురాలికి ఇంట్లో దొంగలు పడ్డాటు కల తీరా చూస్తే నిజంగానే దొంగలు పడ్డారు.

దొంగతనం అనేది తెలియకుండా జరిగే ఒక ప్రక్రియనే కాకపోతే చిత్రం ఏంటంటే దమ్మాగూడ మున్సిపాలిటీలో నివాసం ఉండే ఒక జంట తన భర్తకు ఢిల్లీకి ట్రాన్స్ఫర్ అయితే కొంతకాలంగా భార్య ఒకటే ఇంట్లో ఉంటున్నా నేపథ్యంలో తన భర్త దగ్గరికి వెళ్లాలని ఈ నెల 8 తారీఖున ఢిల్లీకి తన భర్త దగ్గరికి వెళ్ళింది అదేంటో చోద్యం కాకపోతే తను ఢిల్లీకి వెళ్లిన తర్వాత తన కలలో ఇంట్లో దొంగతనం జరిగిందని కల రావడంతో తను భయ భ్రాంతులకు లోనై కాలనీ ప్రెసిడెంట్ విలియమ్స్ ఫోన్ చేయగా తను ఇంటి దగ్గరికి వెళ్లి చూడగా దాన్ని చెప్పింది నిజమే అని నిజంగానే దొంగతనం జరిగిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి మేడం అని చెప్పడంతో ఆశ్చర్యానికి లోనయ్యారు ఇంటి యజమాని మరియు కాలనీవాసులు.

ఈ విషయాన్ని కాలనీ ప్రెసిడెంట్ వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన కాలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇంటి యజమాని చెప్పిన వివరాల ప్రకారం ఇంట్లో నాలుగు తులాల బంగారం 30 తులాల వెండి 15 వేల నగదు ఉన్నట్లు ఆ వస్తువులు నగదు పోయినట్లుగా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## జలాల్ పూర్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరి

గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవాలంటే సుమారు రెండు నెలలు పట్టేది కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కేవలం పది రోజుల్లో రైతుకు మద్దతు ధర తో ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్లోకి వెంటనే డబ్బులు జమ చేస్తున్నామన్నారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సన్న ధాన్యం కు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రజాపాలన అందిస్తుందని భూధాన్ పోచంపల్లి జలాల్ పూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభింన, అనంతరం పోచంపల్లి పట్టణంలో సుమారు తొమ్మిది కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు?. భూదాన్ జయంతి వజ్రోత్సవాల్లో భాగంగా భూ భారతి – భూదాన్ భూముల సమస్యలకు పరిష్కారం పై అవగాహన సదస్సులో పాల్గొనీ,జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భూదాన్ చేసిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు ట్రావలింగ్ చార్జీలు ఇవ్వాలి

మంథని

ఊధి కూలీలు నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లి అడవి ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలి గిట్టుబాటు కావడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ఆరోపించారు. శుక్రవారం

మంథని మండలం మైదుపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు అడవి ప్రాంతంలో చేస్తున్న పని ప్రదేశాన్ని ఆయన సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ మైదుపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు ఎర్రటి ఎండలో నాలుగు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి అడవి ప్రాంతంలో ఉపాధి పనులు చేస్తున్నారని వీరికి ట్రావెలింగ్ చార్జీలు ఇవ్వటం లేదని విమర్శించారు. ఇంత దూరం వచ్చి పనిచేసిన కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు. పనిముట్లైన పార గడ్డపార తట్టలు కూలీలే కొనుకుంటున్నారని ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని విమర్శించారు. నాలుగు కిలోమీటర్లు పోయి వచ్చే క్రమంలో ప్రమాదాలు జరుగుచున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పని ప్రదేశంలో కలిసే సౌకర్యాలు లేవని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఉపాధి కూలీలకు ట్రావెలింగ్ చార్జీలు ఇచ్చి రెండు నెలల కూలీల డబ్బులు విడుదల చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల నాలుగు నెలల వేతనాలు ఇవ్వాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తూండ్ల కనకయ్య తమ్మిశెట్టి మల్లయ్య ఇసంపల్లి శ్రీనివాస్ పంతంగి లక్ష్మి పెట్టం పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం నివేదికలు అందించండి.

జయశంకర్ భూపాలపల్లిఅకాల వర్షాలకు దెబ్బ తిన్న వ్యవసాయ, వాణిజ్య పంటల నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల నివేదిక రూపకల్పనపై వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట నష్టం అంచనాలు ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం అందచేయుటకు ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

==========================

# యం ఎస్ యం ఈ పార్కుల పురోగతిని సమీక్షించిన మంత్రి కొండపల్లి.

### 175 నియోజకవర్గాలలో పార్కుల అభివృద్ధి వేగంగా జరగాలి.

### పార్కుల ప్రగతిపై ప్రతి మంగళవారం సమీక్షిస్తానన్న మంత్రి.

అమరావతి: 18 ఏప్రిల్ 2025:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపాదిత 175 యం ఎస్ యం ఈ పార్కుల పురోగతిని సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్షించారు. ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సంబంధిత శాఖ లోని కీలక అధికారులతో ఈ సమీక్ష జరిగింది. ఈ పార్కులకు అవసరమైన భూమిని గుర్తించడం నుండి మౌలిక సదుపాయాలను అందించడం వరకు, పార్కుల వారీగా పురోగతిని సిద్ధం చేయడానికి మంత్రి అధికారులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారు. యం ఎస్ యం ఈ పార్కుల త్వరితగతిన సిద్ధం చేసేందుకు తగిన శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. ప్రతి మంగళవారం యం ఎస్ యం ఈ పార్కుల అభివృద్ధి, వాటి స్థితిగతులపై సమీక్షిస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలియజేశారు.

# పిఠాపురంలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

పిఠాపురం

పిఠాపురం నియోజకవర్గంలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారంనాడు క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని క్రైస్తవ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకలు సందర్భంగా గొల్లప్రోలు పట్టణంలోని ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు హాజరై సిలువపై యేసు పలికిన ఏడు మాటలు ధ్యానించి ఏసు క్రీస్తు త్యాగాలను స్మరించుకున్నారు.

# కరీంనగర్ జిల్లాలో రెచ్చిపోతున్న కోతులు

కరీంనగర్

కరీంనగర్ జిల్లాలో కోతులు రెచ్చిపోతున్నాయి. జనంపై దాడి చేస్తున్నాయి. ఇక్కడ అక్కడ అనే తేడా లేదు, ఎక్కడ చూసినా కోతుల బెడదతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కరీంనగర్ లోని మంకమ్మతోటలో వృద్ధురాలుపై కోతులు దాడి చేశాయి. ఇంటిముందు నిల్చున్న వృద్ధురాలు ఆగమ్మ కొంగుపట్టి ఓ కోతి లాగగా మరో కోతి ఆమెపై దూకి కింద పడేశాయి. పదుల సంఖ్యలో కోతులు ఎగబడ్డాయి. వెంటనే స్థానికులు కర్రలు పట్టుకొని అరుస్తు బెదిరించడంతో కోతులు ఆమెను వదిలిపెట్టాయి. లేకుంటే వృద్ధురాలి ప్రాణం తీసేవి. అటు సైదాపూర్ మండలం కేంద్రంలోని వెంకేపల్లి లో వానర సైన్యం దండు కట్టి ఘర్షణ పడ్డాయి. రెండు గ్రూపులుగా విడిపోయిన కోతులు పరస్పరం ఘర్షణ పడి గ్రామస్తులను భయాందోళనకు గురిచేశాయి. దారిలోనే కిష్కిందకాండల వానర సైన్యం ఘర్షణ పడడంతో దాదాపు రెండు గంటల పాటు రాకపోక నిలిచిపోయాయి. కోతుల బెడదతో వేగలేక పోతున్నామని, అధికారులు కోతులు నివారించే చర్యలు చేపట్టాలని జనం కోరుతున్నారు.

# ఎస్సీ హాస్టల్ విద్యార్థుల అందోలన

కల్వకుర్తి

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మోడల్ కాలేజ్ ఎస్సీ హాస్టల్ లో విద్యార్థుల నిరసనకు దిగారు, మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని హాస్టల్ విద్యార్థులు హాస్టల్ ముందు ఆందోళన చేపట్టారు. హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్ శ్రీశైలం విద్యార్థుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతాడని శ్రీశైలం ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థులు ధర్నాకు దిగారు. హాస్టల్ వార్డెన్ కూడా సమయపాలన పాటించకపోవడంతో వర్కర్ల పనితీరు ఘోరంగా మారిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి మెనూ ప్రకారం భోజనం అందేటట్లు చూడాలని విద్యార్థులు కోరారు.

# అందుబాటులోకి తార్నాక జంక్షన్

తార్నాకగత 8 సంవత్సరాలుగా మూసి ఉన్న తార్నాక జంక్షన్ మళ్లీ వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది. తార్నాక జంక్షన్ సిగ్నల్ ను ట్రాఫిక్ సిటీ పోలీసులు రీ ఓపెన్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లాలాపేట్ వైపు వాహనాలు నేరుగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఏప్రిల్ 18 (నేటి) నుంచి మే 2 వరకు ట్రయల్ రన్ ను నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు నిర్వహించనున్నారు....

# ఆర్ ఎస్ బ్రదర్స్ షో రూమ్ ను ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

విజయవాడవిజయవాడ బీసెంట్ రోడ్ లో నూతనం గా ఏర్పాటు చేసిన ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ ప్రారంభోత్సవం జరిగింది. ×ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఎంపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారస్తులకు అండగా ఉంటుంది వ్యాపారాలు బాగా జరిగితే ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ×ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# భారీగా పెరుగుతున్న కాస్ట్ ఆఫ్ లివింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 18,

ప్రాథమిక విద్య పూర్తి అయిన తర్వాత ఉన్నత విద్యా కోసం చాలామంది విద్యార్థులు పట్టణాలకు లేదా నగరాలకు వెళుతూ ఉంటారు. పట్టణాల్లో చదువు పూర్తి చేసుకున్న వారు ఉపాధి కోసం నగరాలకు వెళుతూ ఉంటారు. తెలంగాణలో ఏ మూలనో ఉన్న వారు సైతం హైదరాబాదులో జీవించాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు. ఎందుకంటే హైదరాబాదులో ఏదో ఒక పని చేసుకుంటూ ఉపాధి పొందవచ్చని.. అలాగే డబ్బు బాగా సంపాదించవచ్చని అనుకుంటారు. అయితే ప్రస్తుత కాలంలో జీతాలతో పాటు.. ఖర్చులు కూడా బాగానే పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటి అద్దె విషయంలో తడిసి మోపెడ అవుతుందని ఇక్కడకి వలస వచ్చిన వారు చెబుతున్నారు. వచ్చే జీవితంలో సగం వరకు ఇంటి అద్దె చెల్లించడానికి సరిపోతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం అద్దె రేట్లు హైదరాబాదులో ఎలా ఉన్నాయో చూద్దాం..ఇటీవల ఇన్ఫో మెన్స్ ఆన్లైన్ మీడియా స్టార్ టాప్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ ఓ సర్వే నిర్వహించింది. హైదరాబాదులో లివింగ్ కాస్ట్ ఎలా ఉంది? అనే దానిపై రీసెర్చ్ చేసి వివరాలను బయటపెట్టింది. ఈ పరిశోధనలో భాగంగా మొత్తం దేశవ్యాప్తంగా 10 ప్రధాన నగరాలను ఎంచుకుంది. ఇందులో ముంబై రూము 35, 887 తో మొదటి స్థానంలో ఉండగా.. జైపూర్ 27,813 తో చివరి స్థానంలో నిలిచింది. హైదరాబాదు ఆరవ స్థానంలో నిలిచింది. హైదరాబాదులో జీవించాలంటే నెలకు కనీసం 30 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇందులో ప్రధానంగా అద్దె ఇంటికి రూ. 8, 000 చెల్లించాల్సిందే. ఇది కూడా సింగిల్ రూమ్ మాత్రమే. కాస్త ఫ్లెక్సిబుల్ రూమ్ కావాలంటే కనీసం రూపం 15 వేల వరకు అవుతుంది. ఇక కిరాణా ఖర్చులు, రవాణా ఖర్చులు, నిత్యవసరాలు, అదనపు ఖర్చులు కలిపి మొత్తం 31,000 అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇక పిల్లల స్కూల్ ఫీజులు తోపాటు వైద్య ఖర్చులు అదనంగా భరించాల్సి వస్తుంది. ప్రస్తుతం సామాన్యులు వీటితోనే సతమతమవుతున్నారు. సినిమా లేదా ఇతర వ్యసనాలు ఉంటే మాత్రం ఈ ఖర్చుల్లో కొన్ని మాయం అవుతుంటాయి. ఎందుకంటే ఫ్యామిలీతో కలిసి సినిమాకు వెళ్లాలంటే కనీసం రూ. 1500 వరకు అవుతుంది. సామాన్యులు నెలకు ఒక్కసారి సినిమాకు వెళ్లిన కనీసం రూ. 2,000 వరకు చెల్లించాల్సిందే. ఇక పార్కులు లేదా ఫంక్షన్ల లాంటి కార్యక్రమాలకు మరింత ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అయితే కొందరు వచ్చిన ఆదాయం సరిపోకపోవడంతో అదనంగా అప్పులు చేయాల్సి వస్తుంది. ఇలా బ్యాంకు నుంచి కూడా రుణాలు తీసుకొని జీవితాన్ని గడుపుతున్నారు. అయితే మిగతా ప్రదేశాల్లో కంటే హైదరాబాదులో అన్ని ధరలు పెరిగిపోయాయి. దీంతో సగటు మానవుడు ఇక్కడ జీవించాలంటే కనీసం రూ. 50వేల ఆదాయం వస్తూ ఉండాలి. కానీ చాలామందికి ఆ పరిస్థితి లేదు. ఒకవేళ అంత జీతం వచ్చినా అదనపు అనారోగ్యాలు వచ్చే అవకాశాలు ఉంటున్నాయి. అయితే ఖర్చులను తగ్గించుకొని ప్రయత్నం చేస్తేనే ఆదాయం సరిపోయే అవకాశం ఉంటుందని కొందరు నిపుణులు తెలుపుతున్నారు.

==========================లీలీ

# సింగరేణి కొత్త చరిత్ర

హైదరాబాద్, ఏప్రిల్ 18,

ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభమైంది. 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి సంస్థ అడుగుపెట్టింది. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగుపెట్ట?నట్లు అయింది. ఇదోక ఒక చరిత్రాత్మక ఘట్టంగా అధికారులు పేర్కొన్నారు. 2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించింది. అన్ని రకాల అనుమతులు సాధించినప్పటికీ? తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. ఇటీవలే కాలంలో ప్రభుత్వం ఈ తవ్వకాల విషయంలో మరింత దృష్టి పెట్టడంతో లైన్ క్లియర్ అయిపోయింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అధికారులు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపారు. గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది. సింగరేణి సంస్థ చరిత్రలో మొదటిసారి బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దాదాపు 136 ఏళ్లుగా తవ్వకాలు సాగిస్తూ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న తెలంగాణ సింగరేణి? రాష్ట్రం బయట ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకులో తవ్వకాలు ప్రారంభించి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేసిందని పేర్కొన్నారు. సింగరేణి కోసం ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవ వల్లే తొలిసారి దేశంలోని ఇతర రాష్ట్రంలోనూ బొగ్గు గనిని ప్రారంభించడం సాధ్యమైందని వ్యాఖ్యానించారు. ఇది మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఒడిశాలోని అంగుల్ జిల్లాలోని నైనీ గని ప్రారంభించడం ద్వారా సింగరేణి కొత్త శకానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు. నైనీ బొగ్గు గనులకు అన్ని అనుమతులు సాధించి అందులో తవ్వకాలు ప్రారంభించిన చారిత్రక ఘట్టం సాకారం కావడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణకు మణిమకుటంగా, వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధానంగా నిలుస్తున్న సింగరేణి సంస్థ అభివృద్ధికి? విస్తరణకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి? సింగరేణి సంస్థకు అభినందనలు తెలియజేశారు.

=======

# అర్ధరాత్రి వేళలో నంద్యాల టౌన్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ

## నంద్యాల పట్టణంలో నైట్ బీట్ లను,పోలీసు వారి పనితీరును పరిశీలన




నంద్యాల

నేర నివారణ శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రాత్రి గస్తీ విధులలో భాగంగా పోలీసులు నిర్వహిస్తున్న పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా నైట్ బీట్ సిబ్బందికి మరియు చెకింగ్ అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. రాత్రి గస్తీలలో సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై కదలికలపై నిఘా ఉంచాలి. పోలీసు అధికారులు స్టేషన్ పరిధిలోని నేరచరిత్ర గలవారిపై, అనుమానితుల వివరాలు వారి అడ్రస్ ఫోన్ నంబర్స్ తో సహ బీట్ బుక్ లలో పొందుపరచాలని సూచించారు. నైట్ బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టార్చిలైట్ మరియు లాఠీని కల్గిఉండాలని తెలియజేశారు. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు కృషి చెయ్యాలని,రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై ప్రత్యక దృషి ఉంచి వారి వేలిముద్రలు తనిఖీ చెయ్యలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవని,రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలి. పట్టణ మరియు గ్రామ శివారు ప్రాంతాలలో గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ,అసాంఘిక కార్యకలపాలను అడ్డుకట్టవేసేందుకు చర్యలు చేపట్టారు. విశ్రాంతి లేకుండా డ్రైవర్లు వాహనాలు నడుపుతుండడంతో నిద్రమత్తులో అధిక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. కావున తెల్లవారుజామున ( 3 నుండి 5 గంటల మధ్య) జిల్లా సరిహద్దుల నుండి జిల్లాలోకి ప్రవేశించే హెవీ వెహికల్ డ్రైవర్లకు “స్టాప్ అండ్ వాష్” (వాహనాలు ఆపి డ్రైవర్లు నీటితో ముఖం కడుక్కునే) కార్యక్రమాన్ని కొనసాగించాలి.

జిల్లాలోని రద్దీ , ప్రధానమైన , ముఖ్యమైన, సమస్యాత్మకమైన నేరాలు జరుగే ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘాను ఏర్పాటు చెయ్యాలని అన్నారు.

# వైద్య సాయం కోసం ఎదురుచూస్తున్న చిన్నారి హారిక”

## అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా

నల్గొండ

నల్లగొండ జిల్లా పరిధిలోని నాగార్జునసాగర్ లోని నందికొండ మున్సిపాలిటీలో.. చిన్నారి హారిక వేదనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నందికొండ మున్సిపాలిటీకి సిద్వంతి కి రెండేళ్ల క్రితం భర్త చనిపోయారు. ఈ క్రమంలో పుట్టింటిలోనే ఉంటుంది. కూతురు హారిక ఇంటిముందు ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. అప్పట్లో నాగార్జునసాగర్ లోని కమలానే గురు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. రెండో డోస్ కుక్క అటు టీకా వేసిన తర్వాత.. వారం రోజుల పాటు తీవ్ర జ్వరంతో హారిక బాధపడింది. జ్వరం ఉన్నప్పుడే మూడో డోసు టీకా ఇవ్వడం.. జ్వరం ఎంతకీ తగ్గకపోవడంతో హైదరాబాద్ లోని ఫీవర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ట్రీట్మెంట్ తీసుకుంటున్న సమయంలోనే చిన్నారి హారిక కాళ్లు చేతులు స్పర్శ కోల్పోయాయి. అటు నుంచి నీలోఫర్ ఆసుపత్రికి పంపారు. ఆ సమయంలోనే పూర్తిగా కాళ్లు చేతులు పడిపోయాయి. అయినప్పటికీ పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో కుమార్తె వైద్యం కోసం లక్షల ఖర్చు చేసినప్పటికీ.. చిన్నారి ఇంతవరకు ఉలుకు పలుకు లేకుండా ఉంటుంది. కనీసం ఆకలైన అడగలేని స్థితిలో చిన్నారి హారిక ఉంది. భర్త చనిపోవడం.. ఉన్న ఆస్తులమ్మి చిన్నారి వైద్యం చేయించడంతో.. ఇప్పుడు తల్లి సిద్వంతి పరిస్థితి దయనీయంగా మారింది. కుటుంబ పోషణ కోసం.. కూతురుని వదిలి బయట ఏ పని చేసే పరిస్థితి లేదు. ఈ క్రమంలో.. తమ దయనీయ పరిస్థితిని చూసి.. ప్రభుత్వం స్పందించి.. తమ కూతురుకు వైద్య సాయం అందించాలని.. తమకు ప్రభుత్వం అండగా నిలబడాలని తల్లి సిద్వంతి వేడుకుంటుంది. చిన్నారి హారికను ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించి.. బాలికకు మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ డైరెక్టర్ బీరప్పను ఆదేశించారు.

# బహదూర్ పల్లి లో తాగుబోతుల హల్ చల్

మేడ్చల్

దుండిగల్ పోలీసు పరిధిలోని బహదూర్ పల్లిలో తాగుబోతులు హల్ చల్ చేసారు. శుక్రవారం తెల్లవారు జామున 5 గంటలకు అయోధ్య విల్లాల్లోకి చొరబడి కారు అద్దాలు ధ్వంసం చేసారు. అడ్డు వచ్చిన మహిళలను,స్థానికుల పై బూతు పురాణం లంకించుకున్నారు. అడ్డుకున్న సెక్యూరిటీ గార్డు ను చితకబాది,ఇష్టాను సారంగా పిడి గుద్దులు గుద్ది కాళ్లతో తన్ని పరారైయారు. సూరారం కాలనీకి చెందిన మన్నే బాలేష్, వారాల నర్సింహ వారసులు అజయ్, నితిన్, లాలూ, తిరుమలేష్ గా గుర్తించారు. సీసీ ఫుటేజీ ని దుండిగల్ పోలీస్ లు పరిశీలించారు. ఘటనతో మహిళలు, కాలనీ వాసులు భయాందోళనలో వున్నారు. డ్రగ్స్ తీసుకొని హల్చేల్ చేసినట్లు బాధితులు ఆరోపించారు. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ స్థానికులు డిమాండ్ చేసారు. సెక్యూరిటీ గార్డుపై కాళ్లతో తన్ని ఇష్టానుసారంగా పిడిగుద్దులు గుద్దడంతో నేపాల్ కు చెందిన సెక్యూరిటీ గార్డెన్ అసోసియేషన్ సభ్యులు నిరసన వ్యక్తం చేసారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మానకొండూర్

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట ,కొత్తపల్లి ,నుస్తులాపూర్ ,మక్తపల్లి ,బాలయ్య పల్లి ,నల్లగొండ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. గ్రేడ్ ఏ రకానికి రూ. 2320, సాధారణ రకం 2300 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కొనుగోలు సెంటర్కు ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించి తీసుకురావాలని సూచించారు.

# వైద్యులు లేని కార్డియాక్ కేర్ పసెంటర్ పై అధికారులు దాడి..సీజ్

సూర్యాపేట

సూర్యాపేటలో నిబంధనలు బేఖాతర్ చేస్తూ అక్రమంగా నిర్వహిస్తున్న శరత్ కార్డియాక్ కేర్ ఆసుపత్రి పై . తెలంగాణ వైద్య మండలి సభ్యులు దాడులు చేపట్టారు. తనిఖీల్లో క్వాలిఫైడ్ డాక్టర్ పేరిట అనుమతి తీసుకుని టెక్నీషియన్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నట్లు గుర్తించారు.

ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు సూచించడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కోటాచలం సదరు ఆసుపత్రిని సీజ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న శరత్ కార్డియాక్ కేర్ సెంటర్ పై ఫిర్యాదులు రావడంతో తనిఖీలు చేపట్టగా విస్తుపోయే అంశాలు గుర్తించారు. ఆసుపత్రిలో గుండె సంబంధిత వైద్యం అందిస్తామని డాక్టర్. శిరీష పేరిట అనుమతి తీసుకుని, అసలు డాక్టరే లేకుండా ఆసుపత్రి టెక్నీషియన్ వైద్యం అందిస్తున్నట్లు గుర్తించారు. గుండె వైద్యం అందించాలంటే కార్డియాలజి డాక్టర్ అవసరముండగా కేవలం ఎంబిబిఎస్ డాక్టర్ పేరు పెట్టి.. అసలు డాక్టరే లేకుండా ఆసుపత్రిని నడుపుతుండటంతో.. స్థానిక ఐఎంఏ డాక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారుల చేత క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ఉల్లంఘించినందుకు ఆసుపత్రిని సీజ్ చేయించారు. అనధికారికంగా ఆసుపత్రులు నడిపితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# ఒకే రోజు రెండు చోట్ల గంజాయి స్వాధీనం

సికింద్రాబాద్ఒకే రోజు రెండు చోట్ల బారీ స్థాయిలో గంజాయి ని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒక అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్ ను రైల్వే పోలీసులు రిమాండ్ కు తరలించారు. టీజీఏఎన్బీ అధికారులు, ఆర్పీ ఎఫ్ పోలీసులతో కలసి సంయుక్తంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో తనికీలు చేసి అనుమాన స్పదంగా ఉన్న ఒరిస్సాకు చెందిన సమీర్ బిషోయి అదుపులోకి తీసుకొని అతడి నుండి 6.15లక్షల విలువైన 12.3కిలోల గంజయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు సికింద్రాబాద్ జీఆర్పీ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు. ఒడిస్సా నుండి మహారాష్ట్ర లోని దాదర్ కు తరలిస్తున్నట్లు తేలిందని, ప్రధాన నిందితుడు మున్నా నాయక్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. మరొక్క కేసులో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా లింగంపల్లి రైల్వే స్టేషన్ లో కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్ లో తనికీలు చేయగా జనరల్ కోచ్ లో ఎరుపు రంగు బ్యాగ్ అనుమానాస్పద స్థితిలో కనిపించిందని హైదరాబాద్ జీఆర్పీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# పేదవాడి కన్నీటిని తుడవటానికే భూభారతి చట్టం

## - పార్ట్ - బీ లో ఏడు లక్షల ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం: రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.



వెంకటాపూర్/ ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 (భారత శక్తి) : కొత్త ఆర్ ఓ ఆర్ భూభారతి చట్టం పేదవాడి కన్నీటిని తోడవడానికే ఈ చట్టాన్ని రూపొందించామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రెటరీ సి సిఎల్ ఏ రెవెన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్ట్ – బి లో పెట్టిన 18 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి లో 6 నుంచి 7 లక్షల ఎకరాల వ్యవసాయ భూములకు భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి ఇంకా జ్ఞానోదయం కావడం లేదన్నారు.గతంలో 2020– ధరణి చట్టాన్ని తీసుకువస్తే దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025– భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు దాక్యుమెంట్లు లేని అబాది ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు దాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఏ కార్యాలయాను అనుసంధానించే టోల్ ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు.గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. 2020 ధరణి చట్టంలో సాదా బైనమ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదా బైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తు లో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు.గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు.ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అన్నారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందనీ, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం చూపాలన్నారు. రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహలకు లోను కావద్ధని అన్నారు.రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు.చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు.తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం.రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం.

::పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం::

పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు.గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. కాస్తూలో ఉన్న నిజమైన రైతులకు భూమి హక్కు పత్రాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నదని, భూమి రైతుకు ఆదాయం బలమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా పండించిన సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం రూపంలో తిరిగి ప్రజలకే ఉచితంగా అందిస్తున్నదని అన్నారు. ధరణి పేరుతో గత పాలకులు రైతులను దగా చేశారని, అధికారులను బెదిరించి గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా వందల ఎకరాల భూములు వారి పేరు మీద నమోదు చేసుకొని కోట్లాది రూపాయల రైతుబంధు దిగమింగారిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడేందుకే ప్రభుత్వం నూతన చట్టాన్ని తెచ్చిందని, నూతన చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు.

ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు

మాట్లాడుతూ భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని అన్నారు. ఈ చట్టంపై అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్ లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని వివరించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా , ఏ భూమి పై కాస్తు లో ఉన్నారో , వారి ఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు.మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానంలో అన్నింటిని అమలు చేస్తున్నామని, ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఎన్ ఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని, గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు గురి చేశారు అని, దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పాపం తగిలే గత ప్రభుత్వం ఓటమి పాలైందని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు రైతులను ఎవరికి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. 2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో 14 రకాల వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు.భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా స్థానిక తహసిల్దార్, ఆర్డీవో , జిల్లా కలెక్టర్ అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు.భూభారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధ గా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరూ కూడా మధ్యవర్తులతో దళారులతో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్ డి ఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సా%శీ%స్కృతిక కళాకారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తూ మానవవిమోచన క్రయదనమే “గుడ్ ఫ్రైడే ‘

## బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్ 18: సూర్యాపేట పట్టణ కేంద్రం లోని 4వ వార్డు బేతెస్థ ప్రార్ధన మందిరంలో ఘనంగా గుడ్ ఫ్రైడే సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ ఫౌండర్ మరియు అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ క్రైస్తవ ప్రజలకు, భక్తులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా 90 శాతం ప్రజలు ఆరాధిస్తున్న దేవుడు యేసు క్రీస్తూ అనీ, శిలువలో ప్రేమ ను గూర్చి ప్రపంచానికి బోధించారన్నారు. గుడ్ ఫ్రైడే అనగా క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి కొండ వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకొనే క్రైస్తవమత విశ్వాసకులకి, ప్రపంచ మానవాళికి గొప్ప రక్షణ దినమని, ఈ పవిత్ర వారం సమయంలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున యేసు క్రీస్తూ మానవాళి పాపములు క్షమించబడుట కొరకు తన్ను తాను శిలువ మరణం కొరకు తన ప్రాణంను అర్పించుకొన్నాడనీ తరచుగా పాసోవర్ పై యూదుల అభిప్రాయంతో సరిగ్గా సరిపోలుతుందనీ దీనిని హోలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే లేదా గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలువబడుతుందనీ, క్రీస్తు సువార్తల ఆధారంగా క్రీస్తును శిలువ వెయ్యటం శుక్రవారమే జరిగిందనీ. రెండు వేర్వేరు సమూహాలచే గుడ్ ఫ్రైడే యొక్క సంవత్సరం క్రీ.శ.33 గా అంచనా వెయ్యబడిందన్నారు. వాస్తవానికి బైబిలికల్, జూలియన్ క్యాలెండర్ల మధ్య ఉన్న వ్యత్యాసాలు, చంద్రవంక ద్వారా ఐజాక్ న్యూటన్ అనే ఖగోలా శాస్త్ర వేత్తచే క్రీ.శ.34 గాచెప్పబడిందనీ మూడవ విధానం ఏంటంటే,శిలువ వేసినప్పుడు చంద్రుని కాంతి తగ్గిపోయి చీకటి అవ్వటం,అదే తేదీన అనగా శుక్రవారం ఏప్రిల్ 3, సా.శ. 33 న గ్రహణం ఏర్పడటం

(2:20 చట్టాలలో “మూన్ ఆఫ్ బ్లడ్” పై అపోస్తిల్ పీటర్ యొక్క సూచనతో సంబంధం కలిగి ఉంటుందని ) ఈ ఆధారంగా చెప్పబడిన ఒక పూర్తి వైవిధ్యమైన ఖగోళపరమైన విధానం సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించారు అనీ , సైన్ట్ ఫిక్ గా మరియు బైబిలికల్ గా ఋజువు చేయబడిందని,తిరిగి మూడో రోజు సమాధి నుంచి యేసు క్రీస్తూ లేచాడనీ. ఆయన పొరుగువారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో యడవెల్లి యేసుపాదం, ఆదిమూళ్ళ బాబు, మామిడి కిరణ్, పేతురు, జానయ్య, సురేష్, వెంకన్న, అంజి, పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు ఎమ్మెల్యే వీక్ వెంకటస్వామికి రుణపడి ఉంటాం: వాకర్స్ అసోసియేషన్

మందమర్రి టౌన్ ఏప్రిల్ 18 (భారత శక్తి): మందమరి పట్టణం బస్టాండ్ ఏరియాలో గురువారం మినీ ట్యాంక్ బండ్ పైన సీసీ కెమెరాల ను అమర్చడం తో పాటు గతంలో ట్యాంక్ బండ్ ని సందర్శించి ట్యాంక్ బండ్ పై ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి వెంటనే స్థానిక మున్సిపల్ కమిషనర్ రాజలింగు ఆదేశాలు ఇవ్వడం తో వాకార్స్ కు అడ్డంగా ఉన్నా పెద్ద పెద్ద తుమ్మ చెట్లను దాదాపు ఒక వారం రోజుల పాటు జేసీబీ ట్రాక్టర్ల తో పాటు ట్యాంక్ బండ్ చుట్టూ ఉన్న పెద్ద పెద్ద తుమ్మ చెట్లను తొలగించి శుభ్రం చేయడం జరిగింది.. మహిళకు ఎలాంటి ఇబ్బందులు జరగాకుండా పోలీసు సెక్యూరిటీ నీ ఏర్పాటు చేయడం జరిగింది.దానితో పాటు పెద్దమొత్తంలో ట్యాంక్ బండ్ చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది..అడగగానే అతి తక్కువ సమయంలో పెద్ద మనుసుతో పైన తెలిపిన పనులు చేపించిన చెన్నూరు శాసన సభ్యులు డాక్టర్ వివేక్ వెంకట స్వామి



పెద్ద పల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ కు వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండి సదానందం యాదవ్ కమిటీ సభ్యులందరు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కు ఎన్నికలు జరిపించాలని హైకోర్టుకెక్కిన న్యాయవాదులు

## -ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి, రాజ్యాంగాన్ని కాపాడండి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్ 18:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ అసోసియేషన్ గొడవ చివరకు తెలంగాణ హైకోర్టు మెట్లు ఎక్కే పరిస్థితులు ఏర్పడ్డాయి. హుజూర్ నగర్ బార్ సోసియేషన్ లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన మరియు రాజ్యాంగాన్ని కాపాడవలసిన న్యాయవాదులు కొంతమంది రాచరికపు విధానంతో రాజ్యాంగాన్ని పరిహాసిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని వెంటనే బార్ అసోసియేషన్ కు ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో న్యాయవాదులు జక్కుల వీరయ్య , భూక్య నాగేశ్వరరావు( బి ఎన్ ఆర్) పల్లి అలెగ్జాండర్, కుక్కడపు సైదులు ఏప్రిల్ 10న తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా 16న హైకోర్టు స్వీకరించి విచారణ జరిపింది. ప్రతివాదులుగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ లీగల్ అఫైర్స్ లెగిసిటివ్ అఫైర్స్ అండ్ జ్యుడీషియల్ లా డిపార్ట్మెంట్ భారసోసియేషన్ ఆఫ్ హుజూర్నగర్ ప్రెసిడెంట్ సాముల రామిరెడ్డి వైస్ ప్రెసిడెంట్ జక్కుల నాగేశ్వరరావు లను చేర్చారు. ప్రతివాదులు సమయం కోరడంతో తదుపరి విచారణ ఏప్రిల్ 24 కు వాయిదా వేయడం జరిగింది. ఫిర్యాదు దారులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ బార్ కౌన్సిల్ వారు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లు ఎన్నికలు జరపాలని 2025 ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని నోటిఫికేషన్ తో పాటు ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదల చేశారన్నారు. దాదాపుగా తెలంగాణలోని అన్ని బార్ అసోసియేషన్లు ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసి ఎన్నికలు కూడా జరిపించగా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ మాత్రం కనీసం ఎన్నికల షెడ్యూల్ ను, ఎన్నికల అధికారులను కూడా నియమించలేదని ఈ విషయంలో బార్ అసోసియేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపించాలని 25 మంది న్యాయవాదులు, హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులకు, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.అయినా ఏమాత్రం లెక్కచేయకుండా వారికి వారే స్వతహగా తీర్మానాన్ని చేసి అందులో జనరల్ బాడీ సమావేశం నిర్వహించినట్లు, హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ మొత్తం 83 మంది సభ్యులకు గాను 60 మంది ప్రస్తుత అధ్యక్షులకు మద్దతు ప్రకటించినట్లు, 15 మంది కార్యవర్గానికి గాను పదిమంది మద్దతు ప్రకటించినట్లు సంతకాలు సేకరించి అప్రజాస్వామీక పద్ధతిలో సాముల రామిరెడ్డి ని ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు ప్రకటించినారని ప్రజాస్వామ్య వ్యవస్థలోబార్ అసోసియేషన్ మొత్తం 83 మంది సభ్యులకు 60 మంది, కార్యవర్గ సభ్యులకు 15 మందికి 10 మంది మద్దతు తెలిపితే ఏకగ్రీవం అవుతుందా, ఏ ఒక్కరికి ఇష్టం ఉన్నా లేకున్నా ఎన్నికలు జరిపించాలన్నారు.కానీ అదే రోజు సాముల రామిరెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పత్రికా ప్రకటన కూడా జారీ చేసినారని, అదేవిధంగా బార్ అసోసియేషన్ లోనే మిగతా పోస్టులకు ఎవరైనా పోటీ చేయదలచుకుంటే ఆ పేర్లను ప్రతి న్యాయవాదికి సమర్పించాలని బార్ అసోసియేషన్ గ్రూపులో పెట్టడం జరిగిందన్నారు అందుకే బార్ అసోసియేషన్ కు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బార్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయంలో బార్ కౌన్సిల్ వారిని వివరణ కోరినారని అయినా ఆ తదుపరి చర్యలకు బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ చర్యలు చేపట్టకపోవడంతో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కూడా ఫిర్యాదు చేశామని అయినను బార్ అసోసియేషన్ హుజూర్ నగర్ కు ఎన్నికలు నిర్వహించకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని, న్యాయాన్ని ధర్మాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన న్యాయవాదులే ఈ రకమైన చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని వెంటనే హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశామని తెలిపారు.ఇప్పటికైనా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని, లేనిపక్షంలో న్యాయవాదుల హక్కులను కాపాడుకోవడానికి న్యాయపోరాటంతో పాటు అన్ని రకాల పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని, కొంతమంది న్యాయవాదులు న్యాయవ్యవస్థను, బార్ కౌన్సిల్ ను అపహాస్యం చేసే విధంగా వ్యాఖ్యానాలు చేస్తున్నారని వెంటనే ఆ పద్ధతులు మానుకోవాలని, అదేవిధంగా హక్కుల కోసం పోరాటం చేసే తమలాంటి వారికి మద్దతునిచ్చే న్యాయవాదులను డైరెక్ట్ గా, ఇన్ డైరెక్ట్ గా బెదిరిస్తున్నారని ఇటువంటి పద్ధతులు మానుకొని వెంటనే హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కు ప్రజాస్వామ్య పద్ధతి లో ఎన్నికలు నిర్వహించాలని న్యాయవాదులుజక్కుల వీరయ్య,భూక్యా నాగేశ్వరరావు( బి ఎన్ ఆర్) అలెగ్జాండర్,కొక్కడపు సైదులు, నల్లమారు గోపీధర్ తదితరులు డిమాండ్ చేస్తూ శుక్రవారం ప్రకటన జారీ చేశారు.

# మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో అన్ని అక్రమాలే

## -చట్ట విరుద్ధమైన పనులు... ప్రభుత్వ పట్టింపేది

## -రూ 226కోట్ల జరగని పనులకు బిల్లుల చెల్లింపులు

## కాంట్రాక్టర్లు, అధికారుల కుమ్మక్కు

## -విచారణ చేపట్టాలని సిఎం, ఇరిగేషన్ మంత్రి, కేంద్రమంత్రికి పిర్యాదు

## -సందర్శనలో మండిపడ్డ మాజీ మేయర్ సునీల్ రావు






కరీంనగర్, ఏప్రిల్ 18(భారత శక్తి):కరీంనగర్ నగరంలో శుక్రవారం నూతనంగా నిర్మాణం చేస్తున్న మానేరు రివర్ ఫ్రంట్ తో పాటు తీగలవంతెనను బీజేపి జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు. నత్తనడకన, నాణ్యత లోపంతో కొనసాగుతున్న మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను, కేబుల్ బ్రిడ్జ్ ని తనిఖీ చేసి పరిశీలించారు. గత ప్రభుత్వం లో 546 కోట్ల తో మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి, 226 కోట్ల రూపాయల పనులు చేసి బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు. నత్తనడకన సాగుతున్న పనులను మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అసంతృప్తిని వ్యక్తం చేస్తూ మానేరు రివర్ ఫ్రంట్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలు, అవకతవకలు, ఏజెన్సీ కాంట్రాక్టర్ కు చెల్లించిన బిల్లుల పై పూర్తి స్థాయి విచారణ చేసి బాధ్యుల పై కఠిణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లకు ఫిర్యాదు చేశారు. ఈ సంధర్బంగా మాజీ మేయర్ మానేరు రివర్ ఫ్రంట్ పనుల వద్ద మీడియాతో ఆయన మాట్లాడుతూ గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కరీంనగర్ నగరానికి పర్యటక శోభ తెవాలని ఆలోచన చేసి 196 కోట్ల రూపాయలతో తీగలవంతెన నిర్మాణం చేసిందని, అది ప్రస్తుతం చాలా అద్వానంగా మారిందని అన్నారు. రాత్రి సమయంలో కేబుల్ బ్రిడ్జ్ ప్రాంతంకు ఎవ్వరు వెల్లలేని పరిస్థితి ఉందని దుయ్యబట్టారు. సరైన రోడ్డు, లైటింగ్ వ్యవస్థ లెక కేబుల్ బ్రిడ్జ చీకట్లతో ప్రజలకు దర్శనమిస్తూ అదోగతి పాలైందన్నారు.మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణం చేయాలని గత ప్రభుత్వం జివో నెంబర్ 215, 296 రెండు జీవోల ద్వారా 546 కోట్ల రూపాయల రెండు దఫాలుగా కేటాయించి నిర్మాణం పనులు ప్రారంభించారని, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో జరుగుతున్న మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులు 100 కోట్లు టూరిజం శాఖకు, 446 కోట్లు ఇరిగేషన్ శాఖకు కేటాయించిందన్నారు. ఈ పనులు నాణ్యత లోపంతో నత్తనడకన సాగుతున్నాయని మండిపడ్డారు. చేసిన నిర్మాణం పనులకు 16 ధఫాలుగా 220 కోట్ల రూపాయలు ఏజెన్సీ కాంట్రాక్టర్ బిల్లులు తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అభివృద్ధి పన్నుల్లో రెండు ప్రొటెక్షన్ వాల్స్ కట్టి... పూర్తి స్థాయి లో బండరాళ్ళు తొలగించకుండ... కొంత మేర తొలగించిన బండరాళ్ళకు 30 కోట్ల బిల్లువేసి చెల్లింపులు చేస్కోవడం ఏంటని ప్రశ్నించారు.ఎస్టిమేషన్, టెండర్ నిబంధన ప్రకారం తొలగించిన బండరాళ్ళను సుదూర ప్రాంతంలో వేయాలని నిబంధనలు ఉన్నా అవి పాటించకుండా క్రషర్, రిబిట్ మెంట్, డస్టుగా మార్చి అక్రమంగా వాడుకోవడం జరిగిందని ఆరోపించారు. వాగకుకట్ట నిర్మాణం లో పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తెచ్చి కట్టలు పోశారని తెలిపారు. డ్యాంలో మట్టి తవ్వకూడదని నిబంధనలు ఉన్న కాంట్రాక్టర్ డ్యాంలో మట్టిని తవ్వి,ఇరు ప్రక్కల కట్టలు పోసి 55 కోట్ల రూపాయల బిల్లులు తీసుకున్నారని చెపారు.ఇష్టా రాజ్యంగా అక్కమాలు, అవకతవకలకు అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై బిల్లులు తీసుకోవడం జరిగిందని ఆరోపించారు. 546 కోట్ల రూపాయలు, ప్రజలు పన్నుల రూపేనా ప్రభుత్వానికి చెల్లించిన డబ్బు నుండి ఈ ప్రాజెక్టుకు నిధులు విడుదల అయినాయని తెలిపారు.. మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల్లో జరుగుతున్న అక్రమాలు, అవకతవకల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తకుమార్ రెడ్డిలు విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరం నుండి వచ్చే ప్రధాన డ్రైనేజీలు మానేరు రివర్ ఫ్రంట్ కట్టే ప్రదేశంలోనే కలుస్తాయని, ఈ ప్రదేశంలో డ్రైనేజీ నిర్మాణమే చేయకపోవడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక డ్రైనేజీ కట్టి, ఎస్టీపి ఏర్పాటు చేయాలనే ఆలోచన ఎవ్వరికి లేదని... అది మేము ప్రతిపాదించినదే అన్నారు. 74 కోట్లతో టెండర్ చేసినప్పటికి ఒక మీటరు కూడ డ్రైనేజీ నిర్మాణం పనులు చేయలేదని మండి పడ్డారు.నేరుగా డ్రైనేజీలను మానేరులో కలిపేస్తున్నారని.... అది పూర్తి గా ఎన్జీటి నిబంధనలకు పూర్తి వ్యతిరేకం అన్నారు.. మల్లీ చెక్ డ్యాం వద్ద చెక్ డ్యాం కం బ్యారేజ్ ను 59 కోట్ల రూపాయల తో నిర్మాణం చేస్తుండటం విడ్డూరం అన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి చెందింతే ఈ ప్రాంతం సుందరంగా మారుతుందని అర చేతిలో వైకుంఠం చూపించి.... తీరా నిర్మాణం ఏమి లేదని, ప్రజలు అవన్ని నమ్మి మోస పోయారని గుర్తు చేశారు. నాణ్యత లోపంతో చేసిన పనులకు మానేరు నుండి నీరు వదులుతే.... పోసిన మట్టి కొట్టుకు పోవడమే కాకుండా, కట్టే కట్టడాలు కూడ కొట్టుకు పోవడం జరుగుతుందని తెలిపారు. ఇవన్ని అధికారులు, నిపుణులు ఎందుకు ఆలోచన చేయలేదని ... ఎలాంటి ప్రొడక్షన్ లేకుండ రివర్ ఫ్రంట్ పనులు ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. వీటన్నిటికి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి చోట ఎస్టిమేషన్ తయారు మొదలు కొని పనులు జరిపే విధం వరకు ప్రతి చోట ఉల్లంగనే అన్నారు.

కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులు జరుపుతుండటం దాలా దారుణం. కరీంనగర్ నగరానికి తలమానికని, మానేరు రివర్ ఫ్రంట్ పనులు చూస్తే తలకుమించిన భారంగా మారిందని మండి పడ్డారు. కరీంనగర్ నగర ప్రజలకు పర్యాటక ప్రాజెక్టు అవసరం.... మంచి మానేరు రివర్ ఫ్రంట్ కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారు. మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులు అలా జరగడం లేదని అన్నారు. ప్రజలు ప్రస్తుతం తీగల వంతెనకు వచ్చే పరిస్తితి లేదని అన్నారు. 220 కోట్లు ఖర్చు అయినా మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి లో మార్పు లేదని అన్నారు. మ్యూజిక్ ఫౌంటెన్ కడుతామని దాన్ని నిర్వీయ్యం చేశారు. అవకతవకలు, చట్ట విరుద్ధ పనులు, అక్రమాలు, నిబంధనలకు విరుద్ధమైన పనులు జరుగుతున్న ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బండ రమణ రెడ్డి, ప్రసాద్, ప్రవీణ్, వంగల పవన్, కొలగాని శ్రీనివాస్, చంద్రమౌళి నాయకులు పాల్గొన్నారు.

# శుక్రవారం పిడుగు పాటుతో 40 గొర్రెల మృత్యువాత

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఏప్రియల్ 18: శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన పిడుగుపాటుకు 40 గొర్రెలు మృతి చెందాయి. ఇస్రాజివాడి గ్రామానికి చెందిన కడారి దేవయ్య రోజు లాగానే శుక్రవారం గొర్రెలను మేతకు తీసుకు వెళ్ళగా ఉరుములు మెరుపులతో కూడిన పిడుగులు గొర్రెల మందపై పడడంతో 40 కి పైగా గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందినట్లు బాధితుడు తెలిపాడు. దీంతో బాధితునికి సుమారు 5 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధితుడు కడారి దేవయ్య, గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం



బాధితున్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# కుళ్లిన పండ్లు.. పాడైన సలాడ్.. వాటితోనే ఫ్రూట్ జ్యూస్

హైదరాబాద్, ఏప్రిల్ 18: జ్యూస్ ఆరోగ్యకర పానీయం.. యాంటీ ఆక్సిడెంట్లు, మైక్రోన్యూట్రియెంట్లు, పాలీఫెనాల్స్, అంథోసైనిన్‌లు అధికంగా ఉండటం వలన ఇది ఆరోగ్యకమైన పానీ యంగా పరిగణించబడుతుంది. ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలున్న ఈ జ్యూస్‌లను చాలా మంది రోడ్ల వెంట ఉండే జ్యూస్ బండ్ల దగ్గర, కాలనీల్లో జ్యూస్ సెంటర్ల వద్ద ఇష్టంగా తీసుకుంటుంటారు. దీనిని అసరాగా చేసుకుంటున్న కొందరు జ్యూస్ సెంటర్ల నిర్వాహకులు డబ్బులు దండుకోవడమే లక్ష్యంగా ఆర్యోగ ప్రమాణాలకు తిలోదకాలిస్తున్నారు. అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించి అపరిశుభ్రమైన వాతావరణం, కుళ్లిన పండ్లతో జ్యూస్‌లు సిద్ధం చేస్తున్నారు. జ్యూస్‌లో వినియోగించే పాలు, ఐస్‌లు ప్రమాదకరంగా ఉంటున్నాయి.

ఆమీర్‌పేట కేంద్రంగా పలు జ్యూస్ సెంటర్లపై ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించగా కళ్లు చెదిరే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఏ ఒక్క సెంటర్ నిర్వాహకులు పరిశుభ్రత లేకుండా జ్యూస్‌లను కస్టమర్లకు ఇస్తున్నట్లు తేల్చారు. తనిఖీల్లో భాగంగా వెంగళ్‌రావు నగర్ కాలనీలోని ఏ 1 ఫ్రూట్ అండ్ జ్యూస్ షాప్‌లో అడుగడుగునా అపరిశుభ్రమైన వాతావరణంలో జ్యూస్‌ల తయారీ ఉన్నట్లు గుర్తించారు. తయారీ ప్రాంతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. రిఫ్రిజిరేటర్ తుప్పు పట్టి ఉన్నట్లు గుర్తించారు.

అంతేకాకుండా ఇనుప కత్తులు పూర్తిగా తుప్పు పట్టినట్లు , చెత్త బుట్టల తెరిచి ఉండటంతో ఈగలధాటి ఉన్నట్లు తేల్చారు.

# నేషనల్ టాలెంట్ టెస్టు లో మొదటి స్థానంలో భూక్యా భువనిక

## అత్యున్నత స్థానానికి చేరాలంటే ఉన్నత విద్యను అభ్యసించాలి

## భువనిక ను అభినందించిన మాజీ జడ్పిటిసి బానోతు కొండ



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఏప్రిల్ 18: బోనకల్లు మండలం బోనకల్లు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్య జాలు మనవరాలు (భూక్యా సైదులు, కృష్ణవేణి ల కుమార్తె)భూక్యా భువనిక హైదరాబాద్ నగరంలోని అగ్రగామి విద్యాసంస్థల్లో ఒకటైన శ్రీ చైతన్య స్కూల్లో 3వ తరగతి చదువుతున్నది. ఐ.ఎన్.టి.ఎస్.ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) నిర్వహించిన లెవెల్ 2 ఎగ్జామ్ లో భూక్యా భువనిక మొదటి బహుమతిగా ట్యాబ్ ను గెలుచుకోవడం జరిగింది. ఐ.ఎన్.టి.ఎస్.ఓ అనేది పాఠశాల పిల్లలలో విద్యా పోటీని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి , పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడానికి సహాయపడే ఒక విద్యా సంస్థ. ఈ టాలెంట్ టెస్టు లో విద్యార్థుల యొక్క ఇంగ్లీష్, గణితం, సైన్స్ సాధారణ అవగాహనలో వారి నైపుణ్యాలను అంచనా వేస్తుంది. ఈ సందర్భంగా బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ భువనిక కు అభినందించి మాట్లాడుతూ... అత్యున్నత స్థానానికి చేరాలంటే ఉన్నత విద్యను అభ్యసించాలనీ, బోనకల్ గ్రామానికి చెందిన భవనిక వివిధ పరీక్షల లో మెరుగైన ఫలితాలు సాధించడం చాలా సంతోషాన్ని కలిగించిందని కొండ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఎన్నో ఉత్తమమైన ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో మాత్రమే ఉంటుందని, ప్రతి విద్యార్థి చిన్నతనం నుండి మెరుగైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తద్వారా వారి కుటుంబం ఆర్థికంగా బలపడటానికి చదువు కూడా కారణం అవుతుందని కొండ పేర్కొన్నారు. ఐ.ఎన్.టి.ఎస్.ఓ లో ఉత్తమ ప్రతిమను కనబరిచిన భూక్యా భువనికను ప్రిన్సిపాల్ సునీల తో పాటు ఏ.జి.ఎం శివరామకృష్ణ, ఆర్.ఐ పద్మజ, అకాడమిక్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ డీన్ సైదులు, ఐపీఎల్ ఇన్చార్జి కిరణ్, ఐకాన్ ఇంచార్జ్ దుర్గారావు, సి బ్యాచ్ ఇంచార్జీ సంతోష్, వైస్ ప్రిన్సిపల్ కాంతి, ఐఎన్ టి ఎస్ ఓ ఇంచార్జెస్ నరేష్, త్రివేణి విద్యార్థులు ఉపాధ్యాయు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాలేరు కదం తొక్కాలే.. వరంగల్ దద్దరిల్లాలే..!





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఏప్రిల్ 18:బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కదం తొక్కాలని.. గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్దరిల్లాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు సన్నాహకంగా గురువారం సాయంత్రం తిరుమలాయపాలెం లో పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు.

కాంగ్రెస్ పాలన కేవలం ఏడాది లోనే ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తాము ఏం కోల్పోయామో ప్రజలంతా గ్రహించారని అన్నారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో అత్యుత్సాహం ప్రదర్శించి, అడవులను ధ్వంసం చేసి సుప్రీంకోర్టు చీవాట్లు తినాల్సి వచ్చిందన్నారు. నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు అత్యుత్సాహం చూపి.. కేసులు పెట్టి నిర్బంధాలకు గురిచేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. వరంగల్ సభ తర్వాత బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించబోతోందని, సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి కమిటీల నియామకం జరపబోతోందని అన్నారు.

రజతోత్సవ సభను సక్సెస్ చేయడంలో పాలేరు నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు.పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు రాజకీయాలకు అతీతంగా, ఎవరు వచ్చినా పనులు చేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనకు.. ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ అర్థం అయ్యేలా చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. రజతోత్సవ సభ విజయవంతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. సభలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు సూధన్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, మాజీ ఎంపీపీలు బెల్లం ఉమా, మాజీ జెడ్పీటీసీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు, కల్తీ కల్లుని తీసుకొనే వినియోగదారుల ఆరోగ్యంపై దాని ప్రభావం గురించి అవగాహన కార్యక్రమం : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఏప్రియల్ 18: ఇటీవల కామారెడ్డి జిల్లాలో జరిగిన సంఘటనలకు సంబంధించి, కల్తీ కల్లు, కల్తీ కల్లుని తీసుకునే వ్యక్తుల జీవితంపై దాని హానికరమైన



ప్రభావాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఇటీవల 07-04-2025, 08-04-2025 తేదీలలో బిర్కూర్, నాస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి, దామరాంచ, అంకోల్, రాంపూర్, సంగ్యం గ్రామాలలో, కామారెడ్డి జిల్లాలోని గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో సంఘటనలు జరిగాయి, కల్తీ కల్లును సేవించడం వలన, పైన పేర్కొన్న ప్రాంతంలోని %౪83౦% కంటే ఎక్కువ మంది బాధితులు బాన్సువాడ, కామారెడ్డి, నిజామాబాద్ ఆసుపత్రులలో చేరారని తెలిపారు.ఈ విషయంలో నేరస్థులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయబడ్డాయి. క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాదు ఈ సమస్యకు పరిష్కారం కొరకు ఈ రకమైన వ్యసనం నుండి బయటపడటానికి ఆ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం కూడా ఖచ్చితంగా అవసరమని అభిప్రాయపడ్డారు.అవగాహన కార్యక్రమాలు కల్తీని కల్లుపై చేయడమే కాకుండా, మాదకద్రవ్య వ్యసనం, దాని హానికరమైన ప్రభావాల గురించి కూడా అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.

కార్య ప్రణాళిక క్రింది విధంగా ఉంది:-

అవగాహన బృందాలు 19.4.2025 శనివారం రోజున ఉదయం రెండు (2) గ్రామాలు,

(ఉదయం 8:00 నుండి 11:30 వరకు) గ్రామాలు మరియు

సాయంత్రం రెండు (2) గ్రామాలను సందర్శించాలి, (మధ్యాహ్నం 3:00 నుండి సాయంత్రం 6:00 వరకు).

2) ఈ అవగాహన కార్యక్రమాలలో పౌర సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్స్, లోకల్ పోలీస్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు/ గ్రామ సమైక్య, మండల సమైక్యలను పాల్గొనేలా అవగాహన బృందాలు ప్రేరేపించాలి.

3) అవగాహన బృందాలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు, పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్, మద్యపాన నిర్మూలన శాఖ, సిబ్బంది, గ్రామ కార్యదర్శి మొదలైన వారిని పాల్గొనేలా చేయాలి.

4) గ్రామంలోని రెండు నుండి మూడు ప్రముఖ ప్రదేశాలలో అవగాహన పోస్టర్లను అతికించాలి.

5) ఆ బృందానికి వీడియో ప్రచారం, ప్రెస్ కవరేజ్ అందించాలని నిర్ధారించుకోవాలి

6). బృందాలు ముఖ్యంగా సంఘ విద్యార్థులు, స్థానిక సంఘాలతో ర్యాలీలు నిర్వహించాలి.

వివరాలు, సమస్యల గురించి టోల్ ఫ్రీ నం. 1908 కి కాల్ చేసి తెలియజేయాలి అని తెలిపారు.

# ధర పెరిగినా తగ్గేదేలే.. మార్చిలో 192% పెరిగిన పసిడి దిగుమతులు



దిల్లీ: ఓవైపు బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నా దీనిపై మోజు మాత్రం తగ్గడం లేదు. ఆ స్థాయిలో దేశంలో బంగారం దిగుమతులు పెరుగుతున్నాయి. తాజాగా మార్చి నెలకు సంబంధించిన గణాంకాలను వాణిజ్య మంత్రిత్వశాఖ విడుదల చేసింది. అంతకుముందు నెలతో పోలిస్తే దిగుమతుల విలువ 191.13 శాతం పెరిగి 4.47 బిలియన్ డాలర్లకు చేరినట్లు తెలిపింది. అంటే మన కరెన్సీలో దాదాపు రూ.38 వేల కోట్లు అన్నమాట. దిగుమతులు భారీగా పెరగడంతో అదే స్థాయిలో ద్రవ్యలోటు పెరుగుతోంది.

2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి మార్చి మధ్య సుమారు 58 బిలియన్ డాలర్ల బంగారం దిగుమతి అయ్యింది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం 45.54 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే 27.27 శాతం మేర ఈ పెరుగుదల నమోదైంది. ఈ స్థాయిలో దిగుమతులు పెరుగుదల బంగారంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకాన్ని సూచిస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, బ్యాంకుల నుంచి డిమాండ్, ధరల పెరుగుదల కారణంగా దిగుమతుల విలువ పెరుగుతోంది.

ప్రస్తుతం 10 గ్రాముల మేలిమి పసిడి ధర దేశ రాజధాని దిల్లీలో రూ.98 వేలు పైనే పలుకుతోంది. ఇటీవల పెరుగుదలకు అమెరికా అధ్యక్షుడు అనుసరిస్తున్న వాణిజ్య విధానాలే కారణమని అనలిస్టలు పేర్కొంటున్నారు. ఇక వెండి దిగుమతులు మాత్రం 85 శాతం మేర తగ్గి 119.3 మిలియన్ డాలర్లుగా నమోదైనట్లు వాణిజ్య మంత్రిత్వశాఖ తెలిపింది. పూర్తి ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11.24 శాతం మేర తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

భారత్ దిగుమతి చేసుకుంటున్న బంగారంలో 40 శాతం వాటాతో స్విట్జర్లాండ్ అగ్రస్థానంలో ఉంది. యూఏఈ 16 శాతం, దక్షిణాఫ్రికా 10 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దేశంలోకి దిగుమతయ్యే మొత్తం దిగుమతుల్లో దీని వాటా 8 శాతం అని వాణిజ్య మంత్రిత్వశాఖ తెలిపింది. టన్నుల్లో చూసుకుంటే 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ 795.32 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకోగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 757.15 టన్నులకు తగ్గింది. ఫిబ్రవరి నెలలో 62 శాతం మేర తగ్గగా.. అంతకుముందు జనవరిలో 40.8 శాతం, 2024 డిసెంబర్‌లో 55.39 శాతం మేర దిగుమతులు పెరగడం గమనార్హం. ప్రస్తుతం చైనా తర్వాత రెండో అతిపెద్ద దిగుమతిదారుగా భారత్ ఉంది. ముఖ్యంగా జువెలరీ ఇండస్ట్రీ నుంచి డిమాండ్ కొనసాగుతోంది.

# ఇంటి అప్పు తీర్చేద్దాం

తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ ఏడాది రెపో రేటును తగ్గించడం ఇది రెండోసారి. రుణగ్రహీతలకు ముఖ్యంగా చలన వడ్డీ రేటు విధానంలో గృహరుణం ఉన్న వారికి ఇది ఎంతో సానుకూల పరిణామం. ఇది వారి ఈఎంఐ భారాన్ని తగ్గించడంతోపాటుగా, వారి రుణ చెల్లింపు వ్యూహాన్ని పునరాలోచన చేసేందుకు, త్వరగా తీర్చేయడానికి ఒక అవకాశాన్నీ ఇస్తుంది. కాస్త మిగులు మొత్తం ఉన్నవారికి ఇది ఎంతో ప్రయోజనమనే చెప్పాలి.

తక్కువ వడ్డీ రేట్లు ఉన్నప్పుడు మీ నెలవారీ బడ్జెట్‌కు ఇబ్బంది లేకుండా పాక్షికంగా రుణాన్ని చెల్లించడం ఎప్పుడూ మంచిది. ఈఎంఐకి సాధారణ టాపప్‌లు లేదా కొంత మొత్తం అసలు చెల్లించడం వల్ల రుణ కాల పరిమితిని గణనీయంగా తగ్గిస్తుంది. చేతిలో డబ్బు ఉన్నవారికి ఇది మంచి ప్రయోజనాన్ని ఇస్తుంది. దీర్ఘకాలంలో వడ్డీ ఖర్చులను తగ్గిస్తుంది.

వడ్డీ రేట్లు తగ్గినప్పుడు చలన వడ్డీ (ఫ్లోటింగ్) రేటుపై ఆ మేరకు ప్రభావం ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో రెండు అంశాలు ఉంటాయి. నెలవారీ వాయిదా (ఈఎంఐ) మొత్తాన్ని తగ్గించుకోవడం లేదా వ్యవధి తగ్గేలా చూసుకోవడం. ఇప్పటికే ఈఎంఐ చెల్లించేందుకు అలవాటయ్యాం కాబట్టి, వ్యవధిని సవరించేందుకే ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడు అదనంగా చెల్లిస్తున్న ఈఎంఐ నేరుగా అసలు మొత్తానికి జమ అవుతుంది. దీనివల్ల రుణ వ్యవధి కొన్ని నెలల నుంచి సంవత్సరాల వరకూ తగ్గే అవకాశం లభిస్తుంది.

ఉదాహరణకు మీరు ఇప్పటి వరకూ వాయిదా మొత్తం రూ.35,000 చెల్లిస్తున్నారు అనుకుందాం. ఇప్పుడు వడ్డీ రేట్ల కోత వల్ల ఈఎంఐ రూ.33,000 కడితే చాలు. దీన్ని ఎంచుకోవడం వల్ల మీకు పెద్దగా ప్రయోజనం ఏమీ ఉండదు. రూ.2,000 అదనంగా చెల్లిస్తూనే ఉంటే.. ఈ మొత్తం అసలులో కలుస్తుంది. కాలక్రమేణా రుణం వేగంగా తీరేందుకు వీలవుతుంది.

మీ ప్రస్తుత బ్యాంకు/ఆర్థిక సంస్థ వడ్డీ రేటు తగ్గింపు ప్రయోజనాన్ని పూర్తిగా అందించకపోతే.. మీ రుణాన్ని వేరే చోటుకు బదిలీ చేసుకునే వీలును పరిశీలించండి. ఇక్కడ గమనించాల్సిన విషయం రుసుములు. రుణానికి ప్రాసెసింగ్ ఫీజు 0.25-1 శాతం వరకూ ఉండే అవకాశం




ఉంది. ఇతర ఖర్చులూ ఉంటాయి. ఇవన్నీ కలిసి దాదాపు రూ.25,000 వరకూ కావొచ్చు. కాబట్టి, కొత్త రుణదాత దగ్గరకు వెళ్లినప్పుడు రుసుములు, ఇతర ఛార్జీలను రద్దు చేయాల్సిందిగా కోరాలి. అధిక క్రెడిట్ స్కోరున్న రుణగ్రహీతలకు ఇవన్నీ మాఫీ చేసే అవకాశం ఉంది. ఒకసారి మీ ప్రస్తుత రుణదాతనూ సంప్రదించండి. మీరు ఇతర సంస్థకు మారుతున్నానని చెబితే.. మీ వడ్డీ రేటును సవరించేందుకు ప్రయత్నించే అవకాశాలున్నాయి. క్రెడిట్ స్కోరు 800 పాయింట్లకు మించి ఉందంటే.. మీ పాత బ్యాంకు/ఆర్థిక సంస్థ మిమ్మల్ని వదులుకోదని గుర్తుంచుకోండి.

చలన వడ్డీ రేటు రుణాలను ఎప్పుడైనా సరే తీర్చేందుకు సౌలభ్యం ఉంటుంది. ఎలాంటి ముందసు చెలింపు రుసుములూ ఉండవు. బోనస్‌లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల నుంచి వచ్చే మొత్తం, నెలవారీ ఆదాయంలో మిగులు.. ఇలా ఏ అవకాశం ఉన్నా గృహరుణానికి పాక్షిక చెల్లింపు చేసేందుకు వాడుకోండి. సంవత్సరానికి కనీసం ఒకటి లేదా రెండు ఈఎంఐలూ మీ వడ్డీ భారాన్ని గణనీయంగా తగ్గిస్తాయి.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ ప్రకారం గృహరుణానికి చెల్లించిన అసలుకు రూ.1,50,000 వరకూ (నిబంధనల మేరకు) మినహాయింపు లభిస్తుంది. వడ్డీపై 24(బి) ప్రకారం రూ.2లక్షల వరకూ మినహాయింపు పొందొచ్చు. కొత్త పన్ను విధానానికి మారిన వారికి ఇది వర్తించదు. కాబట్టి, పన్ను మినహాయింపు ప్రయోజనాలను పొందేందుకు ఎంత మేరకు వీలుందన్నది చూసుకోండి.

ఇంటి రుణాన్ని వేగంగా తీర్చడం వల్ల వచ్చే దీర్ఘకాలిక ప్రయోజనాలనే ఎప్పుడూ పరిగణనలోకి తీసుకోవాలి. తాత్కాలిక అంశాలను పట్టించుకోవద్దు. మీ రుణం నాలుగైదేళ్ల ముందే తీరిందనుకోండి. ఆర్థికంగా ఎంత స్వేచ్ఛ పొందుతారో ఒక్కసారి ఊహించుకోండి. ఆ దిశగా అడుగులు వేయండి.




# అమెరికా ఉద్యోగులపై వివక్ష ఆరోపణలు.. ఖండించిన టీసీఎస్

ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌పై పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. అమెరికా ఉద్యోగులపై ఐటీ దిగ్గజం వివక్ష చూపిస్తోందని దక్షిణాసియా యేతర మాజీ ఉద్యోగులు విమర్శిస్తున్నారు. దీనిపై అమెరికాలో సమాన ఉపాధి అవకాశాల కమిషన్ దర్యాప్తు చేపట్టింది. ఈ విషయాన్ని బ్లూమ్‌బర్గ్ తన కథనంలో పేర్కొంది.

ప్రధానంగా 40 ఏళ్లు పైబడిన దక్షిణాసియా యేతర మాజీ ఉద్యోగులు టీసీఎస్ తీరుపై పక్షపాత లే ఆఫ్‌లు అమలుచేస్తోందని ఆరోపణలు చేశారు. హెచ్1 బీ వీసా కలిగిన భారతీయ ఉద్యోగులపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. ఈ ఆరోపణల్ని టీసీఎస్ ఖండించింది. ఈ మాటల్లో వాస్తవం లేదని కేవలం తప్పుదారి పట్టించడానికి చేస్తున్న ప్రయత్నమని స్పష్టంచేసింది. తాము అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపింది.

ఇదేతరహా ఆరోపణలు గతంలో బ్రిటన్‌లోని ఓ ఉపాధి ట్రైబ్యునల్‌లోనూ వెలుగులోకి వచ్చాయి. అక్కడ ముగ్గురు టీసీఎస్ ఉద్యోగులు వయసు, జాతీయత ఆధారంగా వివక్షకు గురైనట్లు ఆరోపించారని ది గార్డియన్ నివేదించింది.

ఇదిలాఉండగా.. ఇప్పటికే ఫలితాలను ప్రకటించిన టీసీఎస్.. అమెరికా కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 5.3 శాతం పెరిగి రూ.64,479 కోట్లకు చేరిందని పేర్కొంది. నాలుగో త్రైమాసికంలో ఉద్యోగుల తొలగింపు రేటు 13 శాతం నుంచి 13.3 శాతం పెరిగిందని తెలిపింది. అమెరికా టారిఫ్‌ల కారణంగా ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన అనిశ్చితి మధ్య 6.07 లక్షల మంది ఉద్యోగులకు వేతన పెంపును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.



# మే 1 నుంచి శాటిలైట్ టోల్ విధానం.. కేంద్రం క్లారిటీ

దిల్లీ: శాటిలైట్ ఆధారిత టోల్ విధానం అమలుపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. మే 1 నుంచి దేశవ్యాప్తంగా అమలు చేయడంపై ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేసింది. ప్రస్తుత ఫాస్టాగ్ ఆధారిత టోల్ విధానం స్థానే శాటిలైట్ టోల్ విధానాన్ని మే 1 నుంచే అమలు చేయబోతున్నారంటూ కొన్ని మీడియా సంస్థలు వార్తలు ప్రచురించాయి. దీనిపై కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

ఈ ప్రకటన ప్రకారం.. ఫీజు వసూలుకు టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆపే అవసరం లేకుండా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ ( విధానాన్ని తొలుత ఎంపిక చేసిన టోల్‌ప్లాజాల వద్ద అమరుస్తారు. ఇందులో ఏఎన్‌పీఆర్‌తో పాటు ఫాస్టాగ్ కలగలిపి సేవలందిస్తారు. అంటే ఏఎన్‌పీఆర్ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్లను గుర్తిస్తే.. వాహనాలు ఆగకుండానే ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా టోల్ వసూలు చేస్తారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఇ-నోటీసులు జారీ చేస్తారు. ఫాస్టాగ్ రద్దు, పెనాల్టీలు విధిస్తారు. ఎప్పటి నుంచి అమలు చేయాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆ శాఖ తెలిపింది.

# 2025 టీవీఎస్ అపాచీ ఆర్ఆర్ 310 మోడల్ విడుదల




310 ఎ ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ 2025 అపాచీ ఆర్ఆర్ 310ను ( లాంచ్ చేసింది. అపాచీకి 20 ఏళ్లు పూర్తి చేసుకుని 60 లక్షల మైలురాయిని ఇటీవల అందుకున్న ఈ సంస్థ.. తాజాగా ఓబీడీ-2బి ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది. దీని ధర రూ.2,77,999 (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది.

కొత్త అపాచీ 312సీసీ రివర్స్ ఇన్‌క్లైయిన్డ్ డీఓహెచ్‌సీ ఇంజిన్‌తో తీసుకొచ్చారు. ఇది 38పీఎస్ పవర్‌ను, 29ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 6 స్పీడ్ గేర్ బాక్స్ ఉంది. ట్రాక్, స్పోర్ట్, అర్బన్, రెయిన్ మోడ్‌లు ఉన్నాయి. 8 స్పోక్ అల్లాయ్ వీల్స్‌తో వస్తోంది. ఇందులో స్టాండర్డ్ వేరియంట్, కస్టమైజేషన్ ఆప్షన్‌తో కూడిన బిల్ట్-టు ఆర్డర్ వేరియంట్లు లభిస్తాయి. రెడ్ (విథౌట్ క్విక్ షిఫ్టర్) రూ.2,77,999బీ రెడ్ (విథౌట్ క్విక్ షిఫ్టర్) రూ.2,94,999బీ బాంబర్ గ్రే - రూ.2,99,999గా నిర్ణయించారు. బీటీఓ ఆప్షన్‌లో డైనమిక్ కిట్ రూ.18 వేలు, డైనమిక్ ప్రో కిట్ రూ.16వేలు, రేస్ రెప్లికా రూ.10వేలుగా నిర్ణయించారు.

# బంగారం బాండ్లపై 139 శాతం లాభం

బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకునే వారిని లక్ష్యంగా చేసుకొని కేంద్ర ప్రభుత్వం సార్వభౌమ పసిడి బాండ్ల (ఎస్‌జీబీ)ను తీసుకొచ్చింది. కొన్నేళ్లుగా ఇవి మదుపరులకు మంచి లాభాలనే అందించాయి. 2019 అక్టోబరులో కొనుగోలు చేసిన 2019-20 సిరీస్ 5 సావరీన్ గోల్డ్ బాండ్లను ముందస్తుగా విక్రయించేందుకు ఏప్రిల్ 15న నుంచి వెసులుబాటు వచ్చింది. ఇప్పుడున్న

పరిస్థితుల్లో వీటిని ఏం చేయొచ్చు అనేది తెలుసుకుందాం.

ఎస్‌జీబీల కాల పరిమితి 8 ఏళ్లు. కానీ, 5 సంవత్సరాల తర్వాత ముందస్తుగా విక్రయించే సౌలభ్యం ఉంది. పెట్టుబడిదారులు అవసరమైనప్పుడు లాభాలను స్వీకరించేందుకు ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటు ఇది. గడువు తేదీ నాటికి మూడు వ్యాపార రోజుల్లో భారత బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) విడుదల చేసిన 999 స్వచ్ఛత బంగారం సగటు ధర ఆధారంగా ఈ బాండ్ల రేటును నిర్ణయిస్తారు. ఏప్రిల్ 15 నుంచి విక్రయించేందుకు అవకాశం ఉన్న బాండ్ల ధరను ప్రభుత్వం రూ.9,069గా నోటిఫై చేసింది.

ఈ లెక్కన 2019 అక్టోబరులో ఒక గ్రాము బాండును రూ.3,788కి కొంటే.. ఇప్పుడు దాని ధర రూ.9,069కి చేరుకుంది. అంటే 5.5 ఏళ్ల కాలంలో లాభం రూ.5,281 (139 శాతం) అన్నమాట. ఈ మొత్తానికి ఏటా అందిన 2.5 శాతం వార్షిక వడ్డీ అదనం. మీరు ఈ బాండ్లను విక్రయించాలనేమీ లేదు. గడువు తీరే వరకూ కొనసాగించుకుంటే వార్షిక వడ్డీ అందుతుంది. రెండు మూడేళ్ల నుంచి బంగారం ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ఇది ఎస్‌జీబీల్లో పెట్టుబడి పెట్టిన వారికి మంచి లాభాలను అందిస్తోంది. గడువు తేదీ పూర్తయ్యాక వచ్చే మొత్తంపై దీర్ఘకాలిక మూలధన లాభంపై పన్ను మినహాయింపూ వర్తిస్తుంది. కాబట్టి, ఇది లాభాన్ని మరింత పెంచుతుంది.

# సంజు.. నువ్వు సీఎస్కేకు వచ్చేయ్: ఫ్యాన్స్ కామెంట్స్



రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ సంజుశాంసన్‌ల మధ్య విభేదాలు తలెత్తినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. దీనికి కారణం సూపర్ ఓవర్ ఫలితమని తెలుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో తొలి సూపర్ ఓవర్ రాజస్థాన్ రాయల్స్ – దిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌పై దిల్లీ విజయం సాధించింది. ఇదే కారణమని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. సంజు శాంసన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ కు వచ్చేయమని సూచనలు చేశారు. అసలేం జరిగిందంటే?

దిల్లీతో సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు రియాన్ పరాగ్, షిమ్రోన్ హెట్‌మయెర్ వచ్చారు. యశస్వి జైస్వాల్‌ను రెండో వికెట్‌గా పంపించారు. సాధారణంగా సంజుశాంసన్ ఓపెనర్‌గా వస్తాడు. కానీ పక్కటెముకల నొప్పి కారణంగా సంజు బరిలోకి దిగలేదు. దిల్లీ బౌలర్ మిచెల్ స్టార్క్ బౌలింగ్ వేశాడు. సూపర్ ఓవర్‌కు ముందు కోచ్ ద్రవిడ్ తన జట్టు సభ్యులతో మాట్లాడుతూ కనిపించాడు. కెప్టెన్ సంజు ( మాత్రం డగౌట్‌కు కాస్త దగ్గరగా ఉన్నాడు. దగ్గరకు రమ్మని సంజును ఆహ్వానించినా.. వెళ్లలేదు. అతడిని బ్యాటింగ్‌కు వద్దనుకొని మేనేజ్‌మెంట్ భావించిందని.. అందుకే, సంజు డిస్కషన్ వద్దకు వెళ్లలేదని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో అభిమానులు సంజును కెప్టెన్సీని వదిలేయమని సూచించడంతోపాటు జట్టును మారిపోవాలని కోరారు.

“ద్రవిడ్‌తో సంజు శాంసన్‌కు ఎప్పుడూ సమస్యగానే ఉన్నట్లుంది. భారత జట్టులో ఉన్నప్పుడూ ఇదే పరిస్థితి”

“సంజు ఫ్రాంచైజీని వదిలేయ్. అక్కడ విలువ లేనప్పుడు ఉండటం వృథా. సీఎస్కే తరఫున మేం ఆహ్వానిస్తున్నాం. ఇక్కడ నీకు మంచి భవిష్యత్తు ఉంటుంది”

“వీరి మధ్య ఏదో లడాయి ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. మేనేజ్‌మెంట్ సంజును పట్టించుకోవడం లేదు. ఆ విషయం దిల్లీతో జరిగిన మ్యాచ్‌లో స్పష్టంగా కనిపించింది”

‘‘కెప్టెన్ నిర్ణయం ఏంటనేది మేనేజ్‌మెంట్‌కు అవసరం లేదనుకుంటా. రియాన్‌ను ఎప్పుడు హైలైట్ చేద్దామా? అనే ఉద్దేశం కనిపిస్తోంది. సంజు ఆలోచనలను కూడా పట్టించుకోకపోవడం దారుణం”

‘‘రాజస్థాన్ జట్టులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడానికి ప్రధాన కారణం రియాన్ పరాగ్. కెప్టెన్సీ కోసమే ఇదంతా డ్రామా జరుగుతోంది. మేమంతా సంజుశాంసన్ వెనకే ఉంటాం. రాజస్థాన్‌ను విజయవంతంగా నడిపిస్తోన్న కెప్టెన్ సంజును పట్టించుకోకపోవడం సరికాదు”



# ప్రశాంతంగా ఉండటమే మా కెప్టెన్ బలం: ఆర్సీబీ బౌలర్ భువీ

: ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంచి ఆటతీరు ప్రదర్శిస్తోంది. రజత్ పటీదార్ నాయకత్వంలో కప్ సాధించడమే లక్ష్యంగా ముందుకుసాగుతోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న ఆర్సీబీ ఇవాళ పంజాబ్ కింగ్స్ ను ఢీకొట్టనుంది. ఇందులో విజయం సాధించిన టీమ్ అగ్రస్థానంలోకి దూసుకెళ్లే అవకాశం ఉంటుంది. ఇరు జట్లకూ ఇది ఏడో మ్యాచ్. దీంతో లీగ్ స్టేజ్‌లో సగం మ్యాచులు ఆడినట్లు అవుతుంది. ఈక్రమంలో తమ జట్టు సారథి రజత్‌పై సీనియర్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రశాంతంగా ముందుకుసాగడమే రజత్ బలంగా మారిందని భువీ వ్యాఖ్యానించాడు.

“కెప్టెన్‌గా రజతకు తిరుగులేదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా స్థిరంగా ఉంటాడు. ఈ ఫార్మాట్‌లో ఇది చాలా అవసరం. కొందరు ఒక మ్యాచ్ ఓడిపోగానే కంగారు పడిపోతుంటారు. కానీ, రజత్ అలా కాదు. మేం రెండు మ్యాచుల్లో పరాజయం చవిచూశాం. మేం గెలిచినా.. ఓడినా ఒకేలా ఉంటాడు. తీసుకొనే విధానం బాగుంటుంది. ప్రశాంతంగా ఉండటం వల్లే మిగతా వారిపై ఒత్తిడి లేకుండా పోతుంది. ప్రతి విషయాన్ని చక్కగా హ్యాండిల్ చేస్తాడు. బ్యాటింగ్ లేదా బౌలింగ్‌లో ఏదైనా మార్పులు చేయాలనుకుంటే ఏమాత్రం సందేహించడు” అని భువీ వెల్లడించాడు. బ్యాటర్‌గానూ రజత్ 6 మ్యాచుల్లో 186 పరుగులు చేశాడు. సెకండ్ డౌన్‌లో వస్తూ వేగంగా పరుగులు రాబడుతున్నాడు.

ప్రత్యేకంగా ఏమీ ప్రణాళికలు లేవు..

‘‘ప్రతి మ్యాచ్ కోసం ఎలా సన్నద్ధమవుతామో అలానే ఈసారి సిద్ధమయ్యాం. పంజాబ్‌తో పోరు తేలికగా ఉండదని తెలుసు. చిన్నస్వామి స్టేడియం బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. అయితే, గతంతో పోలిస్తే పిచ్ కాస్త భిన్నంగా ఉంది. ఎందుకు ఇలా ఉందనే కారణం తెలియదు. తొలుత బ్యాటింగ్ లేదా బౌలింగ్ అనేది పెద్దగా పట్టించుకోం. ఫస్ట్ కొన్ని ఓవర్లు ఆచితూచి ఆడతాం. అప్పుడు పిచ్‌పై అవగాహన వస్తుంది. పరిస్థితులకు తగినట్టుగా వ్యూహాలను మార్చుకుంటూ ఉంటాం” అని భువనేశ్వర్ వ్యాఖ్యానించాడు.



# కుమార్తె పేరు చెప్పిన కేఎల్ రాహుల్.. అర్థమేంటో తెలుసా..?

: టీమ్ఇండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ పుట్టిన రోజు నేడు. పలువురు క్రికెటర్లు, అభిమానులు అతడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని రాహుల్ (నటి అతియా శెట్టి దంపతులు ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. ఇటీవలే తమ జీవితాల్లోకి వచ్చిన తమ గారాలపట్టిని ప్రపంచానికి పరిచయం చేసిన ఈ జంట.. ఆమె పేరును ప్రకటించింది. తమ కుమార్తెకు ఇవారా అని పేరు పెట్టినట్లు చెప్పారు.

చిన్నారిని ఎత్తుకున్న ఫొటోను షేర్ చేసిన రాహుల్ దంపతులు.. “మా బేబీ గర్ల్.. మా ప్రపంచం. ఇవారా – భగవంతుడి కానుక” అని రాసుకొచ్చారు. ప్రస్తుతం నెట్టింట ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది. రాహుల్, అతియాకు అభిమానులు మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ‘ఇవారా’ అనేది సంస్కృత మూలాలున్న పేరు. దేవుడిచ్చిన ప్రసాదంగా అభివర్ణిస్తూ.. కవిత్వాల్లో ఎక్కువగా ఈ పేరును ఉపయోగిస్తారు.

రాహుల్ సతీమణి అతియా శెట్టి ( మార్చి 25న పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. ప్రేమికులైన ఈ జంట 2023లో వివాహ బంధంతో ఒక్కటైంది. ప్రస్తుతం ఐపీఎల్‌లో రాహుల్ దిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. భార్య ప్రసవం నేపథ్యంలోనే ఈ సీజన్‌లో దిల్లీ ఆడిన తొలి మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. ఇక, సునీల్‌శెట్టి వారసురాలిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన అతియా.. ‘హీరో’, ‘ముబారకన్’, ‘మోతీచూర్ ఛక్నాచూర్’లో నటించారు.




# నువ్వు చెస్ ఆడినట్లు చెప్పావు కదా: చాహల్‌తో ప్రీతీజింతా చిట్‌చాట్

: ఐపీఎల్ 2025 (%×ూా% 2025) సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో పంజాబ్ కింగ్స్ తలపడేందుకు సిద్ధమైంది. మూడు రోజుల కిందటే సంచలన ప్రదర్శనతో కోల్‌కతా నైట్‌రైడర్స్ )ను కట్టడి చేసిన పంజాబ్ సూపర్ విక్టరీ సాధించింది. యుజ్వేంద్ర చాహల్ 4/28 దెబ్బకు 112 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన కోల్‌కతా 95 పరుగులకే కుప్పకూలింది. ఇప్పుడు చిన్నస్వామి స్టేడియం వేదికగా బెంగళూరుతో తలపడనున్న క్రమంలో చాహల్ – ప్రీతీ జింతా స్పెషల్ చిట్‌చాట్‌ను పంజాబ్ (%ూబఅయిఖఎ ఖఱఅస్త్రం%) సోషల్ మీడియాలో షేర్ చేసింది. కోల్‌కతాపై అద్భుత ఫీట్ సాధించిన చాహల్‌ను ప్రీతి ప్రశంసలతో ముంచెత్తింది.

ప్రీతీజింతా: తక్కువ టార్గెట్ ఉన్న సమయంలో బౌలింగ్‌కు వచ్చినప్పుడు ఏమనుకున్నావ్?

చాహల్: ప్రత్యర్థి ఎదుట మనం తక్కువ లక్ష్యం ఉంచాం. ప్రత్యర్థి బ్యాటర్లను చూస్తే దాన్ని కాపాడుకోవడం తేలికగా అనిపించలేదు. పవర్ ప్లే చాలా కీలకమని భావించా. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో మాట్లాడినప్పుడూ ఇదే అనుకున్నాం. జట్టుగా మేం పోరాడాం.

ప్రీతి: మ్యాచ్ మొదలైన తర్వాత అసలేం జరుగుతోంది?అని అనిపించింది. అయితే, 2009లో డర్బన్ వేదికగా ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 119 పరుగులే మనం చేశాం. కానీ, వారిని 116 రన్స్‌కే కట్టడి చేశాం. ఇప్పుడు కూడా అదే జరగాలని మనసులో కోరుకున్నా. ఈ విషయంలో నీ ప్రదర్శన పట్ల గర్వంగా ఉంది. భారత్ తరఫున నువ్వు చెస్ కూడా ఆడినట్లు గతంలో చెప్పావు కదా?

చాహల్: అవును.. చెస్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నా.

ప్రీతి: నువ్వు తొలి వికెట్ తీసిన తర్వాత.. మ్యాచ్ ఫలితం గురించి ఏమనుకున్నావు?

చాహల్: నేను వికెట్ తీసిన తర్వాత విజయం సాధించేందుకు అవకాశం ఉందని భావించా. కెప్టెన్ శ్రేయస్ ఇచ్చిన స్వేచ్ఛతో ప్రత్యర్థిని కట్టడి చేయగలిగా. స్లిప్‌లో ఫీల్డర్ అవసరమా? అని శ్రేయస్ అడిగాడు. అవును, నాకు కావాలని చెప్పా. ఫీల్డర్ దగ్గరగా ఉంటే బ్యాటర్ ఒత్తిడికి గురవుతాడు.

ప్రీతి: ఆండ్రూ రస్సెల్‌ను ఔట్ చేసేందుకు ఎలాంటి వ్యూహం పన్నారు?

చాహల్: రస్సెల్ క్రీజ్‌లో ఉంటే.. మా నుంచి మ్యాచ్ లాగేసుకుంటాడని తెలుసు. అతడికి ఎక్కువగా స్ట్రైకింగ్ రాకుండా చేయగలిగాం. దీంతో టార్గెట్‌ను కాపాడుకునేందుకు చివరి వరకూ ప్రయత్నించి విజయవంతమయ్యాం.

ప్రీతి: బ్యాటర్లు విఫలమైనప్పుడు బౌలర్లు ముందుకొచ్చి డిఫెండ్ చేయగలిగితే నాతోపాటు అభిమానులూ చాలా సంతోషపడతారు.

# ప్రతి బ్యాట్‌కు పరీక్ష



2025: ఐపీఎల్–18లో భారీ బ్యాట్లపై కొరడా ఝుళిపిస్తున్నారు. బ్యాటు, బంతి మధ్య సమతుల్యతను కాపాడటం, భారీ బ్యాట్లతో బ్యాటర్లు అదనపు ప్రయోజనం పొందకుండా ఉండేందుకు ఐపీఎల్ పాలక మండలి ఈ నిర్ణయం తీసుకుంది. అందుకే నిర్ణీత సైజు కంటే అధిక కొలతలున్న బ్యాట్లను అంపైర్లు అనుమతించట్లేదు.

దిల్లీ: ఐపీఎల్–18లో () భారీ బ్యాట్లపై కొరడా ఝుళిపిస్తున్నారు. బ్యాటు, బంతి మధ్య సమతుల్యతను కాపాడటం, భారీ బ్యాట్లతో బ్యాటర్లు అదనపు ప్రయోజనం పొందకుండా ఉండేందుకు ఐపీఎల్ పాలక మండలి ఈ నిర్ణయం తీసుకుంది. అందుకే నిర్ణీత సైజు కంటే అధిక కొలతలున్న బ్యాట్లను అంపైర్లు అనుమతించట్లేదు. ప్రతి మ్యాచ్‌లో ప్రత్యేక గేజ్‌తో బ్యాటు కొలతలు చూస్తున్నారు. గత సీజన్‌లోనూ ఈ పద్ధతిని అనుసరించినా.. మ్యాచ్‌కు ఒకరోజు ముందు ఫోర్త్ అంపైర్ ఎవరైనా ఆటగాడికి చెందిన ఒక బ్యాటును పరిశీలించేవారు.

# ఆదివాసీల భూములను కాజేస్తున్న ఫారెస్ట్ శాఖ

## ఫారెస్ట్ శాఖ దౌర్జన్యాలు అపకుంటే పోరాటామే.

## సిపిఎం పిలుపు



మంచిర్యాల,ఏప్రిల్ 18 (భారతశక్తి):మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం రాజారం ఆదివాసి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివాసులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ కు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాజారం ఆదివాసిలకు 1992లో 80 మంది కి80 ప్రభుత్వం పట్టాలు అందించింది ఆ పట్టా భూములకి ఐటిడి ద్వారా మూడు బోర్లు అందులో మామిడి చెట్లు జీడి మామిడి మొక్కలు వేసుకోవడానికి మొక్కలు పంపిణీ చేశారు, అంతేకాకుండా ఆ భూమిని వ్యవసాయం చేసుకోవడానికి ఎద్దులు మంజూరు చేశారు, అనేక సంవత్సరాలుగా ఆ భూమి పైనే ఆధారపడి జీవించేవారు అట్లాంటి భూమిని అటవీ శాఖ అధికారులు బలవంతంగా లాక్కొని భూమిపై నుండి వెళ్లగొట్టారు, ఆ భూమి కల్పనప్పటినుండి ఇక్కడ ఆదివాసీలు బ్రతుకుతెరువు కోసం మంచిర్యాలకు ఇటుకల బట్టిలలో పనిచేయడానికి వలసలు వెళ్లారు, ఆదివాసుల చేతిలో ఉన్న భూమిని అటవీశాఖ అధికారులు బలవంతంగా లాక్కొని బతుకు తెరువు లేకుండా చేస్తుంటే ఇక్కడ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా ఉండడం చూస్తుంటే ఆదివాసులు అంటే ఎవరికి కూడా పట్టింపు లేదనేది అర్థమవుతుంది ప్రభుత్వం పట్టా అందించిన భూమిని శాఖ బలవంతంగా లాక్కుంటుంటే వాళ్లకే వత్తాసు పలుకుతుంది, కాబట్టి ఇచ్చిన పట్టా భూములను తిరిగి ఆదివాసులకు అందించి ఇవ్వాలని డిమాండ్ చేశారు, మాకు ఇవ్వండని 2018 సంవత్సరంలో ఉద్యమం చేస్తే అప్పటినుండి ఇప్పటివరకు ఆదివాసుల పైన ఒక్కొక్కరి పైన ఐదు నుండి 15 కేసులు నమోదు చేసి జైలు కోర్టు చుట్టు తిప్పుతున్నారు, రెక్కాడితే గానీ డొక్కాడని ఆదివాసులను నిలువనీయడ లేకుండా చేస్తున్న అటవీశాఖ అధికారుల పైన చర్యలు తీసుకొని ఇప్పటివరకు వారి పైన పెట్టిన కేసులను తొలగించి, తిరిగి ఆ భూమిని ఆదివాసులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు, 2018 సంవత్సరంలో వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ రాహుల్ రాజు ఆధ్వర్యంలో రెవెన్యూ ఫారెస్ట్ మరియు ఆదివాసులతో చర్చలు జరిపి ఒక నెల రోజుల సమయం ఇవ్వండి మీ యొక్క సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు కానీ ఏడు సంవత్సరాలుగా సమస్యను పరిష్కరించలేదంటే జిల్లా యంత్రాంగం ఆదివాసుల పైన ఎలాంటి ఉద్దేశ్యంతో అర్థమవుతుంది, అప్పటి బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఇంటి ముందు ధర్నా చేసిన నిరుపేదలకు ఎమ్మెల్యే కూడా ఎలాంటి సహాయం అందించకుండా ఉండ టానికి ఇల్లు తినడానికి తిండి లేకుండా చేశారు, ఇప్పటికీ కూడా ఒక పూట తిని, మరొక పూట ఉపవాసం ఉంటున్నారు అని అంటే ఇక్కడ ఆదివాసులకు స్వతంత్రం రాలేదని అన్నారు, ఇకనైనా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో జోక్యం చేసుకొని ఇక్కడ ఆదివాసులకు రెవెన్యూ పట్టా ఉన్న భూములను తిరిగి అందించాలని డిమాండ్ చేశారు, దీనిని పరిష్కరించడం ఎడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాలల రాజన్న, జిల్లా నాయకురాలు మర్మల మల్లేశ్వరి, శంకర్, పోల్క జయ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముడిమడుగుల బ్రహ్మయ్య, చేతి వృత్తుదారుల సంఘం జిల్లా కార్యదర్శి బోడంకి చందు, ఆదివాసులు గడ్డం మల్లయ్య, మర్మల నాగమల్లు, కమల, బుర్సా మంతయ్య, ఎడ్ల శ్రీనివాస్ మరియు ఆదివాసులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభను విజయవంతం చేయండి.



మందమర్రి టౌన్, ఏప్రిల్ 18, (భారతశక్తి):పెద్దపెల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ప్రభుత్వ విప్%డ% ఎమ్మెల్యే బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆదేశాల మేరకు ఈనెల 27న జరిగే ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలని మందమర్రి పట్టణం 4 వార్డు ప్రాణహిత కాలనీ లో ఛలో వరంగల్ వాల్ పోస్టర్లు అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డాబీరాజా రమేష్ నేతృత్వంలో కార్యక్రమం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ , 4 వ వార్డు ప్రాణహిత కాలనీ వార్డు ఇంచార్జ్ తోట సురేందర్, యువ నాయకులు బట్టు రాజ్ కుమార్, వార్డు అధ్యక్షుడు సట్టు పోషం, సెంట్రల్ నాయకులు %ూ%,రాజశేఖర్ , మందమర్రి పట్టణ సీనియర్ నాయకులు, బండారు సూరి బాబు , మద్ది శంకర్ , పంజాల ఈశ్వర్, బర్ల సదానందం,తోట రాజిరెడ్డి , కోరబోయిన లక్ష్మణ్ ,కూడల తిరుపతి, బబ్బర మల్లేష్, శివ నాయక్, పూసల ఓదెలు, మొగురం శ్రీనివాస్, శేఖర్ యాదవ్, తోగరి లింగమూర్తి, యువ నాయకులు,ఎండి ముస్తఫా, అందే శ్రీకాంత్ , పంబాల రవి,నరసయ్య, మహిళ నాయకురాలు, అక్కం సత్యవతి, పోషక్క, సఖి నాభి, అంజలి, సునీత,సోషల్ మీడియా ఇంచార్జీ సీపెల్లి సాగర్ యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపిన హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్.



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్ 18:తమ మీద నమ్మకం ఉంచి సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతను అప్పగించి మరింత బాధ్యతను ఇచ్చిన నీటి పారుదల శాఖ మరియు పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, మా నుంచి మరియు బురుగడ్డ గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ అన్నారు. హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ మాచారం గ్రామం నుండి రెండు సార్లు తాను మరియు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ సర్పంచ్ భాధ్యతలు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి చేసిన విషయం తెలిసిందేనన్నారు. తమకు అప్పగించిన బాధ్యతలను పార్టీ కార్యకర్తలతో మరియు మతోటి పాలక వర్గంతో అన్నివిధాల సమస్యలను పరిష్కరిస్తూ ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి మా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి నమ్మకాన్ని కాపాడుతూ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకుపోతమన్నారు. తమకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

# అభివృద్ధి కార్యక్రమాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి








కడప, ఏప్రిల్ 18(భారత శక్తి) : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పెండింగ్ లేకుండా నిర్దేశిత లక్ష్యం మేరకు.. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయవాడ ఏపీ సచివాలయం నుండి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే లతో పాటు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. సీఎస్ వీసీ ముగిసిన అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు.. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి.ప్రోగు చేసేందుకు నగరంలోని ఒక అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ అంశానికి సంబందించి సంబందిత శాఖల నిపుణులతో ఒక వర్క్ షాపు కూడా నిర్వహించాలని కేఎంసి కమీషనర్ కు సూచించారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకంలో భాగంగా జిల్లా అవసరాలకు తగినంత ఇసుక నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ఇసుక సేకరణ సాధ్యం కాదు కాబట్టి ఇప్పటినుంచి అవసరమైన మేర ఇసుక నిల్వలను పెంచుకోవాలని ప్రభుత్వం సూచించిందని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం కుసుమ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలన్నారు. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన ఎంఎస్ఎమ్ఈల సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉద్యం డేటా మరియు ఎంఎస్ఎమ్ఈ డేటాలో ఎక్కడా తేడాలు లేకుండా చూడాలన్నారు. ఉద్యం పోర్టల్లో ఉన్న అర్హత కలిగిన యూనిట్లు అన్ని ఎంఎస్ఎంఈ సర్వే పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నియోజకవర్గ స్థాయి ముగింపు సమావేశం

కరీంనగర్, ఏప్రిల్ 18(భారత శక్తి):కరీంనగర్ లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర విజయవంతం అయ్యిందని ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కె. నరేందర్ రెడ్డి అన్నారు.భగతనగర్ లో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేడ్కర్,రాజ్యాంగం మూడు చేతిలో పట్టుకొని ప్రతి రోజు అన్ని ప్రాంతాలలో పాదయాత్ర చేశామని, సూర్య చంద్రులున్నంత వరకు ప్రజలు వీరి యొక్క గొప్పతనం,ప్రాధాన్యత గత పదిహేను రోజులుగా కరీంనగర్ లోని అన్ని ప్రాంతాల నాయకుల,కార్యకర్తల మరియు ప్రజల సహకారంతో విజయవంతంగా సాగిందని చెప్పారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే నియోజక వర్గ స్థాయి పాదయాత్ర ముగింపు విజయవంత సభ జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, నాయకులు దన్న సింగ్,గడ్డం విలాస్ రెడ్డి,ఆకుల నర్సయ్య,మైనారిటీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వాడే వెంకట్ రెడ్డి,నెల్లి నర్సయ్య, రమణారెడ్డి,ములుగు ప్రకాష్,నయీమ్, అబ్దుల్ రహమాన్,లయాక్,పోరండ్ల రమేష్ వర ప్రసాద్,నాగుల సతీష్,వంగల విద్యాసాగర్,రాజా గౌడ్,రవి కుమార్,శివ తదితరులు పాల్గొన్నారు.

# కడుపుకోతలు



వికారాబాద్, ఏప్రిల్ 18

దవాఖానలకు వచ్చే గర్భిణులకు వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అయితే అవి ప్రభుత్వ ఆస్పత్రులకే పరిమితమవుతున్నాయి. ప్రైవేట్ దవాఖానలు పట్టించుకోవడంలేదు. డెలివరీ కోసం ప్రైవేట్ దవాఖాన తలుపు తడితే చాలు.. సిజేరియన్లు చేసేస్తున్నారు. అవసరం లేకపోయి నా కాసుల కోసం ఆపరేషన్లు చేస్తున్నారు. జిల్లాలో 50 వరకు ప్రైవేట్ నర్సింగ్ హెూమ్‌లున్నాయి. వాటిలో మెడికల్ షాపులను అనుబంధంగా నడుపుతూ ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకుంటున్నారు.

అత్యాధునిక వైద్య సేవలంటూ రోగులను ఆకర్షిస్తూ ఒక్కో సీజేరియన్‌కు రూ. 80,000 నుంచి రూ.లక్ష వరకు లాగుతున్నారు. జిల్లాలోని ప్రైవేట్ దవాఖానల్లో జరిగే ప్రసవాల్లో దాదాపు 90 శాతం మేర 'కడుపు కోత'లేనని వైద్యారోగ్యశాఖ అధికారులు రూపొందించిన నివేదిక ద్వారా తెలుస్తున్నది. అదే సమయంలో ప్రభుత్వ దవాఖానల్లో జరిగే డెలివరీల్లో 20-30 శాతం ప్రసవాలు సిజేరియన్లు ఉంటున్నాయి.

జిల్లా పరిధిలో 50 వరకు ప్రైవేట్ నర్సింగ్ హెూమ్‌లుండగా.. సీటీస్కాన్, స్కానింగ్, ఎక్స్‌రే సెంటర్లు, ల్యాబ్‌లు కలిపి 20 వరకు డయాగ్నోస్టిక్ సెంటర్లు ఉన్నాయి. ప్రతి ప్రైవేట్ నర్సింగ్‌హెూమ్‌లో మెడికల్ స్టోర్ ఉండగా.. వాటిని ఆయా దవాఖానల యాజమాన్యాలే నడిపిస్తున్నాయి. ఈ దవాఖానలకు ఆర్ఎంపీ, పీఎంపీలు మధ్యవర్తులుగా పనిచేస్తున్నారు. వారితోపాటు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయ డం, పత్రికలు, టీవీలు, సినిమా థియేటర్లలో ప్రకటనలు ఇవ్వడం, గ్రామాల్లో ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించడం ద్వారా ప్రజలకు చేరువవుతూ వారికి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు.

తమ దవాఖానకు వస్తే అత్యాధునిక సేవలు అందిస్తామని నమ్మబలుకుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వచ్చే గర్భిణులకు ఒకటో నెల నుంచి మొదలుకొని తొమ్మిదో నెల వచ్చే వరకు ప్రతినెలా స్కానింగ్‌లు, పరీక్షలు చేస్తున్నారు. తల్లి గర్భంలో పిండం కాస్త కదిలితే చాలు స్కానింగ్ తీస్తున్నారే ఆరోపణలు ఉన్నారు. తక్కువలో తక్కు వ ప్రతినెలా రూ. 3,000 నుంచి రూ. 5,000 ఖర్చు చేయాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నారు. డెలివరీ కోసం నిండు గర్భిణి హాస్పిటల్‌లో అడుగు పెడితే కోతలేనిదే బయటికి పంపించడం లేదు.

విచ్చలవిడిగా ఆపరేషన్లు..

ప్రైవేట్ దవాఖానలకు వెళ్లిన గర్భిణులకు విచ్చలవిడిగా ఆపరేషన్లు చేస్తున్నారు. స్కానింగ్ తీయడం, బిడ్డ అడ్డం తిరిగిందని, రక్తం తక్కువగా ఉందని, పేగులు మెడకు చుట్టుకున్నాయని, ఆపరేషన్ చేయకుంటే తల్లికి బిడ్డకు ప్రమాదం అని రకరకాల కారణాలు చెప్పి గర్భిణులు, వారి బంధువులను భయభ్రాంతులకు గురిచేస్తూ డాక్టర్లు తమకు తాముగా డిమాండ్ పెంచుకుంటున్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హెూమ్‌ల్లో గడిచిన ఏడాదిలో 3,828 ప్రసవాలు జరుగగా వాటిలో 3,193 డెలివరీలు సిజేరియన్లే. సాధారణ ప్రసవాలు కేవలం 635 మాత్రమే. ఇదే క్రమంలో ప్రభుత్వ దవాఖానల్లో గతేడాదిలో 9,361 ప్రసవాలు జరుగగా ..వాటిలో 3,348 ప్రసవాలు కడుపుకోత ఆపరేషన్లు కాగా.. 6,003 సాధారణ ప్రసవాలు నమోదయ్యాయి.

ప్రైవేట్ దవాఖానలకు డెలివరీ కోసం వెళ్తే బిల్లుల మోత మోగుతున్నది. గర్భిణులు ఆస్పత్రిలో అడుగు పెట్టగానే ఇన్వెస్టిగేషన్ పేరుతో రూ. 4,000, మత్తు మందు వైద్యుడి పేరుతో రూ.2,000 నుంచి రూ.3,000 వరకు, ఆపరేషన్ మెడిసిన్ కిట్‌కు రూ.6,000 నుంచి రూ.10,000 వరకు వసూలు చేస్తున్నారు. ఇక డిశ్చార్జీ రోజు వరకు బెడ్‌చార్జి, రూమ్ సర్వీస్, సర్వీస్ చార్జీలు, ఆస్పత్రి మెయింటెనెన్స్, పవర్ బిల్లు ఇలా అన్ని కలిపి రూ. 60,000 నుంచి రూ.80,000 సమర్పించుకోనిదే తల్లీ బిడ్డ ప్రైవేట్ దవాఖానల నుంచి ఇంటికి చేరే పరిస్థితి లేదు. అదేవిధంగా ప్రైవేట్ దవాఖానల్లో సాధారణ ప్రసవాల శాతం చాలా తక్కువ అయినా బిల్లుల వసూలు మాత్రం తగ్గడం లేదు.

నార్మల్ డెలివరీ అయ్యే గర్భిణులకూ ఇన్వెస్టిగేషన్ పేరుతో రూ. 5,000, మెడిసిన్ చార్జీలు రూ.3,000, రూ. 5,000 ఇతరత్రా ఖర్చులు అవుతున్నాయి. మెయింటెనెన్స్, రూమ్ సర్వీస్, బెడ్ చార్జి, ఇతరత్రా అన్ని చార్జీలు కలిపి రూ.50,000 బిల్లు చేస్తున్నారు. దీనిని బట్టి ప్రైవేట్ ఆస్పత్రుల్లో దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ప్రైవేట్‌లో జరుగుతున్న సీజేరియన్ల దందాపై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతోనే ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు అందిన కాడికి దండుకుంటున్నాయనే ఆరోపణలున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకుని.. సామాన్యుడికి వైద్యం చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు.

# స్కేటింగ్ క్రీడాకారుడిని అభినందించిన గంగుల కమలాకర్



కరీంనగర్, ఏప్రిల్ 18(భారత శక్తి):ఈ నెల 16, 17 వ తేదీలో హైదరాబాద్ హకీంపేట లోని ఎయిర్ఫోర్స్ అకాడమీ కేంద్రీయ విద్యాలయంలో జరిగిన 54వ రీజనల్ స్కేటింగ్ పోటీలలో కరీంనగర్ కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న తాటి విశృత్ పాల్గొన్నారు. విశృత్ స్కేటింగ్ పోటీలలో పాల్గొని 1 బంగారు, 2 రజత పతకాలు సాధించారు. అక్టోబర్ నెలలో చెన్నై లో జరగబోయే 54వ జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు అర్హత సాధించిన సందర్భంగా రాష్ట్ర మాజి మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శాలువాతో సత్కారించి అభినందించారు. విశృత్ గెలుపొందిన సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్ ద్వారా ఆశీస్సులు అందించారు, ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ పంకజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వామన రావు, పిఈటీ వివేక్ రునాల్ , స్కేటింగ్ కోచ్ గట్టు అనిల్ కుమార్ గౌడ్, హరి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్



కరీంనగర్, ఏప్రిల్ 18(భారత శక్తి):సుడా నిధులతో అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. చింతకుంటలోని వినాయకనగర్ ఇందిరమ్మ కాలనీకి వెళ్లే రోడ్డుకు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 23 వ డివిజన్ లో మహిళా కమ్యూనిటీ భవనం, మురికి కాలువ నిర్మాణం, జిమ్ కు 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే పనులకు శంకుస్థాపన చేశారు.9 వ డివిజన్ లో 10 లక్షలతో పద్మశాలి సామాజిక భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమాలలో మడుపు మోహన్,శ్రవణ్ నాయక్,పిట్టల రవీందర్,మాజీ కార్పోరేటర్ ఆర్ష మల్లేశం,గంగుల దిలీప్,లింగ మూర్తి,కంకణాల అనిల్ కుమార్,గంగుల దిలీప్, పోరండ్ల రవేష్,వంగల శ్రీనివాస్, మానం రవేష్,రంగా నాయక్,స్వప్న,నిర్మల, సుజాత,ఆర్పిలు విజయ లక్ష్మి,సిగిరి లక్ష్మి,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటికై త్వరలో చలో నారాయణపూర్ పాదయాత్ర

## -ప్రభుత్వ మొండివైఖరే రైతులకు కష్టాలు

## మండిపడ్డ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కమలాకర్

## -రూరల్ మండలంలోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే





కరీంనగర్, ఏప్రిల్ 18(భారత శక్తి):బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి రైతు కళ్ళంకు అండగా ఉంటామని, ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా రైతాంగం ఆగమాగం అవుతుందని మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ మండిపడ్డారు. కరీంనగర్ నియోజకవర్గంలోని ప్రతి రైతు కళ్ళలో ఆనందం చేసేవరకు విశ్రమించేది లేదనీ, రైతు సాగునీటి కోసం త్వరలో చలో నారాయణపూర్ పేరుతో పాదయాత్ర చేపట్టి వారిని ఆదుకుంటామని హామిచ్చారు.శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్షేడు, ముగ్దుంపూర్, జూబ్లీ నగర్, నగునూరు గ్రామాలలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ముందుగా ఆయా గ్రామాల బీ ఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్యే గంగులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుర్షేడ్, ముగ్ధంపూర్ గ్రామాలకు చెందిన రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని అధికారులు స్థానిక మిల్లులకు కేటాయించలేదనీ, రవాణా భారం పెరుగుతుందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే గంగుల జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి, సమస్యను వివరించారు. స్పందించిన కలెక్టర్ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ముగ్ధంపూర్ గ్రామానికి చెందిన గోనె బాలరాజు అనే రైతు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సమృద్ధిగా నీళ్లు వచ్చాయని ఈ ప్రభుత్వంలో చుక్క సాగునీరు లేక పంట ఎండిపోయిందని కన్నీటి పర్యంతమయ్యారు. రైతును ఓదార్చిన ఎమ్మెల్యే గంగుల త్వరలోనే చలో నారాయణపూర్ పేరుతో పాదయాత్ర చేపట్టి ప్రభుత్వంపై పోరాటం చేసి కరీంనగర్ నియోజకవర్గానికి సాగునీటికి కొదవ లేకుండా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.ఏసంగి మొదట్లోనే సాగునీరు రావడం లేదని రైతులు నా దృష్టి కి తీసుకవచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కాలువ ద్వారా నీళ్లు వదలకపోతే గేట్లు పగలగొడతానని హెచ్చరించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలకు సంబంధించి, వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. సరిపడ గన్ని బ్యాగులు ఉన్నాయా, ధాన్యం 12% వరకు తేమ వచ్చిందని ఈ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.రాబోవు రోజుల్లో వడగళ్ల వర్షం పడే అవకాశం ఉన్నందున కల్లానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు.ఇప్పటికే రైతు బంధు, సాగునీరు, రుణమాఫీ లేక రైతులు అరగోస పడుతున్నారని, మళ్లీ అకాల వర్షంతో ధాన్యం తడిస్తే రైతులు చాలా నష్టపోతారని వెంటవెంటనే కొనుగోలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో మార్చి రెండవ వారంలోనే కొనుగోళ్లను ప్రారంభించామని రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా, తడిసిన ధాన్యాన్ని రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలుచేసి, మద్దతు ధర చెల్లించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పండించిన పంటను మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకున్నారని, రైతు నష్టపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం హయాంలో 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని కానీ, 30 లక్షల కే పడిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, దుర్షెడ్ ఫ్యాక్స్ చైర్మన్ తోట తిరుపతి, వైస్ చైర్మన్ గోనె నరసయ్య, మాజీ సర్పంచులు జక్కం నరసయ్య, దబ్బట రమణారెడ్డి, ఉప్పుల శ్రీధర్, రుద్ర రాము, మాజీ ఎంపీటీసీలు భోగ తిరుపతి, లింగారెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పబ్బతి రంగారెడ్డి నెక్ పాషా, నాయకులు వరి భద్రయ్య, సాయిళ్ళ మహేందర్, ఎంపీడీవో సంజీవరావు, ఎంఏఓ బి. సత్యం, ఏఈఓ లు స్వర్ణలత, జాఫర్ ఉల్లా ఖాన్, దుర్షెడ్ ఫ్యాక్స్ డైరెక్టర్లు కందుల రమేష్, దాడి లచ్చయ్య, కుంభం అంజలి, వేల్పుల రమేష్, మహేందర్, శంకరయ్య, నరసయ్య, పోచాలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకై యాత్రలు: కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్



కరీంనగర్, ఏప్రిల్ 18(భారత శక్తి):భారత రాజ్యాంగ పరిరక్షణ కొరకై , కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి జై భీమ్, జై సంవిధాన్, జై బాపు పేరుతో గ్రామ గ్రామాన యాత్రలు చేస్తున్నామన్నారు. శుక్రవారం కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి మండలంలోని నాగులమల్యాల, కొత్త కొండాపూర్ గ్రామాలలో యాత్రను చేపట్టారు.ఈ ముందుగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ చిత్రపటాలు చేతబూని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యంగ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసకు వచ్చిందని, పార్టీ ఆదేశాల ప్రకారం మండల కేంద్రాలలో ప్రతీ గ్రామంలో భారత రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు. పేదలు బడుగు బలహీన వర్గాలు అనుభవించే రిజర్వేషన్లు తొలగించేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ గొప్పతనం తెలిపేందుకు జై బాపు, కేంద్ర హోంమంత్రి నిండు లోక్ సభలో రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానించేలా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై భీం ,రాజ్యంగ పరిరక్షణకు జై సంవిధాన్ నినాదాలు ఎత్తుకున్నట్టు తెలిపారు. ఓవైపు కేంద్రంలోని బీజేపీ కుట్రలను ఎండగడుతూనే మరోవైపు తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.అలాగే ఈ సందర్భంగా నాగులమల్యాల గ్రామంలో... సిఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు, చెక్కులు అందించి అనంతరం, కాంగ్రెస్ నాయకులు రాజా గౌడ్ ఆధ్యర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శ్రీనివాస్ ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, నాగులమల్యాల గ్రామశాఖ అధ్యక్షులు లస్మయ్య, పట్టెం లక్ష్మీ నారాయణ, దుర్గం అంజయ్య, పెంట శేఖర్, పర్వతం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో తిరుగులేని శక్తిగా సిపిఐ ఎదగాలి

## -కార్పొరేషన్ పై ఎర్రజెండా ఎగురవేయడానికి సంసిద్ధం కావాలి: సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి





కరీంనగర్, ఏప్రిల్ 18(భారత శక్తి):నగరంలో సిపిఐ పార్టీ ఎదుగుదల కోసం ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ కరీంనగర్ నగర 11వ మహాసభ సందర్భంగా సిపిఐ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన పార్టీ పతా కాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆవిష్కరించారు. అనంతరం నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి నివేదికను సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభలో వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎర్రజెండా అంటే దోపిడీదారులకు పేదలను అణిచివేసేవారికి గుండెల్లో రైళు పరిగెడతాయని పేర్కొన్నారు. మార్క్సిజమ్ లెనిజం పునాదులపై ఆవిర్భవించిందని చెప్పారు. సమాజంలో అంతరాలు లేని సమాజ స్థాపన కోసం నిర్విరామంగా భూమిలేని నిరుపేదలకు భూమి కావాలని ఇండ్ల స్థలాల, రేషన్ కార్డుల కోసం పోరాటాలు చేసిన ఘన చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. అనేక భూ పోరాటాలు చేసి వేలాది మందికి ఇండ్లు ఇప్పిచ్చిన చరిత్ర సిపిఐదని, చింతకుంట, రేకుర్తి, బద్దిపల్లి గ్రామాల్లో ఎంతోమంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించడంలో సిపిఐ క్రియాశీలకపాత్ర పోసిచిందన్నారు. నాటి పోరాట పటిమను పునికి పుచ్చుకొని రానున్న కాలంలో పేదలకు ఇండ్లు దక్కేంతవరకు పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రభుత్వ భూమిలన్నీ కొందరు రాజకీయ నేతలు,కార్పొరేటర్ల కనుసన్నుల్లో ఉన్నాయని, వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బయటికి తీసి పేదలకు పంచేందుకు సిపిఐ కార్యకర్తలు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి రాజ్యమేలిందని, పాలక ప్రభుత్వాలు నోరు మెదకపోవడం సిగ్గుచేటు అన్నారు. తీగల వంతెన, మానేరు రివర్ ఫ్రంట్ లలో కోట్ల రూపాయలు దోపిడీ జరిగిందని పాలకవర్గం పూర్తిగా దోపిడీ చేసిందని దీనిపై కాంగ్రెస్ పార్టీ సిబిఐ విచారణ జరిపించాలని ఆయనకోరారు. పార్టీ ప్రజాసంఘాల విస్తరణకై ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, కూడు, గూడు, నిడ, వైద్యం, విద్య అందరికీ అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు.దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాయం అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు లక్షల కోట్లు దోచిపెడుతుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ మోడీ ప్రభుత్వం అరాచకవ్యవస్థ నడిపిస్తుందని ఆరోపించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 లో నక్సలిసాన్ని అంత%శీ% చేస్తామని చెప్పడం చూస్తుంటే ప్రజాస్వామ్యంపై ఏవిధమైన నమ్మకాలు ఉన్నాయో అర్థం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు సమర శంక%శీ% పూరించాలని అన్నారు.మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ సిపిఐ పార్టీ దేశంలో పుట్టి 100 సంవత్సరాలు అడిగి పెట్టిందని 100 సంవత్సరాల చరిత్ర గల పార్టీ ఈ దేశంలో ఒక సిపిఐ మాత్రమేనని ఆయన తెలిపారు. దేశంలో 11 సంవత్సరాలుగా మోడీ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కుల,మత వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని దేశంలో అనేక మంది నాయకుల రక్త తర్పణంతో చట్టాలు తీసుకువస్తే వాటిని మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని ఆయన ఆరోపించారు. రాబోయే కాలంలో పేద ప్రజలకు అండగా సిపిఐ కార్యకర్తలు నిలవాలని రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని పూర్తిగా సర్వనాశనం చేసిందని అన్ని వ్యవస్థలు అవినీతి దోపిడీ పెరిగి పోయిందని అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ ను ప్రజలు ఎన్నుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు ప్రజలకు ఇచ్చిందని వెంటనే వాటిని అమలు పరిచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచకుంటే రానున్న కాలంలో ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు.నగరంలో అసైన్డ్,పరంపోగు, శిఖం భూములు కొంతమంది రాజకీయ నాయకుల కబంధ హస్తాల్లో ఉన్నాయని వీటిని ప్రభుత్వం వెంటనే స్వాధీన పరుచుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, పంజాల శ్రీనివాస్, నలువాల సదానందం,సాయవేణి రాయమల్లు, శారద, బోనగిరి మహేందర్ నగర కార్యవర్గ సభ్యులు గామినేని సత్యం, కొట్టే అంజలి, ఎలిశెట్టి భారతి, కళ్యాణపు రేఖ, సత్యనారాయణ చారి, సాంబరాజు, తంగేళ సంపత్, నగునూరి రమేష్, ఓరుసు కొమురయ్య, భూక్య లక్ష్మి, సాధవేని బాలయ్య, కాళిదాస్, ఎర్రం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ గాంధీభవన్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంటు నాయకుల స్థాయి సమీక్ష సమావేశం



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఏప్రియల్ 18: హైదరాబాద్ గాంధీభవన్ లో శుక్రవారం జహీరాబాద్ పార్లమెంటు స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన ఎఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా పటిష్టం చేయడానికి స్థానిక ఎన్నికల్లో ముందుకి వెళ్లడం గురించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జై బాపూ జై భీమ్ జై సంవిధాన్.

ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి అందరు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనని నాయకులపై చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ. గీత రెడ్డి. పీసీ విష్ణునాథ్. తోట లక్ష్మీ కాంతారావు. ఏనుగు రవీందర్ రెడ్డి. ఎ.చంద్రశేఖర్.కాసుల బాలరాజ్. కైలాస్ శ్రీనివాసరావు జహీరాబాద్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy